
# ఆంధ్రజ్యోతి

20 అమరావతి

★★★★★ విజయవాడ



www.andhrajyothy.com శనివారం 5 ఆగస్టు 2017 Vijayawada




# వరలక్ష్మీ వందనం...

శ్రావణమాసం రెండో శుక్రవారం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ వరలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కనక దుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

20

దసరా ఉత్సవాల ఏర్పాట్లకు

## రూ.1.25 కోట్ల అంచనా



9

## మా పాప ఎక్కడ..?

- నాలుగు రోజులుగా క్షణం ఒక యుగంలా గడుస్తోంది
- ఏటీఎం కార్డు, బట్టలు, బుక్స్ అన్నీ ఇంట్లోనే ఉన్నాయి
- ఇవన్నీ లేకుండా ఎక్కడికి వెళ్లగలదు?
- మేం నీరసించి పోతున్నాం..
- ఎక్కడ ఉంది? అసలు బతికి ఉందా?
- ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు

8

# మనసు దోచే మైస్

ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల్లో దానిని ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో ప్రతిపాదించిన 'మైస్ హబ్' పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనుంది. అటు అమరావతిని 'ప్రజా రాజధాని నగరం'గా చేస్తూనే ఇటు దాని అభివృద్ధికి ఎంతో అవసరమైన ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున సాగేందుకు తోడ్పడి, భారీ ఆదాయవనరుగా నిలవబోతోంది. వెంకటపాలెం వద్ద కృష్ణానది కరకట్టకు, సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మధ్యన 42 ఎకరాల్లో 'మైస్' ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రూ.1220 కోట్లు అవసరమని సీఆర్డీయే అంచనా వేసింది.

- అమరావతికి ప్రత్యేక ఆకర్షణ
- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- సువిశాల సమావేశ మందిరాలు, బిజినెస్ సెంటర్, ఫుడ్‌కోర్టులు, స్టార్ హోటళ్లు
- ప్రగతిమైదాన్, మహాత్మామందిర్, హైటెక్స్‌ల స్ఫూర్తిగా రూపకల్పన

6



# ఉల్లి గల్లంతు

- మార్కెటింగ్ శాఖ నిర్ణయంతో అసలుకే ఎసరు
- తక్కువ ధరకు ఇవ్వాలని ఆ శాఖ ఆదేశం
- బయట ఎక్కువకు కొనుగోలు చేసి.. తక్కువకు విక్రయించలేక చేతులెత్తేశారు



14

- రైతు బజార్లలో కానరాని వైనం

రైతు బజార్లలో ఉల్లి గల్లంతైంది. సామాన్య, మధ్య తరగతి వర్గాలకు తక్కువ రేటుకు ఉల్లి అందిద్దామన్న మార్కెటింగ్ శాఖ ప్రయత్నం బెడిసి కొట్టింది. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి రూ.30 పలుకుతోంది. దీనిని నియంత్రిద్దామన్న ప్రయత్నంతో మార్కెటింగ్ శాఖ తక్కువ రేట్లకే రైతుబజార్లలో ఉల్లిని అందించాలని ధరలను నిర్దేశించింది. స్థానికంగా ఉల్లి లేదు. దిగుమతి చేసుకునే హోల్‌సేల్ వ్యాపారుల నుంచి ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాల్సి రావడంతో దుకాణదారులు ఇక్కడ ఉల్లిపాయలను అమ్మటమే మానేశారు.. రైతు బజార్లలో గల్లంతైన ఉల్లిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం....

● దుస్తులు ఏవైనా ఆకర్షణ ఆదుర్స్

● అందరూ మెచ్చే ఫ్యాషన్ యాక్సెసరీ పాపిటబిళ్ల

● మోము సోయగానికి నయా మెరుపులు

● పాపిట సింగారంలో నవీన మార్పులు

# పాపిట అలంకారం





**చెవులకు జుంకీలు, చేతికి గాజులు, మెడలో హారం, ముక్కుకి పుడక, ఆభరణాల అలంకారం పూర్తయిందనుకుంటే పొరపాటే. పాపిటబిళ్ల తీసుకుని నుదిటిన వేలాడేలా అలంకరిస్తే అపరంజి తన అందానికి తానే మురిసిపోతుంది. అందుకే అంటారు పాపిట సింగారం మగువకే అలంకారం అని...! చీర, లంగా, ఓణి, చుడీదార్... డ్రెస్ ఏదైనా పాపిట సింగారం ఉంటే చాలు అమ్మాయి సంప్రదాయసిద్ధమైన అందంతో వెలిగిపోతుంటుంది. అందుకే ఈతరం అమ్మాయిలు సైతం ఆభరణాల లిస్ట్‌లో పాపిట బిళ్ల ఉండాల్సిందే అంటున్నారు.**

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



## పాపిట బిళ్లకు నయా నగిషీలు

జుట్టు విరబోసినా, జడ వేసినా.. పాపిట్లో మాత్రం అందమైన బిళ్లల్ని అలంకరిస్తున్నారు. ముఖ్యంగా పెళ్లి, సంప్రదాయ వేడుకల్లో అయితే అన్ని ప్రాంతాల అమ్మాయిలకీ ఇది తప్పనిసరిగా ఉండాల్సిందే. అందుకే ఒకనాటి సాదా పాపిటబిళ్ల ఇప్పుడు సరికొత్త డిజైన్లతో ఆకర్షణీయంగా మెరుస్తోంది. నగరంలోని ఆభరణాల దుకాణాల్లో పాపిటబిళ్ల నయా రూపాలు అమ్మాయిలను ఆకట్టుకుంటున్నాయి.



## వెడల్పుగా... కురచగా మారాయి

నవరత్నాలు, తక్కువ ఖరీదు పలికే రంగురాళ్లు, క్రిస్టల్స్... ఇలా అన్నింటినీ ఈ పాపిట బిళ్లలో చొప్పించి విభిన్న డిజైన్లు రూపొందిస్తున్నారు. ఒకప్పుడు పాపిట్లో సన్నని గొలుసుతో ముందు చిన్న బిళ్ల మాత్రమే వేలాడుతున్నట్లుండే పాపిట బిళ్లలు ఇప్పుడు వెడల్పుగా సాగాయి. కొన్ని కురచగా మారాయి. చిన్న హుక్‌తో బొట్టుపై పడుతున్నట్లుగానూ చేస్తున్నారు. రాళ్లు, ముత్యాలతో విక్టోరియన్ స్టైల్‌లో చేసే ఈ బిళ్లలు నుదుట అందంగా మెరుస్తూ అందరి చూపులు ఆకట్టుకుంటున్నాయి. మోము సోయగాన్ని మరింత పెంచి అమ్మాయిల అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

## సిసలైన రాజస్థానీ సంప్రదాయం


పెళ్లి చీర లేదా గాగ్రాను అనుసరించి ఆ రంగుకు ఆపోజిట్ కలర్ రాళ్లతో మెరిసే బిళ్లల్ని పెట్టడం లేటెస్ట్ ఫ్యాషన్‌గా డిజైనర్లు పేర్కొంటున్నారు. నిజానికి పాపిటబిళ్ల అనేది రాజస్థానీ మహిళలకు తప్పనిసరి అలంకారం. సంప్రదాయ రాజస్థాని మాంగ్ టిక్కా(పాపిటబిళ్ల) వెడల్పు బిళ్లలా కాకుండా గుండ్రని గంటలా ఉంటుంది. ముస్లింలు సైతం పెళ్లిళ్లలో పాపిట సింగారాన్ని తప్పనిసరిగా అలంకరించుకుంటారు. ఆయుర్వేద శాస్త్ర రీత్యా నుదుట మీద దీన్ని పెట్టడం వల్ల అక్కడ కేంద్రీకృతమైన నాడులు ఉత్తేజితమవుతాయట.

## ఫ్యాషన్‌షోల్లోనూ మెరుస్తున్న పాపిటబిళ్ల

ఏ సంగతి ఎలా ఉన్నా పాపిట బిళ్ల మాత్రం ప్రస్తుతం అందరూ మెచ్చే ఫ్యాషన్ యాక్సెసరీగా మారిపోయింది. రాళ్లతో చేసిన టిక్కా టిక్కీలను బిందీల మాదిరగానే నుదుట అంటించేయవచ్చు. డిజైనింగ్‌లో భాగంగా డ్రెస్‌తో పనిలేకుండా మోడ్రన్ డ్రెస్‌ల మీదకు సైతం వీటిని అలంకరించి ఫ్యాషన్ వేదికలపై నడిపిస్తున్నారు. దాంతో మన సంప్రదాయ అలంకారం విదేశీయుల్ని సైతం ఆకట్టుకుంటోంది. మన అమ్మాయిలు సైతం మోడ్రన్ డ్రస్‌ల మీదకు సైతం అందంగా మెరిసే బిళ్లలను నుదట అలంకరిస్తున్నారు. అందుకే మరి పాపిట బిళ్ల మగువల మనసైన అలంకారం..!!



## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** ఆగస్టు 20 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


**కాటేజీలు :** సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

అక్టోబర్ 4వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శనివారం జారీ చేస్తారు.

**గమనిక :** ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

## దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

# ఎండ తీవ్రతకు వృద్ధుడి మృతి

**కంకిపాడు :** ఎండ తీవ్రతకు ఓ వృద్ధుడు నడుస్తూ కుప్పకూలి మృతి చెందిన సంఘటన కంకిపాడులో శుక్రవారం చోటు చేసుకుంది. కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న మనుమడిని చూసేందుకు జుజ్జువరం నుంచి ఓ వృద్ధుడు కంకిపాడు బస్టాండ్‌లో దిగాడు. బస్టాండ్ నుంచి కళాశాల వెళ్లేందుకు ఆటోలు లేక పోవడంతో నడుచుకుంటూ వెళ్తుండగా ఎండ తీవ్రతకు కుప్ప కూలి పడి అక్కడిక్కడే మృతి చెందాడు. అతని వివరాలు తెలియరాలేదు.



ఎండ తీవ్రతకు కంకిపాడులో మృతి చెందిన వృద్ధుడు

# పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

**క్రిష్ణా జిల్లా:**
అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన వడియార మల్లిఖార్జునుడు (సేవా రత్న అవార్డ్ గ్రహీత).



**వైద్యానికి దారి తీసిన విధానం**

గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

**05, 06, 07 తేదీల్లో క్రిష్ణా జిల్లా, విజయవాడలో, బందరురోడ్డు, పాతబస్టాండ్ వెనుక, లీలామహల్ ప్రక్కన, హోటల్ తానియా విజయవాడ నందు వైద్యం.**

**ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ. 90/- మాత్రమే, పెద్దపులిపిరికి అదనం.** ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9849628485**ను సంప్రదించగలరు.

**మల్లి చేతిలో దివ్యమైన మూలికలు**

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 15 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

# అల్లరి మూకల అరెస్టు



కోతల శివతో ఫొటో దిగిన అల్లరిమూకలను అదుపులోకి తీసుకున్న పాయకాపురం పోలీసులు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** రౌడీషీటర్ మటవర్తి దుర్గాప్రసాద్ అలియాస్ కోతల శివతో ఫొటోలు దిగి ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన అల్లరి మూకలను శుక్రవారం పాయకాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. రౌడీదర్బార్ అంటూ కోతల శివ ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన ఫొటోలను శుక్రవారం ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకు రావడంతో స్పందించిన పాయకాపురం సీఐ ఎం.డి.సహెరా 24 గంటల వ్యవధిలోనే వారిని పట్టుకున్నారు. వారిలో కొందరు జువెనైల్ హోంలో ఉండగా వారిని కౌన్సెలింగ్ చేసి పంపించారు. మిగిలిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. రౌడీషీటర్లను, అల్లరిమూకలను ఏమాత్రం ఉపేక్షించేదిలేదని, శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## మృతదేహం గుర్తింపు

**పాయకాపురం :** గాంధీనగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సత్యనారాయణపురం పోలీసులు శుక్రవారం గుర్తించారు. రామారావు వీధిలోని దుకాణాల వద్ద నిర్జీవంగా ఓ వ్యక్తి పడి ఉండడాన్ని గమనించిన స్థానికుడు చందోలు ఆంజనేయులు పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వయస్సు 30నుంచి 35 ఏళ్లు ఉంటుందని, క్రీంకలర్ ప్యాంట్, కాఫీకలర్ గీతలున్న చొక్కా ధరించినట్లు పోలీసులు తెలిపారు. అనుమానాస్పద మృతి కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అనధికార హాకర్లకు రూ.లక్ష జరిమానా

**రైల్వేస్టేషన్ :** రైల్వే కమర్షియల్ విభాగం అధికారులు విజయవాడ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. అనధికారంగా ఆహారపదార్థాలు విక్రయిస్తున్న హాకర్లను పట్టుకుని జరిమానా విధించారు. విజయవాడ రైల్వేస్టేషన్ మీదగా రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల్లో తనిఖీ లు చేపట్టి లక్షా వెయ్యి రూపాయలను జరిమానా రూపంలో వసూలు చేశారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ భరత్‌కుమార్ ఆదేశానుసారం ఈ దాడులు చేశారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ
# రూ.4.35 లక్షలు టోకరా

● చీటింగ్ కేసు నమోదు

**గుణదల :** ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి రూ.4.35 లక్షలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సంస్థపై మాచవరం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. మారుతీనగర్‌లో ఆర్‌జె టెక్ సపోర్ట్ పేరుతో కొద్ది రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు ఓ కార్యాలయం ప్రారంబించారు. ఆ సంస్థకు పోకూరి రాజేశ్వరి మేనేజింగ్ డైరెక్టర్‌గా, సక్కూరి వెంకటేశ్వర ప్రసాద్ మేనేజర్‌గా వ్యవహిస్తూ వారి కింద మరికొందరిని కార్యాలయ నిర్వహణ సిబ్బందిగా నియమించుకున్నారు.

జిల్లా నలుమూలలా విస్తృత ప్రచారం చేయడంతో వారి మాటలు నమ్మి అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం బయోడేటా ఇచ్చి వారు డిమాండ్ చేసినంత డబ్బు సమర్పించుకున్నారు. అయితే డబ్బు చెల్లించిన వారి లో ఎవ్వరికీ ఎక్కడా ఉద్యోగం రాలేదు. అంతేకాక వారి కింద నియమించుకున్న సిబ్బందికి కూడా రెండు నెలలనుంచి జీతాలు ఇవ్వడం లేదు. మూడు రోజులుగా కార్యాలయం తెరవకుండా బోర్డు మూసి ఉంది. ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో ఉన్న నిరుద్యోగులు మాత్రం వచ్చి తిరిగి వెళుతున్నారే తప్ప ప్రయోజనం కన్పించ లేదు. దీంతో అనుమానం వచ్చి నిరుద్యోగులు రాజేశ్వరికి, వెంకటేశ్వర ప్రసాద్‌కు ఫోన్ చేస్తుంటే స్పందించడం లేదు. బోర్డు తిప్పేశారని గ్రహించిన నిరుద్యోగ యువతీ, యువకులు మాచవరం పోలీసులను ఆశ్రయించారు. చిల్లకల్లుకు చెందిన దేవరకొండ తులసీరామ్ ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం పోలీసులు తెలిపారు.

# భవానీపురంలో వస్త్ర దుకాణం దగ్ధం

● రూ. 10 లక్షల ఆస్తి నష్టం

**విద్యాధరపురం :** భవానీపురం కాంబ్వేరోడ్డులోని వస్త్ర దుకాణం దగ్ధం అయింది. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు శుక్రవారం భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. భవానీపురంలో ఉంటున్న రాచమళ్ళ శ్రీరామకృష్ణ కాంబ్వేరోడ్డులోని దేసుసుబ్బారావు కల్యాణమండపం ఎదురుగా మొదటి అంతస్తులో వస్త్రం దుకాణాన్ని రెండు నెలల క్రితం ప్రారంభించాడు. శుక్రవారం ఉదయం దుకాణంలో నుంచి మంటలు రావడం గుర్తించిన స్థానికులు, దుకాణం యజమాని కొత్తపేట ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి మంటలను ఆర్పివేశారు. అప్పటికే దుకాణంలోని వస్త్రాలు, ఇతర సామాన్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న భవానీపురం సీఐ కె.శ్రీనివాసరావు తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో సుమారు పది లక్షల విలువ గల వస్త్రాలు దగ్ధమయ్యాయని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దుకాణంలోని ఇన్వర్టర్ అధిక వేడి వల్ల మంటలు వ్యాపించి వస్త్రాలు దగ్ధం అయివుండవచ్చునని బాధితుడు పోలీసులకు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మైనర్ అరెస్టు

**గుణదల :** వాటర్ క్యాన్ డెలివరీ చేస్తూ ఓ ఇంట్లో పర్సు చోరీ చేసిన కేసులో మైనర్‌ను సీసీఎస్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సనత్‌నగర్‌కు చెందిన 17 ఏళ్ల బాలుడు వాటర్ క్యాన్‌లు డెలివరీ చేసే బాయ్‌లా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల ఒకటో తేదీన పటమట మారుతీ కో ఆపరేటివ్ కాలనీలో ఓ ఇంట్లో వాటర్ క్యాన్‌లు డెలివరీకి వెళ్లి ఇంట్లో డైనింగ్ టేబుల్‌పై ఉన్న పర్సును చోరీ చేసి ఉడాయించాడు. పటమట రైతుబజార్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా పర్సు చోరీ విషయం వెల్లడైంది. దీంతో అరెస్టు చేసి జువెనైల్ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రొ కబడ్డీ బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

● ఐదుగురి నుంచి రూ.35,140 స్వాధీనం

**జి.కొండూరు :** మండల కేంద్రమైన జి.కొండూరులో జడ్పీ పాఠశాల సమీపంలోని ఓ టీస్టాల్ వద్ద ప్రొకబడ్డీపై బెట్టింగ్ నిర్వహిస్తున్న గ్యాంగ్‌పై పోలీసులు శుక్రవారం రాత్రి మెరుపుదాడి చేశారు. కొద్ది రోజులుగా జరుగుతున్న ఈ పోటీలపై కొందరు ఇక్కడ బెట్టింగులకు పాల్పడుతున్నారనే సమాచారంతో నిఘా పెట్టామని ఎస్సై డి.రాజేష్ తెలిపారు. సిబ్బందితో అక్కడకు వెళ్లి ఐదుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.35,140లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏపీజీ యాక్ట్ 9 (1) సెక్షన్ కింద వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బిల్డింగ్ పైనుంచి పడి ఒకరి మృతి

**ఉయ్యూరు :** కడవకొల్లులో గురువారం రాత్రి బిల్డింగ్‌పై నుంచి ప్రమాదవశాత్తు పడి జి.అనిల్ బాబు మరణించాడు. వ్యవసాయ పనులు చేసి జీవనం గడుపుతున్న అతను బిల్డింగ్ మీదకు వెళ్లి తిరిగి వస్తుండగా జారిపడగా తలకు బలమైన గాయం అయింది. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మరణించాడు.



అనిల్‌బాబు మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

**ఎమ్మెల్సీ పరామర్శ**

టీడీపీ కార్యకర్తగా ఉన్న అనిల్‌బాబు మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్సీ వై.వి.వి.రాజేంద్రప్రసాద్ శుక్రవారం వైద్యశాల మార్చురీ లోని మృతదేహాన్ని పరామర్శించి అతని కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ నుంచి సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఏటీఎం దొంగలను
# పట్టించిన వారికి బహుమతి

**గుణదల :** భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలోకి జూలై 13వ తేదీన గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు ప్రవేశించి రూ.72 వేల నగదు డ్రా చేసుకున్నట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు. 25-30 ఏళ్ల వయస్సు ఉన్న వీరు ఏటీఎం మెషీన్‌పై సైడ్ డోరు తెరిచి ఏటీఎం కార్డు ఉపయోగించి దాని ద్వారా నగదు డ్రా చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రా చేసుకున్న వ్యక్తుల ఫొటోలు సీసీ కేమెరా పుటేజీలో ఉందని తెలిపారు. వారి వివరాలు ఎవరికైనా తెలిస్తే భవానీపురం పోలీసులకు తెలియజేయాలని, వివరాలు తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వనున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలను 9440796489 నెంబరుకు ఫోన్‌చేసి చెప్పాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**జి.కొండూరు:** మండలంలోని చిననందిగామ గ్రామంలో బుడమేరు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను ఎస్సై డి.రాజేష్ పట్టుకున్నారు. రెడ్డిగూడెంకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు దేరంగుల పోతురాజు, నగరపు శ్రీను, నూజివీడుకు చెందిన పలగాని తిరుపతిరావులను అదుపులోకి తీసుకుని వారిని తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
గౌతమ్‌నంద

# గంగాదేవి చెరువు కట్ట అభివృద్ధి

- పినపాకలో గ్రావెల్ టాప్ వేసిన వైనం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**జి.కొండూరు:** నీరు-చెట్టు, నీరు-ప్రగతి పథకాలతో చెరువులు లోతట్టు కావడమే కాకుండా కట్టలు కూడా బాగుపడుతున్నాయి. ఈ పథకాలతో మండలంలోని పినపాక గ్రామంలోని గంగాదేవి చెరువు రూపురేఖలు మూడేళ్లలో సమూలంగా మారిపోయాయి. మొదటి రెండేళ్లలో చెరువులో పూడిక తీసి లోతట్టు చేసిన టీడీపీ నేతలు ఈ ఏడాది చెరువు తూములు, కట్టలపై దృష్టి పెట్టారు. మూడు తూములను పునఃనిర్మించారు. అంతేకాక చెరువు కట్టపై కంపను సమూలంగా తొలగించారు. అనంతరం గ్రావెల్ పోసి రోలింగ్ చేసి కట్టను గ్రావెల్ రోడ్డుగా తీర్చిదిద్దారు. వర్షాకాలం వస్తే కట్టపై పెద్ద పెద్ద గోతులు పడి గేదెలు పొలాల్లోకి వెళ్లాలన్నా, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, ఇతర వాహనాలు తీసుకెళ్లాలన్నా అనేక కష్టాలు పడాల్సి వచ్చేది. కట్ట గ్రావెల్ రోడ్డుగా తీర్చిదిద్దడంతో వానాకాలంలో కూడా వాహనాలు నేరుగా పొలాల వరకు వెళ్లే అవకాశం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గ్రావెల్‌తో అభివృద్ధి చేసిన చెరువు కట్ట

### ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి



రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సాధ్యమైనంత త్వరగా కట్టపై గ్రావెల్ టాప్ వేయించాం. టీడీపీ హయాంలో చెరువును పూర్తిగా అభివృద్ధి చేశాం. కట్ట వల్ల రైతులు ఇన్నాళ్లు పడిన ఇబ్బందులు ఇకపై ఉండవు. చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉమాకు కృతజ్ఞతలు.- **వేములకొండ వెంకటేశ్వరరావు, టీడీపీ నేత**

### రైతుల కష్టాలు తొలగిపోయాయి



రెండు మాసాల క్రితమే కట్టపై పెరిగిన కంప చెట్లను తొలగించాం. ఇపుడు కట్టను గ్రావెల్ టాప్‌గా మార్చడంతో రైతుల కష్టాలు పూర్తిగా తొలగిపోయాయి. గ్రామంలోని టీడీపీ నేతలందరి కృషితో చెరువు సమగ్రంగా అభివృద్ధి చెందింది.
- **సర్పంచ్ గరికపాటి స్వామిదాసు**

## కవులూరులో జోరుగా జూదం

- అప్పుల భారంతో కుదేలవుతున్న కుటుంబాలు

**జి.కొండూరు:** మండలంలోని కవులూరు గ్రామంలో పేకాట(కోతముక్క) జోరుగా సాగుతోంది. ముఖ్యంగా దళితవాడలో విడతల వారీగా కోతముక్క సాగిస్తున్నారు. ఖాళీ ప్రదేశాలను ఎంచుకుని, ఆట ప్రదేశాలగా మార్చి ఆడుతున్నారు. కొనేళ్లుగా జూదం జరుగుతున్నా ఇటీవల కాలంలో శృతి మించింది. వ్యసనపరులు పేకాట కోసం అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి జూదం ఆడుతున్నారు. రోజుకు రూ.1000 వడ్డీకి తీసుకుంటే సాయంత్రానికి రూ.1200 ఇవ్వడం, అత్యవసరం అయితే రూ.1000కు రూ.1500 కూడా చెల్లిస్తున్నారు. ఆటలో డబ్బులు వస్తే తిరిగి చెల్లిస్తున్నారు. డబ్బు పోతే ఇతర వడ్డీ వ్యాపారుల వద్ద మళ్లీ అప్పు తీసుకోవడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా చిరుద్యోగులు, చేతి పని, కూలి పని వారు వారి వారి పనులు మానుకుని మరీ జూదంకు బానిసలవుతున్నారు. కుటుంబ యజమానులు పనులు మానేసి రేయింబవళ్లు పేకాట ఆడుతూ కుటుంబాన్ని పట్టించుకోకుండా అందినకాడికి అప్పులు చేస్తున్నారని మహిళలు భోరు మంటున్నారు. కొందరైతే చేసిన అప్పులు తీర్చడానికి పొలాలు, ఇళ్ల స్థలాలు సైతం అమ్ముకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల కాలంలో అధికమయ్యాయి. ఇప్పటికైనా పోలీసులు కవులూరు దళితవాడలో నిర్వహిస్తున్న జూద కేంద్రాలపై నిఘా పెట్టి జూదాన్ని నివారించాలని మహిళలు వేడుకుంటున్నారు.

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఉపయోగం

- మంత్రి దేవినేని ఉమా

**గొల్లపూడి:** సీఎం సహాయనిధి పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి దేవినేని ఉమా తెలిపారు. విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో శుక్రవారం నిమ్మకూరి కుమారి అనే మహిళకు రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి ఎంతో మంది మధ్యతరగతి కుటుంబాల వారికి అందించామన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇంతమందికి సీఎం సహాయనిధి రావడం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సాధనాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి

**రెడ్డిగూడెం:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుదప గ్రామంలో రహదారి పక్కన వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు, సర్పంచ్ భిక్షాలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు

**మైలవరం:** మండల పరిధిలోని గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో సైతం మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు నీరంతా రహదారులపైనే ప్రవహిస్తోంది. గ్రామాల్లో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు జరిగినప్పటికీ డ్రెయినేజీల అభివృద్ధిని మరిచారు. దీంతో పలు సమస్యలు తలెత్తి ప్రజారోగ్యాన్ని దెబ్బతిస్తున్నాయి. మురుగు పారే దారి లేకపోవడంతో భారీగా మురుగు ఒకేచోట నిల్వ ఉంటోంది. దీంతో నీటి నిల్వల కారణంగా దోమల సంతతి నానాటికీ పెరుగుతోంది. మరోవైపు దుర్గంధం వెదజల్లడంతో పాటు మురుగు రోడ్లపై చేరడంతో నడిచేందుకు కూడా ప్రజలు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది. పల్లెల్లో అంతర్గత రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు సీసీ రోడ్ల అభివృద్ధితో పాటు డ్రెయినేజీల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.



వెల్వడంలో రోడ్డుపై ప్రవహిస్తోన్న మురుగు

## 'మీ ఇంటికి-మీ భూమి' సద్వినియోగం చేసుకోవాలి





గుర్రాజుపాలెంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధారాణి

**జి.కొండూరు:** రైతు సోదరులంతా మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి పేర్కొన్నారు. మండలంలోని గుర్రాజుపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీ ఇంటికి -మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభలో ఆరు అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. గ్రామంలో సభ జరిగే ఒక రోజు ముందుగా రైతుల ఇళ్లకు వెళ్లి 1బి ఇస్తున్నామన్నారు. అందులో రైతుల భూమి వివరాలు ఏమైనా తప్పుగా ఉంటే వాటిని వెంటనే సరి చేసుకోవాల్సిందిగా సూచించారు. హౌసింగ్ ఏఈ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 53 మందికి ఇళ్లు లేనట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో పలు పార్టీల ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**వెల్లటూరు గ్రామంలో...**

మండలంలోని వెల్లటూరు గ్రామంలో పక్కా గృహాలకు సంబంధించి శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 403 మందికి పక్కా గృహాలు లేనట్లు గతంలో సర్వే చేసి పేర్లు నమోదు చేశారు. ప్రస్తుతం ఆ లిస్టును అధికారులు పరిశీలించి వారిలో 386 మందిని అర్హులుగా గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీఎం లక్ష్మీకుమారి, హౌసింగ్ ఏఈ కుమార్, పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**తప్పులు సవరించుకోవాలి: తహసీల్దార్ శివకుమార్**

**రెడ్డిగూడెం:** మండలంలోని అన్నేరావుపేట గ్రామంలో శుక్రవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ రైతుల భూమి వివరాల్లో ఉన్న తప్పులను సవరించుకోవడానికి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 59 మంది రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మరీదు పుష్పావతి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, ఆర్ఐ కరీముల్లా, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



వెలగలేరులో వాహనాల వెనుక కమ్ముకున్న దుమ్ము

## దుమ్ము, ధూళితో నరకం

**జి.కొండూరు:** ఇటీవల కురిసిన వర్షాలకు వెలగలేరు గ్రామంలో రహదారిపై పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. దీంతో వాహనాలు రాకపోకలు సాగించేదుకు నానా కష్టాలు పడుతుండటంతో అధికారులు ఈ గోతుల్లో వెట్ మిక్స్ పోశారు. ఇపుడు ఆ గోతుల్లోని కంకర వాహనాల దెబ్బకు పైకి లేచింది. అంతేకాకుండా బూడిద మొత్తం ఇతర వాహనాలు కనిపించనంతగా రోడ్డును కమ్మేస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## 'మీ ఇంటికి-మీ భూమి'తో భూ సమస్యలు పరిష్కారం

**మైలవరం:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీ ఇంటికి-మీ భూమిలో రైతుల సమస్యలకు పరిష్కారమవుతున్నాయని తహసీల్దార్ కె.వి శివయ్య తెలిపారు. మూడో విడతలో భాగంగా గణపవరంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో సదస్సుకు విచ్చేసి 46 అర్జీలను అందజేశారు. అడంగల్ సవరణల కోసం 6, ఆధార్ అనుసంధానంకు 11, సర్వేకు 2, కొత్త పాస్ పుస్తకాలకు 11, 1బి కోసం 4, ఏఈసీలకు 11 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు.

# జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం

● గ్రామాల్లో జగన్ దిష్టిబొమ్మలు దహనం

**గొల్లపూడి:** ప్రతిపక్ష నాయకుడు జగన్ తన నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని టీడీపీ గొల్లపూడి గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. గొల్లపూడిలో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద జగన్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పట్టుకొని నడిరోడ్డుపై కాల్చి చంపడమనే పదం చాలా హేయమైన దన్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఊరుకోరన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ వడ్లమూడి జగన్మోహన్‌రావు, సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ, గ్రామ అధ్యక్షుడు నర్రావాసు, మండల కార్యదర్శి రంగినేని నరేంద్ర, మండల ఉపాధ్యక్షుడు నూతులపాటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ మైలవరం నేతల ఆధ్వర్యంలో..**

**మైలవరం:** వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి దిష్టిబొమ్మను స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొండపాటి రాము, బాణోతు లక్ష్మీ, గొల్లపూడి, కన్నారావు, బూదేటి, పరికెల, మల్లెల, బాలకృష్ణ, తులసీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**అధికార దాహంతోనే పిచ్చి ప్రేలాపనలు**

**కొటికలపూడి(ఇబ్రహీంపట్నం):** అధికార దాహంతోనే జగన్ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. జగన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జాతీయ రహదారిపై కొటికలపూడి వద్ద జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, చెన్నుబోయిన చిట్టిబాబు, చనమోలు నారాయణ,సొసైటీ అధ్యక్షుడు పత్రి లేపాక్షిరావు, అర్జా రోశయ్య, రెంటపల్లి వెంకటేశ్వరరావు, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**అరాచకాలు సృష్టించాలనే..**

**జి.కొండూరులో** రాష్ట్రంలో అరాచకాలు సృష్టించాలనే ఉద్దేశంతోనే జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ మండల నేతలు పేర్కొన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉయ్యూరు నరసింహారావు, వరికూటి శ్రీనివాసరావు, ఎన్ఎస్పీ నీటి సంఘం ఉపాధ్యక్షుడు మరీదు నరిసింహారావు తదితరులు పొల్గొన్నారు.

**ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారు..**

**రెడ్డిగూడెం:** ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ ఓ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని టీడీపీ మండల నాయకులు ఆరోపించారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు, మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



మైలవరంలో జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీడీపీ నాయకులు



కొటికలపూడి సమీపంలో జగన్ దిష్టిబొమ్మ దహనం



గొల్లపూడిలో...

## ఆలయాల్లో శ్రావణ శోభ



పూజలు నిర్వహిస్తున్న మహిళలు

**మైలవరం:** మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శోభ సంతరించుకుంది. శ్రావణ మాసం రెండో శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళా భక్తులు శుక్రవారం కోట మహాలక్ష్మమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీవాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో వివిధ ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. వినాయక గుడి ఎదురుగా అమ్మవారి చెట్టుకు పూజలు చేశారు. కార్యక్రమాల్లో ద్రాక్షాయని, శ్యామల, అనుమోలు రోజా, శారద, కేతేపల్లి సూరిబాబు, ఖాజామహేష్ పాల్గొన్నారు. రామాలయంలో లక్ష్మీ సహస్ర నామ పారాయణం జరిపించారు.

## ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా పోరాటాలు



రింగ్ సెంటర్‌లో రిలే దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

**ఇబ్రహీంపట్నం:** ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేస్తోందని జిల్లా అధ్యక్షుడు కోట దానియేలు మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలని కోరుతూ శుక్రవారం రింగ్ సెంటర్‌లో రిలే దీక్షలను ఎంఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వి.జె.దేవకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా దానియేలు మాట్లాడుతూ మాదిగల సాయంతో గద్దెనెక్కిన సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ విషయంలో చిత్తశుద్ధితో వ్యహరించకపోవటం దారుణమన్నారు. దీక్షలను అడ్డుకునే కుట్రలను ప్రజలు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాదిగ, నియోజవకర్గ ఇన్‌చార్జి కిషోర్ మాదిగ, జిల్లా కార్యదర్శి గోచిపాత రమేష్ మాదిగ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా వశ్యానాయక్



వశ్యానాయక్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

**మైలవరం:** బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా భూక్యా వశ్యానాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మండల కమిటీ సభ్యులు వశ్యానాయక్‌ను శుక్రవారం పార్టీ స్థానిక కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానన్నారు. నియోజకవర్గ, మండల, గ్రామ గిరిజన మోర్చా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పి.వెంకటేశ్వరరావు, శేఖర్, అబ్దుల్, గాదె, వెంకటేశ్వరరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శివశంకర్ సేవలు మరువలేనివి



శివశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్, ఏపీ 1535 యూనియన్ నాయకులు

**ఇబ్రహీంపట్నం:** కార్మిక నేత వేజండ్ల శివశంకర్ సేవలు మరువలేనివని ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు జి.రాధకృష్ణమూర్తి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఆధ్వర్యంలో వేజండ్ల శివ శంకర్ 4వ వర్ధంతిని దేవినేని జోనికుమారి నేత్ర వైద్యశాలలో శుక్రవారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పోన్నారన్ వాసు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు లయన్స్ సభ్యులు, ఏపీ పవర్ యూనియన్ నాయకులు శివశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్‌లో నిర్మాణాత్మకమైన ట్రేడ్ యూనియన్ స్థాపించి కార్మికుల క్రమబద్ధీకరణకు అలుపెరగని పోరాటం చేసి ఫలితం రాబట్టిన ఘనత శివ శంకర్‌కు దక్కుతుందన్నారు. మెడికల్ క్యాంపులు, ఉచితంగా మందులు పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడినారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాధాకృష్ణ, వెంకట్రావు, లయన్స్ ప్రతినిధులు బి.దేవదాసు రెడ్డి, దేవినేని కిషోర్‌కుమార్, దేవినేని జోని కుమారి, కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ల పొదలను తొలగించండి

**జి.కొండూరు:** అసలే మలుపు, ఆ పైన ముళ్ల పొదలు రోడ్డు కిరువైపులా ఏపుగా పెరిగి రోడ్డు పైకి చొచ్చుకు వస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామం వద్ద విజయవాడ-విస్సన్నపేట రహదారిలో రోడ్డుకిరువైపులా భారీగా ముళ్ల పొదలు పెరిగాయి. మలుపు వద్ద ముళ్ల పొదలు రోడ్డు మీదకు రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.



విజయవాడ-విస్సన్నపేట రహదారిలో వెల్లటూరు గ్రామ శివారు మలుపు వద్ద ఉన్న ముళ్ల పొదలు

# మనసు దోచే 'మైస్'


హైదరాబాద్ హైటెక్స్

- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- 6,000- 10,000 సీటింగ్‌తో భారీ కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, దుకాణాలు
- ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్, వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లు, కమర్షియల్ ప్లేసెస్
- కల్చరల్ ఎరీనా, 24-7 హైస్ట్రీట్, జెట్టీలతో రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్
- స్మార్ట్‌గా, కాలుష్యరహితంగా నిర్మాణానికి ఏపీసీఆర్డీయే చర్యలు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్యరంగాల త్రివేణిసంగమంగా రాజధానిని మార్చి, ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల్లో దానిని ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో ప్రతిపాదించిన 'మైస్ హబ్' పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనుంది. మరొక మాటలో చెప్పాలంటే.. దేశ, విదేశాలకు చెందిన వారిని సూదంటురాయిలా ఆకర్షించే ప్రముఖ సందర్శనీయస్థలంగా, నిరంతరం జీవచైతన్యంతో తొణికిసలాడే ప్రదేశంగా వెలుగొందనుంది. తద్వారా అటు అమరావతిని నిజమైన 'ప్రజా రాజధాని నగరం'గా చేస్తూనే ఇటు దాని అభివృద్ధికి ఎంతో అవసరమైన ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున సాగేందుకు తోడ్పడి, భారీ ఆదాయవనరుగా నిలవబోతోంది.

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్, గుజరాత్‌లోని మహాత్మా మందిర్, హైదరాబాద్‌లోని హైటెక్స్ వంటి ఇలాంటి నిర్మాణాలు పెక్కింటిని పరిశీలించిన అనంతరం ఏపీసీఆర్డీయే అమరావతికి ఉన్న ప్రత్యేకతలను జతకలిపి, మన 'మైస్'ను మరింత ఆకర్షణీయంగా మలిచేందుకు చర్యలు తీసుకుంటోంది.

రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం వద్ద కృష్ణానది కరకట్టకు, సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మధ్యన 42 ఎకరాల్లో ఈ 'మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ అనే ఆంగ్లపదాల్లోని తొలి అక్షరాల కూడిక)' ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రూ.1220 కోట్లు అవసరమని ఏపీసీఆర్డీయే అంచనా వేసింది. 2 దశలుగా రూపొందనున్న మైస్‌లో ముందుగా ఫేజ్-1 (రూ.535 కోట్లు), అది పూర్తయిన తర్వాత ఫేజ్-2 (రూ.685 కోట్లు)కు సంబంధించిన పనులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో చేపట్టనున్నారు.

కొన్ని నెలల్లోనే ఫేజ్-1 పనులను ప్రారంభించాలనుకుంటున్న సీఆర్డీయే ఈ రంగంలో అనుభవం, నైపుణ్యమున్న ప్రఖ్యాత సంస్థలను గుర్తించేందుకు ఇప్పటికే 'ఆర్.ఎఫ్.క్యు. (రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్)'లను కూడా ఆహ్వానించింది. డిజైన్ రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణం, నిర్వహణ, అనంతరం బదిలీ (డి.ఎఫ్.బి.ఒ.టి.) ప్రాతిపదికన ఆ రంగంలో పేరొందిన సంస్థలు లేదా కన్సార్టియానికి అప్పగించేందుకు ప్రి- క్వాలిఫికేషన్ బిడ్లను పిలిచింది.


న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్

### ఐకానిక్ డిజైన్లు.. అన్నింటా స్మార్ట్..!

మైస్‌లో భాగంగా రూపొందబోయే కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ హాల్ భవనాల డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని సీఆర్డీయే భావిస్తోంది. పైగా ఈ ప్రాంగణం మొత్తాన్ని పూర్తిగా 'స్మార్ట్'గా (పూర్తిగా వ్యర్థరహితం, స్మార్ట్ భవనాలు, విద్యుత్తుకాంతులు తదితర) రూపొందించడం ద్వారా దీనిని ప్రపంచంలోనే అతి మేలైన స్మార్ట్ ప్రదేశంగా తీర్చిదిద్దాలనుకుంటోంది. 'నో ట్రాఫిక్ జోన్'గా ఉండబోయే ఇందులో మోటారు వాహనాలను అనుమతించకుండా బ్యాటరీ కార్లను వినియోగిస్తారు.

### 'మైస్'లో ఏమేం ఉంటాయంటే..

మెగా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎన్.ఐ.సి.సి.).. ఎగ్జిబిషన్ హాల్స్..

- భారీ సమావేశాలు, సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను జరుపుకునేందుకు వీలుగా ఇందులో 6,000 సీటింగ్ సామర్థ్యంతో ఒక ప్రధాన ప్లీనరీ కన్వెన్షన్ హాలును నిర్మిస్తారు. అవసరమైతే దీనిని చిన్న చిన్న హాళ్లుగా విడగొట్టుకునే వీలు కల్పిస్తారు. ఈ హాలును పక్కనే రాబోయే ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్‌తో అనుసంధానించడం ద్వారా ఒకే చోట 10,000 మంది ఆసీనులయ్యేలా చూస్తారు.
- కళలు, వ్యాపారాలకు సంబంధించిన ప్రదర్శనలకు నెలవుగా ఉండే ఎగ్జిబిషన్ హాల్స్ (2) తొలిదశలో ఒక్కొక్కటి 4,500 చదరపు మీటర్లలో వస్తాయి. అవసరమైతే మరో 4,500 చ.మీ.ల చొప్పున వీటిని విస్తరించుకునే వీలుంటుంది. తాత్కాలిక, ఓపెన్ ఎయిర్ ఎగ్జిబిషన్లు నిర్వహించుకునేందుకు వీలుగా వీటికి చేరువలోనే అదనపు స్థలాలనూ కేటాయిస్తారు.
- అత్యాధునిక సౌకర్యాలతో మీటింగ్ హాల్స్ ఉంటాయి. కావాలనుకుంటే వాటిని విడగొట్టుకుని, చిన్నపాటి సమావేశగదులుగా మార్చుకునే వీలు కల్పిస్తారు. వీటికి అనుసంధానించి బిజినెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు.
- సువిశాల వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లను నిర్మిస్తారు. వీవీఐపీలకు ప్రత్యేక ప్రవేశమార్గాలను కల్పిస్తారు.
- సుమారు 5,000 చ.అ.లలో భారీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తారు.

### 5 లక్షల చదరపుటడుగుల్లో వినోదకేంద్రం..

మనోల్లాసానికి ఉద్దేశించిన మల్టీ ఎంటర్‌టైన్‌మెంట్ కాంప్లెక్స్‌ను 5 లక్షల చదరపుటడుగుల్లో నిర్మిస్తారు. ఇందులో మల్టీప్లెక్స్, వివిధ వాణిజ్య దుకాణాలు, ఫుడ్ కోర్టులు ఉంటాయి. అంటే ఇక్కడికి వచ్చిన వారు ఒకే ప్రాంగణంలో అటు వినోదాన్ని, ఇటు చవులూరించే పలు ప్రదేశాల ఆహారాన్ని పొందుతారన్న మాట.

### పర్యాటకాభివృద్ధికి నదీతీర ఆకర్షణలు..

అమరావతికి అభిముఖంగా ఉన్న కృష్ణానదీ తీరాన్ని ప్రఖ్యాత రివర్‌ఫ్రంట్ టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి పరచడంలోనూ ఈ మైస్ కీలక పాత్ర పోషించనుంది. ఇందులో భాగంగా దీనిలో కళా, సాంస్కృతికరంగాలకు అద్దం పట్టే కల్చరల్ ఎరీనాను నిర్మించి, ఎక్కడెక్కడి కళాభిమానులనూ ఆకర్షిస్తారు. రేయింబవళ్లూ కళకళలాడే 'హై- స్ట్రీట్'ను, నదీవిహారానికి, సాహస జలక్రీడలకు అవకాశం కల్పించే జెట్టీని నిర్మిస్తారు.

- ఇతర ప్రాంతాల నుంచి వచ్చి, అమరావతిలో కొన్ని రోజులు ఉండాలనుకునే సందర్శకుల కోసం స్టార్ హోటళ్లను నిర్మిస్తారు. 250 గదుల 5 స్టార్, 300 గదులతో 3 స్టార్ హోటళ్లను నిర్మించాలని భావిస్తున్నారు.
- ఇవి కాకుండా.. నేత్రపర్వం గొలిపే జలవనరులు, పచ్చదనం అడుగడుగునా సాక్షాత్కరించేలా చూడడం ద్వారా అమరావతిని నిర్మించనున్న 'బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్'నకు ఇందులో పెద్దపీట వేస్తారు.
- ప్రతి భవనానికి అనుబంధంగా మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి, పార్కింగ్ ఇక్కట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడనున్నారు.

---

## దుర్గమ్మకు వస్త్ర ప్రసాద సమర్పణ

### ఆరు రకాల చీరలను ఎంపిక చేసిన దేవస్థానం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: దుర్గమ్మకు ప్రతినిత్యం వేకువ జామున వస్త్రప్రసాద సమర్పణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి విశేష అలంకారంలో భాగంగా విశేషమైన కంచి పట్టుచీరలనే సమర్పించాలి. అమ్మవారి ఇష్టానుసారంగానే భక్తులు సమర్పించేందుకు దేవస్థానం ఆరురకాల కంచి పట్టుచీరలను ఎంపిక చేసి తన వైబ్‌సైట్‌లో పేర్కొంది. ఆరు రకాలకు కోడ్ నెంబర్లు కూడా ఇచ్చారు. వెబ్‌సైట్ ద్వారా కూడా వీటిని బుక్ చేసుకోవచ్చు. 0209 కోడ్ గల చీర ధర రూ.17,260, 0203 కోడ్ చీర ధర రూ.15,710, 0205 కోడ్ చీర ధర రూ.15,260, 0199 కోడ్ చీర ధర రూ.9970, 0207 కోడ్ చీర ధర రూ.8930, 0200 కోడ్ చీర ధర రూ.8790గా పేర్కొన్నారు.

---

## 16న ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- డీజీపీ సాంబశివరావు వెల్లడి
- నిర్మాణ పనుల పరిశీలన


పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న డీజీపీ సాంబశివరావు

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలం ఆవరణలో నూతనంగా నిర్మిత మైన ఆంధ్రప్రదేశ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను ఈ నెల 16వ తేదీన ప్రారంభించనున్నట్టు డీజీపీ నండూరి సాంబశివరావు ప్రకటించారు. హెడ్‌క్వార్టర్స్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. డీజీపీ సాంబశివరావు శుక్రవారం సాయంకాలం రాష్ట్ర పోలీసు కార్యాలయాన్ని సందర్శించి భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అతి తక్కువ కాలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంగళగిరిలో డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి రావలసిన 2,700 మంది పోలీసు సిబ్బంది ఏపీకి తరలివచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. కొత్తగా రాష్ట్రానికి తరలివస్తున్న పోలీసు సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించేందుకు మంగళగిరి, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు అపార్టుమెంట్లలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో జాతీయ రహదారి వెంట మద్యం షాపులను తొలగించడం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ సాంబశివరావు తెలిపారు.

# రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదు

- నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా నిర్మించాలి
- జల వనరులను సంరక్షించాలి
- 'వాటర్ మ్యాన్' డాక్టర్ రాజేంద్రసింగ్
- కమిటీ పర్యటనను అడ్డుకున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు

**తాడేపల్లి/మంగళగిరి రూరల్/తుళ్లూరు:** తాము రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత, కృష్ణానది పరిశీలన పరిరక్షణ, యాత్ర కమిటీ సభ్యుడు డాక్టర్ రాంజేంద్రసింగ్ అన్నారు. నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా ఎలా నిర్మించాలలో తెలిపేలా ఓ పుస్తకాన్ని కూడా ముద్రించి అందించామని, అయితే తాము ఈ పుస్తకం ప్రభుత్వానికి ఇచ్చేసరికే రాజధాని నిర్మాణ మ్యాప్ సిద్ధమైందని అధికారులు చెప్పారన్నారు. శుక్రవారం కమిటీ సభ్యులతో కలిసి కొండవీటివాగు పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్లడ్ బ్యాంకుల వద్ద నిర్మాణాలు చేపట్టరాదన్నారు. రాజధాని రైతు, రైతు కూలీల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు అనుమోలు గాంధీ మాట్లాడుతూ సీఆర్‌డీఏ క్యాపిటల్ రీజియన్ డిస్ట్రక్షన్ అథారిటీగా మారిందన్నారు. ఈ సందర్భగా నిర్వాసితులు డాక్టర్ కన్నారావ ుమనాయుడు, నిర్మలత, వీరాస్వామి, బోసురెడ్డి బాలాజీరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు కమిటీకు రాజధాని వల్ల రైతులు ఇబ్బందులను వివరించారు. మూడు పంటలు పండే భూములు ప్రభుత్వానికి ఇవ్వమని చెప్పారు.




కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు. రైతు పరిరక్షణ సమితి, ఉండవల్లి స్థానికుల తోపులాట

### తీవ్ర వాగ్వాదం

కొండవీటివాగు ప్రాంతానికి వచ్చి స్థానికులతో మాట్లాడుతున్న సమయంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు బెల్లంకొండ నరసింహరావు, పద్మలత, కళ్ళం పానకాలరెడ్డి, దామినేని శ్రీనివాస్, రామారావు తదితరులు అక్కడకు వచ్చి రాజధాని వల్ల రైతులకు మేలే నని, కొండవీటివాగు ముంపు నివారణకు ప్రభుత్వం లిఫ్ట్ పనులు చేపడుతుందని రైతులు వేలాది భూములు కూడా ఇచ్చారని చెప్పారు. ఈ సమయంలో భూమిలివ్వని స్థానికులు, భూములిచ్చిన రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పోలీసులు కలుగజేసుకుని ఇరు వర్గాలను పంపించి వేశారు. నీరుకొండలో కమిటీ సభ్యులతో రాజధాని రైతు పరిరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించారు. మాట్లాడకుండా కమిటీ సభ్యులు వెళ్లిపోతుండగా రైతులు అడ్డుకున్నారు. భూములిచ్చిన రైతుల వివరణ కూడా వినాలంటూ పట్టుబట్టారు. తుళ్లూరులో మాట్లాడదామని కమిటీ ప్రతినిధులు వెళ్లిపోయారు. తుళ్లూరులో రాజేంద్రసింగ్ బృందాన్ని రైతులు అడ్డుకున్నారు. ఒక సమయంలో సహనం కోల్పోయిన రైతులు దాడికి దిగబోయారు. వాహనాలకు తగిలించిన ఫ్లెక్సీలను చించేశారు. పోలీసులు కలుగజేసుకొని రైతులను శాంతిపజేయటంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం తుళ్లూరు సాయిబాబా కల్యాణ మండంలో చర్చాగోష్ఠి నిర్వహించారు. రాజధానికి స్వచ్ఛందంగా 98 శాతం మంది రైతులు భూములు ఇచ్చినట్టు కొందరు రైతులు వివరించారు. మిగిలిన 2 శాతం మంది భూములు ఇవ్వకపోగా గ్రీన్ ట్రిబ్యునల్ , కోర్టులలో కేసులు వేసి రాజధానిని అడ్డుకునే యత్నాలు చేస్తున్నారని తెలిపారు. అటువంటి వారి తరపున మీరు రావటం ఆగ్రహం కలిగించిందని చెప్పారు. చర్చా గోష్టిలో రాజేంద్రసింగ్ మాట్లాడుతూ నీటి సంరక్షణ, నదుల పరిరక్షణ కోసం జాతీయస్థాయిలో 101 యాత్రలు చేశామని వివరించారు. రాజధాని రైతులు అపార్థం చేసుకోవద్దని విన్నవించారు. నది లోపల నిర్మాణాలు చేయరాదని చెపుతున్నామన్నారు. విక్రమ్‌సోనీ మాట్లాడుతూ ఢిల్లీ నగరాన్ని యమున ఒడ్డున నిర్మించటంతో ప్రజలు నీటిని కలుషితం చేశారన్నారు. భూగర్భ నీటి నిల్వలకు ఇసుక కారణం కనుక దానిని తొలగించటం మంచిది కాదన్నారు. రాజధాని అమరావతికి ఎటువంటి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఆర్‌డీఏ అధికారి ప్రసాద్ బాబు రాజేంద్రసింగ్, విక్రం సోనీలకు వివరించారు. అనంతరం రాజేంద్రసింగ్, విక్రం సోనికి రైతులు శాలువా కప్పి సన్మానించారు.

# భవిష్యత్‌లో లక్షల మందికి ఉపాధి అవకాశాలు

**స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు**

**నరసరావుపేట టౌన్ :** రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయి... క్షేత్రస్థాయిలో పనిచేసే వారు లక్షల మంది కావాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం కోటప్పకొండ టీటీడీసీలో నెహ్రూ యువ కేంద్ర నేషనల్ యూత్ వాలంటీర్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ మూడు సంవత్సరాలు వయస్సు వున్న కొత్త రాష్ట్రం అభివృద్ధి, సమస్యలు, సంక్షేమం, సమస్యలతో అడుగులు వేస్తుందన్నారు. అన్నింటినీ తట్టుకొని అనేక సంక్షేమ పథకాలు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో వాటి గురించి చెప్పటానికి శిక్షణ పొందిన వాలంటీర్లు సమాధానం కావాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. వర్షపు నీటిని




వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

వడిసి పట్టాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నెహ్రూ యువ కేంద్ర సూపరిటెండెంట్ సీతారామ్, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ ట్రైనర్లు ఎస్ శ్రీనివాస్, పద్మ, వంశీ, కే క్రాంతి, జేడీఎం జీ నాగ మల్లేశ్వరి, సంజీవిని ప్రకృతి చికిత్సాలయంకు చెందిన డాక్టర్ రాకేష్, డీఆర్‌డీఏ పీడీ హబీబ్ బాషా, వివిధ జిల్లాల శిక్షణ పొందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్లస్టర్ల ద్వారా చేనేత సంక్షేమం

- చేనేత జౌళిశాఖ ఎండీ బాషా



**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** రాష్ట్రంలో క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆ శాఖ ఎండీ జవహర్ బాషా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు జిల్లాలో 34 క్లస్టర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ క్లస్టర్ల ద్వారా వివిధ రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7న విజయవాడలో జాతీయస్థాయిలో చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.70 కోట్లతో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి చేనేత కార్మికుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతున్నట్లు చెప్పారు. వివింగ్, డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. ప్రకాశం జిల్లాలో 16, గుంటూరులో 15, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్కో కస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ క్లస్టర్ల లో శిక్షణ పొందిన చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీపై ఆదునిక పరికరాలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 7,360 మందికి వీటిని పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క పరికరం రూ.3,250గా నిర్ణయించారు. దీనిలో లబ్ధిదారులు రూ.325 చెల్లించాలి. ప్రభుత్వం రూ.2,925 సబ్సిడీ ఇస్తుందన్నారు. క్లస్టర్లలో సొంత భవనాలు నిర్మించుకోవడానికి రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. 3వేల చదరపు గజాల స్థలాన్ని ఉచితంగా ఇస్తే వెంటనే భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్మికులకు వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, డిజైనర్, మార్కెటింగ్‌లకు 45 మంది ఉద్యోగులను నియమించామని తెలిపారు.

# వేట మొదలు..!

- ఆయేషా మీరా హత్య కేసు పునర్విచారణకు ప్రభుత్వం నిర్ణయం
- పర్యవేక్షకుడిగా విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్
- అసలు దోషులను పట్టుకోవాలి: తల్లిదండ్రులు

**తెనాలి :** అనేక అనుమానాలు ఊహించని ఎన్నో మలుపులు తిరుగుతూ వచ్చిన.. అతి కిరాతకంగా హత్యకు గురైన తెనాలి విద్యార్థిని ఆయేషామీరా హత్య కేసు వెనక అసలు నిందితుల కోసం మళ్లీ వేట మొదలైంది. పదేళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత పోలీసులకు మాయని మచ్చని మిగిల్చిన కేసు మిస్టరీ ఇప్పుడు వాళ్లకే సవాలుగా నిలిచింది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో ఈ కేసును తిరిగి విచారణ జరిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. తెనాలికి చెందిన షంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా దంపతుల కుమార్తె ఆయేషా మీరా విజయవాడ దగ్గరలోని ఇబ్రహీంపట్నంలో బీ ఫార్మసీ చదువుతూ తాను ఉంటున్న దుర్గా ఉమెన్ హాస్టల్‌లో 2007 డిసెంబర్ 27న హత్యకు గురైంది. ఈ హత్య కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం రేకెత్తించింది. ఈ హత్య వెనుక రాజకీయ హస్తం ఉందన్న ఆరోపణలతో మరింత ప్రాముఖ్యత సంతరించికుంది. కేసుకు సంబంధించి ఆమె తల్లిదండ్రుల ఆరోపణలు ఒక విధంగా ఉంటే పోలీసుల విచారణ మాత్రం వీటికి పూర్తి విరుద్ధంగా సాగిపోయింది. ఈ కేసుకు సంబంధించి మొదటి లడ్డూ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు ఆ తర్వాత జగ్గయ్యపేట మండలం అనాసాగరానికి చెందిన సత్యంబాబును అసలు దోషి అంటూ తేల్చారు. ఈ



ఆయేషా మీరా తల్లిదండ్రులు

మధ్యలోనే ఆయేషా బంధువుల్లో మరికొందరిని అదుపులోకి తీసుకోవడం విచారణ పేరుతో బెదిరించి పంపారంటూ ఆయేషా తల్లిదండ్రులు ఆరోపించారు. వీరి వాదనలు ఏ మాత్రం పరిగణలోకి తీసుకోని పోలీసులు తమ పద్ధతిలోనే విచారించి సత్యంబాబును ఎనిమిదేళ్లపాటు కటకటాల వెనక ఉంచారు. అప్పటినుంచి జరుగుతున్న విచారణ తుది తీర్పు తాజాగా వెలువడటం, ఈ కేసులో పోలీసుల విచారణను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడం వారిపై శాఖాపరమైన చర్యలకు సిపార్సు చేయడంతో ఆయేషా హత్య కేసు విచారణ మళ్ళీ మొదటికి వచ్చింది. అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళతామని చెప్పినా ప్రభుత్వం మాత్రం నిశితంగా పరిశీలించి ఎట్టకేలకు ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టాలన్న నిర్ణయాన్ని వెలువరించింది. ఈ బృందానికి విజయవాడ నగర పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్‌ను పర్యవేక్షకుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

### అసలు నిందితులు ఎవరు..?

ఆయేషా హత్య కేసులో అసలు నేరస్తులు ఎవరనే ప్రశ్న మరో సారి తెరపైకి వచ్చింది. ఈ హత్య జరిగినప్పటి నుంచి ఆయేషా తల్లిదండ్రులు మాత్రం ప్రముఖ రాజకీయవేత్త కోనేరు రంగారావు బంధువుల హస్తం ఉందని ఆరోపిస్తూ వచ్చారు. ఇటీవల హైకోర్టు తీర్పు తర్వాత కూడా వార్డెన్ కోనేరు పద్మ, అయినంపూడి శివరామకృష్ణ, కోనేరు సతీష్, అబ్బూరి గణేష్, చింతా పవన్‌కుమార్, హాస్టల్ విద్యార్థినులు కవిత, సౌమ్య, మరికొందరి పాత్ర ఉందంటూ బహిరంగంగానే పేర్లు వెల్లడించారు. నిందితుల ఆచూకీ దొరకకుండా ఉండేందుకు అక్కడ ఆధారాలను మాయం చేశారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ చేపడుతున్న సిట్ అసలు నేరస్తులను పట్టుకునేందుకు విచారణ ఏ దిశగా కొనసాగిస్తారనే అంశాలపై ఆసక్తి నెలకొంది. పోలీసు పాత్రపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుత బృందానికి విచారణ కత్తిమీద సామే..!

# ఓపెన్ ఫోరంలో 19 దరఖాస్తులకు అనుమతి

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 19 దరఖాస్తులను అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 23 దరఖాస్తులు అందాయి. మిగిలిన వాటిల్లో 3 అప్లికేషన్లకు సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని తిరస్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.నాగసుందరి, కె.ధనుంజయరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

### మీ ఇంటికి మీ భూమిలో

## భూ సమస్యల పరిష్కారం

**గన్నవరం :** రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య తెలిపారు. శుక్రవారం గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ రికార్డులలోని తప్పులను సరి చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. భూముల వివరాలను ఆన్‌లైన్ చేసేందుకు ఈ ప్రక్రియ దోహదం చేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, వీఆర్వోలు మురళీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ఫైలాన్ ఆవిష్కరణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

## సీఎం బహిరంగ సభాస్థలి పరిశీలన

**రెడ్డిగూడెం:** మండల పరిధిలోని మద్దులపర్వలో చింతలపూడి ఎత్తిపోతల పథక ఫైలాన్ ఆవిష్కరణ నిర్మాణ ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ త్రిపాఠి సందర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని కూడా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి నిఘా విభాగ సిబ్బంది కూడా సభాస్థలాన్ని, ఫైలాన్ ఆవిష్కరణ ప్రదేశాన్ని పరిశీ లించారు. ఈకార్యక్రమాల్లో నూజివీడు డీఎస్పీ శ్రీనివాస్, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ నాదెళ్ళ చెన్నకేశవరావు, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి, ఎపెక్స్ కమిటీ ఛైర్మన్ ఆళ్ళ గోపాలకృష్ణ, పోలవరం ఎస్ఈ శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌పీ ఈఈ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## పనులు ఇక్కడ - శంకుస్థాపన అక్కడా?

- చింతలపూడి ఎత్తిపోతల పథకం పొడిగింపుపై వింత పరిస్థితి
- చర్చనీయాంశమైన సీఎం శంకుస్థాపన

**చాట్రాయి:** నాగార్జున సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అనుసంధానం చేయాలనే లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం రూ.3,208 కోట్లు ఖర్చుతో చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం పనులు 95శాతం చాట్రాయి మండలంలో జరగనుండగా, ముఖ్యమంత్రి శంకుస్థాపన కార్యక్రమం విస్సన్నపేట మండలంలో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం పట్ల రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలం సరిహద్దున ఉన్న పాతచింతలపూడి నుంచి చాట్రాయి వద్ద వేంపాడు మేజర్ హెడ్‌రీచ్ 10.5 కిలోమీటర్ల వరకు 14.5 కిలోమీటర్ల దూరం 2,900 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన భారీ కాలువ తవ్వకం పనులు మొత్తం ఈ మండలంలోనే జరగనున్నాయి. చాట్రాయి వద్ద నుంచి విస్సన్నపేట మండలం రామచంద్రాపురం 117 హెడ్‌రెగ్యులేటర్ వరకు వేంపాడు మేజర్‌ను 10.5 కిలోమీటర్ల దూరం తొమ్మిది మీటర్ల నుంచి 18 మీటర్లకు వెడల్పు చేయనున్నారు. వెడల్పు చేయనున్న వేంపాడు మేజర్ కాలువలో సుమారు 5.5 కిలోమీటర్లు చాట్రాయి మండలపరిధిలోనే ఉంది. కాలువ తవ్వకం కోసం చీపురుగూడెం, కోటపాడు, పోతనపల్లి, బూరగ్గూడెం గ్రామాల్లో 572 ఎకరాల భూమి సేకరించవలసి ఉంది. వేంపాడు మేజర్‌వెడల్పుకు 130 ఎకరాలు భూమి అవసరం కాగా ఇందులో 70 ఎకరాలు, చాట్రాయి మండలంలోనే సేకరిస్తారు. కాని విస్సన్నపేట మండలంలో శంకుస్థాపనపై ఆవేదన వ్యక్తం అవుతోంది.

# సమన్వయంతో పని చేయాలి

- స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి
- జిల్లా ప్రగతి సాధనే లక్ష్యం
- నాలుగు రోజుల పాటు నర్సరీ ఎక్స్‌పో
- మీకోం అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**విజయవాడ:** అధికారులు సమన్వయంతో పని చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ జెండా ఆవిష్కరించే వేదిక ఏర్పాటు, ఆహ్వానంలో ప్రోటోకాల్ పాటించాలన్నారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, ఇన్‌చార్జ డీఆర్‌వో వెణుగోపాల రెడ్డి, ఆర్డీవో సాయిబాబు,ఎస్.హరీష్,ఎం.చక్రపాణి, చెరుకూరి రంగయ్య పాల్గొన్నారు.

**జిల్లా ప్రగతి సాధనే లక్ష్యంగా పనిచేయాలి**

ఈ నెలాఖరులో కలెక్టర్ల సదస్సు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులు ప్రగతి సాధనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పనితీరు బాగుందన్నారు. వ్యవసాయ, ఉద్యనవన, డ్వామా శాఖలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ శాఖ నేతృత్వంలో చేపట్టిన వనం-మనం ఆశించిన స్థాయిలో మొక్కలు నాటడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న చంద్రన్న సంచార చికిత్స పని తీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ పనులు వేగవంతంగా జరగలన్నారు. జిల్లాలో నిర్వహించే జాబ్ మేళాను సక్రమంగా నిర్వహించేందుకు తాను స్వయంగా హాజరవుతున్నట్లు తెలిపారు.

**నాలుగు రోజుల పాటు నర్సరీ ఎక్స్‌పో**

ఈ నెల 15వ తేదీ నుంచి 18 వరకు నాలుగు రోజుల పాటు విజయవాడ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మెనేజ్‌మెంట్ క్యాటరింగ్ కళాశాలలో ఫస్ట్ ఆర్గానిక్ కం నర్సరీ రాష్ట్ర స్థాయి ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఔత్సాహికులైన ఉద్యానవన రైతులు, వివిధ సంస్థలు పాల్గొంటాయని తెలిపారు.

**మీ కోసం అర్జీలను త్వరగా పరిష్కరించాలి**

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మీ కోసం కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు, అర్జీలను త్వరగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసాధికారిక కాల్ సెంటర్ 1100 అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టంతో మీ కోసం ఫిర్యాదులు నమోదవుతున్నట్లు చెప్పారు. మండలలా వారిగా ఆయా శాఖల్లో నమోదయ్యే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖ పరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు పాల్గొన్నారు.

## జక్కంపూడికి పరిశ్రమలు రాక

**విజయవాడ:** జక్కంపూడి ఎకనామిక్ సిటీ పరిధిలోని 265 ఎకరాల్లో మూడు వేల కోట్లతో హౌసింగ్, ఆర్థిక పరమైన పరిశ్రమల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల్లో నిర్మించతలపెట్టిన అర్బన్ హౌసింగ్‌పై టెట్‌కో వైస్ ఛైర్మెన్ రామనాథం, ఆ సంస్థ ఇంజనీర్లతో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో టెట్‌కో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జక్కంపూడి ఎక నామిక్ సిటీలో 15వేల యూనిట్ల గృహాలు, వెయ్యి యూనిట్ల ఆర్థిక పరిశ్రమ కేంద్రాలు రానున్నట్లు చెప్పారు. పరిశ్రమల రాకతో సుమారు 22 వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో కాలువగట్లు వెంట నివసిస్తున్న వారికి మూడు కేటగిరీల్లో గృహాల నిర్మాణం జరగుతుందన్నారు. గృహ నిర్మాణానికి ఐదు లక్షల 85 వేలు ఖర్చు అవుతుందని లబ్ధిదారుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడులక్షల సబ్సిడి ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో నిర్మించే గృహసముదాయాలకు కావలిసిన భూమిని టెట్‌కో సంస్థకు బదలాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రెండు లక్షల 25వేల గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు.



టెట్‌కో ప్రతినిధులతో కలెక్టర్

# మా పాప ఎక్కడ?

- నాలుగు రోజులుగా క్షణం ఒక యుగంలా గడుస్తోంది
- ఏటీఎం కార్డు, బట్టలు, బుక్స్ అన్నీ ఇంట్లోనే ఉన్నాయి
- ఇవన్నీ లేకుండా ఎక్కడికి వెళ్లగలదు
- మేం నీరసించి పోతున్నాం..
- ఎక్కడ ఉంది ? అసలు బతికి ఉందా ?
- ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు



ఏబీఎన్‌తో మాట్లాడుతున్న సూర్యకుమారి తల్లిదండ్రులు

**విజయవాడ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి):** నాలుగు రోజులుగా మా పాప ఆచూకీ తెలియక జీవచ్ఛవాల్లా బతుకుతున్నామని, పోలీసులు తమ పాప అదృశ్యంపై మరింత దృష్టి సారించాలని డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు విజయకుమార్, మేరీలు శుక్రవారం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ అభ్యర్థించారు. అవసరమైన విషయాల కంటే కొన్ని మీడియాలలో అనవసర విషయాలను చర్చనీయాంశం చేయటం వల్ల అదృశ్యం ఘటన తెరమరుగైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సూర్యకుమారి తల్లి మేరీ మాట్లాడుతూ, నిన్నటి వరకు సీసీ కెమెరాలలో గంట సమయం సూర్యకుమారి అక్కడే ఉందని చెప్పిన వారు ఇప్పుడు పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ వెళుతున్నట్టు తనకు చెప్పిందని చెబుతున్న వారు ఫోన్ ఆమెకే ఇవ్వకుండా తమకే ఇవ్వటంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. తమ కుమార్తెను ఏం చేశారని మేం అడుగుతున్న దానికి ఇప్పటి వరకు వాస్తవాలు వివరించటం లేదని చెప్పారు. తండ్రి విజయకుమార్ మాట్లాడుతూ, పాప ఆచూకీ తెలియక ఇప్పటికి నాలుగు రోజులు అయ్యిందని .. ఆమె ఎక్కడ ఉంది ? ఏమైనా చేశారా ? సజీవంగా ఉందా ? అసలేం జరిగిందన్న ఆందోళనతో తాము నిద్రాహారాలకు దూరమయ్యామన్నారు. తాము పూర్తిగా నీరసించిపోతున్నామని, మాతోపాటు బంధువులు కూడా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఒకరిమీద అనుమానాలు అన్నది అప్రస్తుతమని, ముందు అదృశ్యమైన మా పాప ఆచూకీ ఎక్కడ ఉందో తెలియటం తమకు ప్రధానమని తెలిపారు. విద్యాసాగర్ చెబుతున్న వాటిలో ఒక్కటి కూడా నిజం లేదన్నారు. పాప ఏటీఎం, బ్యాగ్, పుస్తకాలు, బట్టలు అన్నీ ఇంటి దగ్గరే ఉన్నాయని చెప్పారు. వచ్చే ఆదివారం ఢిల్లీ వెళదామనుకున్నామని, కానీ ఈ లోపే ఏమీ తీసుకోకుండానే మాకు తెలియకుండానే ఢిల్లీ ఎలా వెళుతుందని ప్రశ్నించారు. మా పాపను మేమే దాచేసి డ్రామాలు ఆడుతున్నామన్న విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే తమను శిలువ వేయండని ఆందోళనతో అన్నారు.

**సూర్యకుమారి అదృశ్యంతో నాకెలాంటి సంబంధం లేదు - విద్యాసాగర్**

**గుణదల:** డాక్టర్ సూర్యకుమారి అదృశ్యం కావడానికి గల కారణాలేంటో తనకు తెలియదని... ఆ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బొబ్బిలి విద్యాసాగర్ తెలిపారు. సూర్యారావుపేటలోని సీనియర్ న్యాయవాది తానికొండ చిరంజీవి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ సూర్యకుమారి తనకు 8 సంవత్సరాల క్రితం స్వరాజ్యమైదానం వద్దగల చర్చిలో పరిచయమైందని తెలిపారు. మా కుటుంబ సభ్యులంతా అదే చర్చికి వెళుతున్నందున పరిచయమైందే తప్ప మరేమీకాదని చెప్పారు. మా ఇరువురి మధ్య స్నేహపూరిత పరిచయమే తప్ప మరే ఇతర లావాదేవీలు లేవని చెప్పారు.

# బీమాకు ఏదీ ధీమా?



● ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం !!
● ప్రభుత్వ చెల్లిస్తున్న ప్రీమియం.. ఇన్సూరెన్స్ కంపెనీల స్వాహా
● రైతులకు మేలు చేస్తున్నా.. వాటి తీరుతో చెడ్డపేరు
● చైతన్యం కలిగిన రైతుల పోరాటాలకూ లొంగని కంపెనీలు
● రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పర్యవేక్షణ కమిటీ వేయాలి...

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రైతులకు కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన... బీమా ధీమా లేకుండా పోతోంది. పంట వేసిన రైతాంగానికి ప్రకృతి వైపరీత్యాలు, మరేదైనా కారణాల వల్ల దురదృష్టం వెన్నాడి నష్టపోతే కొండంత ధైర్యం కల్పించటానికి ఫసల్ బీమా యోజన ఎంతగానో ఉపయోగపడుతుంది. రైతుల నుంచి ప్రీమియం కట్టించుకుని పంట నష్టపోతే బీమా సొమ్మును ఇచ్చే విషయంలో ఇన్సూరెన్స్ కంపెనీల ఆగడాలతో రాజధాని ప్రాంత రైతులు విలవిల్లాడుతున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీల వికృత చర్యలతో ఫసల్ బీమా యోజన పట్ల రైతాంగం అయిష్టత చూపుతోంది. రైతుకు ఎంతో దన్నుగా ఉండే ఫసల్ బీమా యోజన దేనికీ ఉపయోగం లేకుండా ఉంటోంది. కృష్ణాజిల్లాలో జరిగిన సంఘటన ఫసల్ బీమా యోజన లోటు పాట్లను ఎత్తిచూపుతోంది. రైతుల తరపున మూడొంతులు ప్రీమియం చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం వల్ల చెడ్డపేరు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇన్సూరెన్స్ కంపెనీల పర్యవేక్షణకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**గుంటూరు, కృష్ణా జిల్లాల్లో..**

అమరావతి రాజధాని ప్రాంతంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెండు ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుమతులిచ్చింది. కృష్ణాజిల్లాలో ఐసీఐసీఐ బ్యాంకు అనుబంధ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన లాంబార్డ్ కంపెనీకి, గుంటూరు జిల్లాలో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీకి అనుమతి ఇచ్చారు. సాగుచేసే ప్రతి వ్యక్తి కూడా ఫసల్ బీమాకు అర్హుడు. రెండు జిల్లాల్లో బ్యాంకుల నుంచి రుణాలను తీసుకునే రైతులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం నిర్దేశించింది. ఏటా రుణ లక్ష్యాలను నిర్దేశించటం జరుగుతుంది. రుణ లక్ష్యాల మేరకు రైతులకు రుణాలు అందించాల్సి ఉంటుంది. పంటలను సాగు చేసే వారికి రుణం అందించే విషయంలో బ్యాంకులకు కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. ఒక హెక్టారుకు రూ.71,250 రుణంగా అందించాల్సి ఉంటుంది. ఈ రుణంలో 7.1శాతం మేర ఫసల్ బీమా యోజనకు ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ 7.1 శాతం ప్రీమియంలో 5.1 శాతం ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. మిగిలిన 2 శాతాన్ని రైతులు చెల్లించాల్సి ఉంటుంది. రైతులు సాగు కోసం బ్యాంకుల దగ్గర రుణం తీసుకునే పరిస్థితులలో ఉన్నందున రైతుల తరపున 2 శాతాన్ని వారి రుణం నుంచే బ్యాంకులు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లిస్తున్నాయి. కానీ, ప్రీమియం కట్టించుకుంటున్న ఇన్సూరెన్స్ సంస్థలు, రైతులు పంట నష్టపోతే మాత్రం బీమా సొమ్మును అందించటం లేదు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలంలో కొద్ది రోజుల కిందట రైతుల తిరుగుబాటుతో లాంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వాకం బయట పడింది. బాపులపాడులో 1797 మంది రైతులు మినుము పంట వేసి నష్టపోయారు. ఇదే మండలంలో నివసించే తెలుగు రైతు రాష్ట్ర నాయకులు చలసాని ఆంజనేయులు ఫసల్ బీమాకు రైతులు ప్రీమియం చెల్లించిన సంగతిని తెలుసుకుని ఇన్సూరెన్స్ కంపెనీ దృష్టికి తీసుకు వెళితే.. సరైన సహకారం లభించలేదు. దీంతో ఆయన ఉన్నత స్థాయిలో అనేక ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. చివరకు రైతులను తీసుకు వచ్చి కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను కలిసి ఫిర్యాదు చేశారు. తాము కేసు పెట్టటానికి సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పటంతో కృష్ణా కలెక్టర్ లాంబార్డ్ సంస్థపై కేసు నమోదు చేయాలని నూజివీడు పోలీసులను ఆదేశించారు. దీంతో ఉలిక్కిపడిన లాంబార్డ్ ప్రతినిధులు ఢిల్లీలోని అధికారులతో మాట్లాడి వారంలో చెల్లిస్తామని గడువు కోరారు. ఆ తర్వాత ఓ 500 మందికి ఇన్సూరెన్స్ సొమ్ము అందించింది. దీంతో రైతులు పండగ చేసుకుని కలెక్టర్‌కు సన్మానం కూడా చేశారు. కానీ, ఆ తర్వాత మిగిలిన రైతులకు సొమ్ము పడటం లేదు. దీంతో రైతులలో ఆందోళన నెలకొంది. బాపులపాడు మండలంలో 1,926 హెక్టార్లకు సంబంధించి రైతులు ఫసల్‌బీమా యోజన సొమ్ము చెల్లించారు. ఎకరానికి రూ.196 చొప్పున మొత్తం రూ.9.49 లక్షల సొమ్మును ప్రీమియంగా చెల్లించారు. బీమా సొమ్ము ఇచ్చే విషయంలో మాత్రం లాంబార్డ్ సంస్థ నిర్వాహకులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది కృష్ణా జిల్లా వ్యాప్తంగా 4500 కోట్ల పంట రుణాల లక్ష్యాన్ని నిర్దేశించుకోవటం జరిగింది. ఇప్పటివరకు రూ.2300 కోట్ల వరకు రుణాలు ఇచ్చారు. అన్నింటికీ ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించటం జరిగింది.

**పంట నష్టపోతే బీమా**

సొమ్ము చెల్లించకపోతే ఆ డబ్బులు ఇన్సూరెన్స్ కంపెనీ చేతిలోకి వెళతాయి. రబీలో రైతు పంట వేసి నష్టపోతే తిరిగి ఖరీఫ్ సీజన్‌కు అతను పంట వేయటానికి వీలుగా బీమా సొమ్మును అంద చేయాల్సి ఉంటుంది. దీనికి భిన్నంగా ఇన్సూరెన్స్ కంపెనీలు మళ్ళీ రబీ వస్తున్నా.. కూడా బీమా సొమ్మును అందచేయటం లేదు. చైతన్యం ఉన్న రైతులు పోరుబాట పట్టినా.. పూర్తిస్థాయిలో బీమా సొమ్మును సాధించలేకపోయారు. సాధారణ రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలి. రైతులకు మేలు చేయటం కోసం 5.1 శాతం ప్రీమియం సొమ్మును కడుతోంది. కానీ ఆ సొమ్మును ఇన్సూరెన్స్ కంపెనీలు దిగమింగుతున్నాయి. రైతులకు బీమా సొమ్ము అందటం లేదు. అందుకని తక్షణం వీటిపై పర్యవేక్షణకు ఉన్నత స్థాయిలో కమిటీని నియమించాల్సిన అవసరం ఉంది. పంట నష్టపోతే తదుపరి పంటకు బీమా సొమ్మును అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

---

మార్కెట్‌లోకి ...

## నన్నారి, త్రిఫల షర్బత్‌లు

● జీసీసీ నేతృత్వంలో సరికొత్త ఉత్పాదనలు
● మంత్రి ఆనంద్‌బాబుచే ప్రారంభం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నన్నారి, త్రిఫల హెల్త్ డ్రింక్స్‌ను శనివారం నగరం కేంద్రంగా గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మార్కెట్‌లోకి ప్రవేశపెడుతోంది. గిరిజనుల అటవీ ఉత్పత్తులకు వ్యవసాయ పంటలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడం ద్వారా గిరిజనులకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు గిరిజన సహకార సంస్థ నాణ్యమైన, సహజమైన ఉత్పత్తులను గిరిజన్ బ్రాండ్‌తో మార్కెట్‌లోకి తీసుకురావడం జరుగుతోంది. శనివారం విజయవాడలోని మురళీ ఫార్చున్ హోటల్‌లో నన్నారి షర్బత్ టెట్రాప్యాక్, త్రిఫలా షర్బత్‌లను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు చేతుల మీదుగా మార్కెట్‌లోకి విడుదల చేయడం జరుగుతోంది. మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న సందర్భంలోనే ఈ ఉత్పత్తులకు విశేషమైన మార్కెటింగ్ ఆర్డర్లు రావడం జరుగుతున్నట్లు జీసీసీ చెబుతోంది. సహజమైన ప్రకృతి ఒడిలో పెరిగే ఉత్పత్తులకు దేశ, విదేశాలలో మంచి డిమాండ్ ఉంటోంది. ఇప్పటికే అరకు కాఫీ తనదైన ముద్రను వేయడం గమనార్హం.

## 'నిక్'కు స్థలం కేటాయించండి: సీఎం

అమరావతి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో రోడ్లు భవనాల శాఖ నిర్మిస్తున్న భవనంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) కార్యాలయానికి స్థలం కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో సీఎంతో భేటీ అయిన ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ నీతా వర్మ, ఆయన తోపాటు ల్యాండ్ రెవెన్యూ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఐటీ, ఈ-ప్రగతి కార్యక్రమాల్లో మిగిలిన రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్‌గా ఉన్న దృష్ట్యా కార్యబృందాలను అందించాలని నీతాను సీఎం కోరారు.

## పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం 16న

**డీజీపీ సాంబశివరావు**

మంగళగిరి టౌన్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఏపీఎస్పీ ఆరో పటాలం ఆవరణలో నూతనంగా నిర్మితమైన ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను ఈనెల 16న ప్రారంభించనున్నట్టు డీజీపీ నండూరి సాంబశివరావు ప్రకటించారు. హెడ్‌క్వార్టర్స్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పోలీసు కార్యాలయాన్ని డీజీపీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16న సీఎం చంద్రబాబునాయుడు పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అతి తక్కువ కాలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంగళగిరిలో డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను నిర్మించినట్టు పేర్కొన్నారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లకు రూ.1.25 కోట్ల అంచనా

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఇంద్రకీలాద్రిపై దుర్గ గుడిలో సెప్టెంబర్ మూడోవారం నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాల ఏర్పాట్లకు రూ.1.25 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారు. సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు దసరా ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఆ పది రోజులు అమ్మవారు విశేష అలంకారాలతో దర్శనమిస్తారు. అమ్మవారిని దర్శించుకోడానికి రోజుకు సుమారు లక్ష మంది భక్తులు తరలివస్తారని అంచనా. మూల నక్షత్రం నాడు సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారు. చివరి మూడురోజులు అంటే దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి రోజుల్లో, తెప్పోత్సవం నాడు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తులకు అమ్మవారి దర్శనం లభించేందుకు ఇబ్బందులు కలగకుండా వివిధ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా సుమారు మూడు కిలోమీటర్ల మేర బారికేడ్లు, చెప్పుల స్టాండులు, క్లోక్‌రూమ్‌లు, కొండపైన, దిగువన వాటర్ ప్రూఫ్ షామియానాల ఏర్పాటు, విద్యుదీకరణ, సీసీ కెమెరాల ఏర్పాటు, వృద్ధులు, దివ్యాంగులు, వీఐపీలకు వాహనాలు, మంచినీటి ప్యాకెట్లు వంటి వాటి కోసం దేవస్థానం ప్రాథమికంగా రూ.1.25 కోట్లతో అంచనాలు సిద్ధం చేసినట్టు సమాచారం. అధికారికంగా సమావేశం నిర్వహించి, అంచనాలను ఆమోదించాల్సి ఉంది.

## కొండపావులూరుకు మహర్దశ

● శాశ్వత ప్రాతిపదికన హెచ్ఆర్డీ సంస్థ ఏర్పాటు ● 135 ఎకరాల భూమిని కేటాయించిన సర్కారు

అమరావతి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా గన్నవరం మండల పరిధిలోని కొండపావులూరుకు మహర్దశ పట్టనుంది. పలు జాతీయ స్థాయి సంస్థలు ఇక్కడే కొలువుదీరనుండటంతో ఈ ప్రాంతం కొత్త కళ సంతరించుకోనుంది. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థతో పాటు మరికొన్ని జాతీయ సంస్థల కార్యాలయాలను ఇక్కడ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఏపీ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్) కూడా తాజాగా ఈ జాబితాలో వచ్చి చేరింది. రాష్ట్ర విభజన అనంతరం ఈ సంస్థ గుంటూరు జిల్లాలోని బాపట్లలో కొనసాగుతోంది. దీని ఏర్పాటుకు సంబంధించి పలు రకాల ప్రతిపాదనలు వచ్చినప్పటికీ చివరికి కొండపావులూరుకు ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వడంతోపాటు 135 ఎకరాల భూమిని కేటాయించింది. నాబార్డ్ నుంచి డిజైన్లతో పాటు అనుమతులు రాగానే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం బాపట్లలో నడుస్తోన్న ఈ సంస్థలో డైరెక్టర్ జనరల్, అడిషనల్ డీజీతోపాటు మరో 20మంది వరకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ సంస్థ ప్రాంతీయ కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కానీ ప్రస్తుతానికి దీన్ని శ్రీకాళహస్తిలో తాత్కాలికంగా నిర్వహించనున్నారు.

## న్యాయవాదుల ప్రపంచకప్ క్రికెట్ టోర్నీకి చంద్రశేఖర్‌రెడ్డి

గుంటూరు (లీగల్): శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 10 నుంచి 20 వరకు జరుగుతున్న 6వ న్యాయవాదుల ప్రపంచకప్ క్రికెట్‌లో పోటీపడనున్న భారత జట్టుకు గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది సీహెచ్ చంద్రశేఖరరెడ్డి వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. చంద్రశేఖరరెడ్డిని శుక్రవారం గుంటూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.హరిహరనాథశర్మ మనంగా సత్కరించారు. తన ఆటతో చంద్రశేఖరరెడ్డి గుంటూరు బార్ అసోసియేషన్ కీర్తి ప్రతిష్ఠలను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపచేయాలని జిల్లా జడ్జి అభిలషించారు. చంద్రశేఖరరెడ్డి (చందు) హిందూ కళాశాల జట్టు సభ్యుడిగా, నాగార్జున యూనివర్సిటీ, జీఆర్‌సీ క్రికెట్ క్లబ్ జట్టు సభ్యునిగా జిల్లాలోని క్రికెట్ ప్రేమికులకు సుపరిచితుడు. 2015లో న్యాయవాదవృత్తిలో ప్రవేశించిన ఆయన రాష్ట్ర న్యాయవాదుల జట్టుకు రెండేళ్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఏడాది రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2015లో గ్వాలియర్, 2016లో గుంటూరు, విజయవాడల్లో నిర్వహించిన జాతీయ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్లతో పాటు గత మార్చిలో బెంగళూరులో జరిగిన సెలక్షన్ ట్రయల్స్‌లో చంద్రశేఖరరెడ్డి చూపిన ప్రతిభ ఆధారంగా అతనిని భారత న్యాయవాదుల జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించినట్లు భారత న్యాయవాదుల క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్.సంతానకృష్ణన్ తెలిపారు. చంద్రశేఖరరెడ్డిని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి షేక్ సుభాని, ఏపీపీలు వేమూరి శ్రీనివాసరావు, యు.మహేశంకర్, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శులు కె.పట్టాభిరాముడు, చిలకలపూడి రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు హబీబుల్లా షేక్ అభినందించారు.

● ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు భేష్
● మందులు ఎక్కువగా అందించాలని పేషెంట్ల కోరిక
● గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలంటున్న వైద్యులు


వైద్య పరీక్ష కోసం వచ్చిన రోగులు

# ఆరోగ్యం... ఆనందం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అద్భుత రీతిలో వైద్య సౌకర్యాలు. అదరహో అనిపించేలా 26 రకాల వైద్య పరీక్షలు. అందుబాటులో అధునాతన లేబొరేటరీ. మునుపెన్నడూ చూడని రీతిలో అందుబాటులోకి వచ్చిన ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు(అర్బన్ హల్త్ సెంటర్లు) పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నాయి.

గతంతో పోలిస్తే వైద్య సౌకర్యాలు, వైద్యులు, చికిత్సలు మెరుగుపడినా.. ఏఎన్ఎమ్‌ల ఫీల్డు వర్కుల లోపం నేటికీ కనిపిస్తూనే ఉంది. బాలింతలు, గర్భవతులకు నేరుగా ఇళ్లకు వెళ్లి మందులు అందించే సౌకర్యం లేకపోవడంతో గర్భవతులు కాసింత ఇబ్బందులకు లోనవుతున్నారు. కానీ గతంలోని అర్బన్ హెల్త్ సెంటర్ల సౌకర్యాలతో పోలుస్తూ ప్రస్తుత సౌకర్యాలకు స్థానికులు ఫిదా అవుతున్నారు. దాదాపు అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### హాస్పిటల్స్‌లో

ఎన్ని ఇబ్బందులున్నా.. తమకు అందించే వైద్యం విషయంలో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే మందుల విషయంలో కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి హాస్పిటల్‌కు వెళితే కనీసం వారానికి సరిపడా మందులను తీసుకోవాలని భావించే పేషెంట్లకు ఇబ్బందికరంగా మారుతోంది. అవసరమైన డ్రగ్స్ నిల్వలు ఉంచలేకపోతున్నామని, మందుల నిల్వ పెరిగితే మరింత ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు భావిస్తున్నారు.

### కావాల్సిన సౌకర్యాలు

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నా.. మరిన్ని పరీక్షల అవసరం ఉందని అక్కడి వైద్యులు భావిస్తున్నారు. టైఫాయిడ్, థైరాయిడ్ పరీక్షలు కూడా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటుచేయాలని, స్థానికులు ఎక్కువగా ఆ పరీక్షలను చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని వైద్యులు చెబుతున్నారు. అలాగే స్కానింగ్ పరీక్షల సౌకర్యాలు కలగజేస్తే బాగుంటుందంటున్నారు. స్కానింగ్ వంటి పరీక్షలు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నా.. దూరాభారం కారణంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ, లివర్ సమస్యలతో బాధపడేవారికి ఈ స్కానింగ్ పరీక్షలు బాగా ఉపయోగపడతాయని వైద్యులు సూచిస్తున్నారు.

### ఆధార్ తప్పనిసరి

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలకు వైద్యం నిమిత్తం వచ్చే ప్రతీ వారు ఆధార్ తప్పనిసరిగా తీసుకురావాలని నిబంధన విధించారు. దీనివల్ల ఒకసారి ఒకచోట వైద్యం చేయించుకున్న వారం తర్వాత రాష్ట్రంలోని ఏ ముఖ్యమంత్రిఆరోగ్య కేంద్రంలో వైద్యం తీసుకున్నా.. ఆ పేషెంట్ వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఉండేందుకు అధికార యంత్రాంగం ఈ ఏర్పాటుచేసింది. దీనిపై స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రూరల్‌లో కూడా ఏర్పాటుచేయాలి

(డా. పృథ్వీరాజ్, వైద్యుడు)



నగరంలో ఇన్ని సౌకర్యాలు ఉన్న హాస్పిటల్స్ చాలా ఉంటాయి. వీటితోపాటు రూరల్ ప్రాంతాల్లో కూడా ఇలాంటి హాస్పిటళ్లు ఏర్పాటుచేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ స్కానింగ్ సౌకర్యాలను కూడా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అన్ని రకాల మందులతోపాటు ఎమ్ఆర్(తట్టు, రుబెల్లా) మందులు కూడా అందుబాటులో ఉంచుతున్నాం.

### సౌకర్యాలు బాగున్నాయి


(పి.కుమారి, కస్తూరిబాయిపేట)



మా అమ్మాయికి జ్వరమొస్తే చూపించడానికి వచ్చాం. ఇంటి దగ్గరి వాళ్లు కూడా ఎక్కువగా ఇక్కడికే వస్తుంటారు. అయితే మందులను కేవలం రెండు రోజులకే ఇస్తున్నారు. కనీసం వారానికయినా ఇస్తే మళ్లీ మళ్లీ రావాల్సిన పని తగ్గుతుంది.

### హాజరు ఉఫ్..

అన్నీ బాగున్న సిబ్బంది నిర్లక్ష్యంతో ఇక్కడ అధికంగా కనిపిస్తోంది. బందరురోడ్డులోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరులో అనేక అవకతవకలు కనిపిస్తున్నాయి. 12.15 గంటలకు ఏఎన్ఎమ్, హెల్పర్ తప్ప ఏ ఒక్కరూ హాస్పిటల్లో అందుబాటులో లేరు. పైగా ఏ రోజు ఎవరు విధుల్లో కొనసాగుతున్నారనే దానిపై స్పష్టత లేదు. హాజరుపట్టీలో నెలవారీ సంతకాలన్నీ ఒకేసారి చేస్తున్నారనే విమర్శలు కూడా ఎదురవుతున్నాయి. దీనిపై ఏ అధికారి నోరుమెదపడంలేదు. దీనికి తోడు జూలైకు సంబంధించి అన్ని రోజుల్లోనూ సంతకాలు చేయలేదు. ఉన్న ఆరుగురు సిబ్బందిలో ఐదుగురు సిబ్బంది సంతకాలు పెట్టకపోవడం గమనార్హం. ఆగస్టు నెల ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇంతవరకు హాజరు విధానాన్ని మొదలుపెట్టలేదు. అయితే సిబ్బంది హాజరు విధానాన్ని ఎలా పరిగణిస్తారు అంటే మాత్రం సిబ్బంది నీళ్ల నములుతున్నారు.


సంతకం పెట్టకుండా వదిలేసిన రిజిస్టర్

# కల్తీ కనిపెట్టేద్దాం...

శ్రావణం మొదలుకావడంతో వరుసగా పండుగలు వస్తున్నాయి. ఇక సందడే సందడి. ప్రతి ఇంట్లో ఏదో ఒక సందర్భంలో పిండి వంటలతో దేవుడికి నైవేద్యం పెడుతుంటారు. మిఠాయిలు చేస్తుంటారు. దీనికోసం నిత్యావసరాలు కొనుగోలు చేస్తుంటారు. ఇవి చేయలేని వారు దుకాణాల్లో కొనుగోలు చేస్తుంటారు. ఇప్పటికే నగరంలో చాలా చోట్ల కల్తీ గుట్టు బయట పడుతోంది. అది ఇది ఏమని అన్నిచోట్ల, అన్నివస్తువుల్లో కల్తీ ఘీంకరిస్తోంది. మరి మనం కోనుగోలు చేసే నిత్యావసరాలు కానీ, పదార్థాల నాణ్యత ఏంటనే అనుమానం రాకమానదు. అవగాహన పెంచుకుంటే కల్తీని కనిపెట్టేయొచ్చు. ఉదయాన్నే దిన చర్య పాలతో ప్రారంభమవుతుంది. తర్వాత పప్పులు, కారం, నూనె, ఇతర నిత్యావసరాలతో పని ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు వంటింట్లో వాడే నిత్యావసరాల్లో కల్తీ కలిస్తే మన ఆరోగ్యం ఏమవుతుంది. అందుకే కల్తీని కనుక్కోవడానికి మీకోసం చిన్న చిట్కాలు. అవేంటో తెలుసుకుందాం. - మధురానగర్



### చిక్కని పాలు.. కానీ



పాలల్లో చాలా మంది చిక్కదనం కోసం పిండి కలుపుతారు. వెన్నశాతం రావడానికి వనస్పతి, యూరియా వంటివి కలుపుతారు. దీంతో పాలు కంటికి ఇంపుగా తెల్లగా చిక్కగా కనబడతాయి.

**గుర్తించడం ఎలా...**
ముంజేతిని పిడికిలి బిగించి వాలుగా పెట్టి వాలు మీద చెంచాడు పాలు పోయండి. తెల్లటి మచ్చతో కిందకు జారితే పరవాలేదు. అదే మచ్చలేకుండా జారితే నీళ్లు కలిపినట్లే. పాలకు టింక్చర్ అయోడిన్ చుక్కలు కలిపితే నీలిరంగులోకి మారితే పిండికలిపినట్లే. పరీక్షనాళికలో 3 మి.లీ. పాలు తీసుకుని అందులో 10 చుక్కల హైడ్రోక్లోరిక్ యాసిడ్, ఒక స్పూన్ పంచదార వేసి బాగా కలపాలి. ఐదు నిమిషాల తర్వాత నాళికలో పాలు ఎర్ర వర్ణంలోకి మారితే అందులో వనస్పతి కలిపినట్లే.

### ● వెన్న, నెయ్యి



వెన్న, నెయ్యిలో వనస్పతిని కానీ, ఉడకపెట్టిన బంగాళా దుంపల గుజ్జును కలుపుతారు.

**ఇలా గుర్తించవచ్చు**
పరీక్ష నాళికలో ఒక టేబుల్ స్పూన్ వెన్న/నెయ్యి తీసుకోండి. దానికి 10చుక్కలు హైడ్రోక్లోరిక్ యాసిడ్ వేసి బాగా కలపండి ఎర్ర రంగులోకి మారితే కల్తీ అయినట్లే.

### ● తేనె



తేనెలో పంచదార పాకంగానీ, బెల్లం పాకంగానీ కలుపుతారు

**చక్కగా వెలిగితే..**
స్వచ్ఛమైన తేనెలో దూదిని ముంచి వత్తిని చేసి వెలిగిస్తే అది చక్కగా వెలుగుతుంది. అదే పాకం కలిపిన తేనే అయితే అందులో నీరు ఉంటుంది కాబట్టి చిట పట శబ్దంతో వత్తి వెలుగుతుంది.

### ● వంటనూనెలు/ కొబ్బరి నూనె

వంట్లో వాడే నూనెలు పసుపు వర్ణంలో కనిపించడానికి, కొబ్బరినూనె స్వచ్ఛంగా కనిపించడాకి నిషేధిత రంగులు కలుపుతారు.

**ఇలా కనిపెడదాం**
వంటనూనె/ కొబ్బరి నూనెను పరీక్ష నాళికలో 5 మి.లీ. తీసుకుని దానికి 5 మిల్లీలీటర్ల గాఢ హైడ్రోక్లోరిక్ అమ్లం వేసి బాగా కలపాలి. కాసేపటికి నూనెలో రంగు విడిపోయి పైకి తేలుతుంది.



### ● టీ పొడి



టీ పొడిలో రంపపు పొట్టు, వాడేసిన టీ పోడి

**ఎర్ర, ఆరంజ్ రంగు వస్తే కల్తీనే**
టీపోడిలో వాడేసిన టీ పొడిని కోల్‌తార్ అనే రంగులో ముంచి ఎండపెట్టి కలుపుతారు. అలాగే చెక్కరంపం పొట్టును ఇలాగే కలుపుతారు. తడిని పీల్చే తెల్లని పేపరును తీసుకుని దానిపై టీపోడి వేసి నీళ్లు చల్లితే ఆ కాగితానికి రంగు అంటుతుంది. లేకపోతే సాసర్‌లో కాస్తంత టీపోడి వేసి నిమ్మరసం చుక్కలు వేస్తే ఎర్ర, ఆరెంజ్ రంగు వస్తే కోల్‌తార్ రంగు కలిపినట్లే. లేత పసుపు, ఆకుపచ్చ రంగు వస్తే అది స్వచ్ఛమైన టీ పోడి అని అర్థం.



### ● పప్పులు వగైరా

కంది పప్పులో కేసరి పప్పును కలుపుతారు. రంగుకోసం మెటానికల్ ఎల్లోను కలుపుతారు.

**పరిమాణంలో తేడా ఉంటే.**
కాస్తంత కందిపప్పును తీసుకుని వేడి చేయండి. దానికి కొద్ది చుక్కలు హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలపండి. గులాబీ లేకపోతే వంకాయ రంగులోకి మారితే అందులో మెటానికల్ ఎల్లోను కలిపినట్లే. పప్పులను పేపరుపై వేసి పరిమాణాన్ని పరిశీలించండి. తేడా ఉంటే కేసరి పప్పును కలిపినట్లే.

### ● ఉప్పు




కళ్లుప్పు లేదా సాల్ట్ తెల్లగా కనిపించడానికి చాక్ పీస్ పొడి కలుపుతారు.

**నీళ్లు తెల్లగా మారితే.**
స్పూను ఉప్పును తీసుకుని గ్లాస్ నీళ్లలో బాగా కలపండి. కాసేపటికి చాక్ పీస్ పొడి నీళ్లను తెల్లగా మార్చుతుంది. దానిలో కరగని పదార్థం ఉంటే అది గ్లాసుకిందకు చేరుతుంది.

### ● కారం



కారంలో ఇటుకపోడి, సాల్ట్, టాల్కం పౌడర్ కలుపుతారు.

**గుర్తించేది ఇలా.**
స్పూన్ కారాన్ని గ్లాస్ నీళ్లలో వేయండి. ఇటుకపొడి ఉంటే అది నీళ్ల అడుగుకు చేరుతుంది. నీళ్ల అడుగున చేరిన దానిని వేలితో పట్టుకుంటే గరుకుగా ఉంటుంది. మెత్తగా ఉంటే సోపు లేదా టాల్కం పౌడర్ ఉన్నట్లే.

### ● పసుపు



పసుపులో మెటానికల్ ఎల్లో రంగును కలిపిన బియ్యం పిండిని కలుపుతారు

**గులాబి రంగు మాయమైతే.. కల్తీనే**
టీ స్పూను పసుపును పరీక్ష నాళికలోకి తీసుకుని దానికి కొద్దిగా గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం కలపాలి. గులాబీ రంగులోకి మారుతుంది. కాస్త నీరు కలపగానే గులాబీ రంగు మాయం అవుతుంది అంటే దీనిలో మెటానిక్ ఎల్లో రంగు కలిపినట్లే. టేబుల్ స్పూన్ పసుపును నీళ్లలో వేసి బాగా కలిపి నీరు తేరుకునే వరకు ఆగాలి. కాసేపటికి నీటి అడుగున కరగకుండా చేరుకున్న పదార్థాన్ని వేలితో పట్టుకుంటే మెత్తగా ఉంటే అందులో బియ్యం పిండి ఉన్నట్లే.



### ● కూరగాయలు/ ఆకుకూరలు



కూరగాయలు అంటే చిక్కులు, బీర, పొట్లకాయ, పచ్చి మిర్చి వంటి ఆకుపచ్చని కూరగాయలు, ఆకు కూరలు పచ్చగా నిగనిగలాడుతూ కనిపించడానికి మాలాఛైట్ గ్రీన్ అనే రసాయన పదార్థాం కలిసిన ద్రావణంలో ముంచి తీస్తారు.

**గుర్తించడం ఎలా..**
లిక్విడ్ పారాఫిన్‌తో తడిపిన వస్త్రంతో అనుమానం ఉన్న కూరగాయలను గట్టిగా రుద్దాలి. ఆ వస్త్రం ఆకుపచ్చ రంగులోకి మారితే దానిలో మలాఛైట్ గ్రీన్ ఉన్నట్లే.

### మిఠాయిల తయారీలో



ఇక మిఠాయిల తయారీలో కల్తీ జరుగుతోంది. కొన్ని రకాల మిఠాయిలపై వేసే వెండి పొర, చల్లే కుంకుమ పువ్వు కూడా కల్తీనే. ఎలాగంటే కుంకుమ పువ్వు స్థానంలో మొక్కజొన్న పొత్తుపై ఉండే తీగలను సేకరించి ఎండ పెట్టి వాటికి రంగు వేస్తారు. వీటిని మిఠాయిలపై చల్లుతారు.

**పొర కరిగినా, రంగు మారినా..**
స్వీట్లపై వేసే వెండి పొరను తీసుకుని చిన్న గిన్నెలో హైడ్రోక్లోరికామ్లం వేసి అందులో వేయాలి. పొర దానిలో కరిగితే అది అల్యూమినియం పొరని అర్థం. మిఠాయిలపై ఉన్న కుంకుమ పువ్వు రేకులను తీసుకుని నీళ్లలో వేసి కొంతసేపటి తర్వాత చూస్తే రంగుమారుతుంది. అంటే అది కల్తీనే. అసలైన కుంకుమ పువ్వు వేస్తే నీరు రంగుమారదు



### బొల్డంత కల్తీ

ఇంకా మిరియాల్లో బొప్పాయి గింజలు, మినపగుళ్లలో తెల్ల జొన్నలు, గసగసాల్లో బొంబాయి రవ్వ, అల్లం వెల్లుల్లి పేస్టులో కుళ్లిన బంగాళాదుంప పేస్టు, మటన్‌లో పందిమాసం, బ్రాయిలర్ కోడి మాంసంలో ఫారం కోడి మాంసం, ఐస్‌క్రీంలో డిటర్జెంట్ పౌడర్ ఇలా ఎక్కడ చూసినా ఏది చూసినా కల్తీనే.

● కల్తీ పదార్థాలు తింటే ముందుగా సమస్య పొట్టకే. రసాయనాలు, రంగుల వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుంది. తరువాత లివర్, జీర్ణాశయం, పేగు క్యాన్సర్ వస్తుంది. కొన్ని సార్లు చర్మ వ్యాధులు వస్తాయి. చిన్నపిల్లల్లో వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది.




## GOLD FINANCE



☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్: 81421 30517
AJB-385927

☞ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392165

## REAL ESTATE



## PLOT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 95051 83218
AJB-391

☞ శ్రావణమాసం ఆఫర్ : 10 గ్రా.గోల్డ్ ఫ్రీ, బందరురోడ్డు పామర్రుకు దగ్గర ఉరుటూరులో ఇళ్ళకు దగ్గర ఇల్లు కట్టు కొనుటకు ప్లాట్స్. మంటాడ రోడ్ ఫేస్‌లో CRDA ప్లాట్స్ సెల్ : 88018 03689
AJB-385929

☞ మచిలీపట్నం, గొడుగుపేట, పసుమర్తివారి వీధిలో 480 గం. తూర్పు ఫేస్, స్థలం అమ్మకం. సంప్రదించండి. సెల్ : 92478 42146
AJB-392227

☞ డ్యూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్శిటీలకు అతి చేరువలో, సీడ్ యాక్సెస్ రోడ్‌కి ఆనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర : 77949 91455
AJB-1713

## FLAT FOR SALE

☞ VJA కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురు, వంతెన దగ్గరలో 2BHK ఫ్లాట్ 1050 Sft (New) అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్ (డైరెక్ట్) సంప్ర॥ సెల్: 90308 61967, 0866-2586104
AJB-392164

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో 2B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కార్ పార్కింగ్, బ్యాంక్ లోన్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 96403 08635
AJB-282

## జ్యోతిష్యాలయం



☞ శ్రీసాయి జ్యోతిష్యాలయం. జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదిటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. సెల్: 70939 40441
AJB-392228

## కావలెను



☞ గురునానక్ కాలనీరోడ్డులోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీతోపాటు ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో వ్యక్తిగత అనుభవం కలిగి లెటర్ కరస్పాండెన్స్, మెయిల్స్ చూసి రిప్లై ఇవ్వడం. మరియు ఆఫీసుకు సంబంధించిన పనులు చేయుటలో మంచి ప్రవర్తన కలిగిన 25-30 సం॥ గల స్త్రీ అర్హులుగా కావలెను. హిందీ, ఇంగ్లీష్ భాషలు వచ్చిన వారికి ప్రాధాన్యత. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సెల్: 98660 33354
AJB-385899

☞ వారాహి స్టీల్స్, ఐరన్‌యార్డు, భవానీపురంలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Male 40సం.,లోపు ఉన్నవారు కావలెను. ఆఫీసులో ఉండి మార్కెటింగ్ ఫోన్‌కాల్స్ చేయుటకు(F) కావలెను. సంప్ర : స్టీల్ ప్యాలెస్, సామారంగంచౌక్, విజయవాడ-1 లో ది.6/8/2017న ఉ.10.గం. సా.6.గం. లోపు హాజరు కాగలరు. 92472 30343
AJB-73

☞ Wanted Marketing Person for Tata Steel in Konakalla Steel Enterprises. Contact : 95422 31231
AJB-433

## EDUCATION



☞ Distance, Regular & One Sitting for 10th & Inter (NIOS, APOSS), ITI, Degree, PG, Polytechnic, Diploma. B.Tech, M.Tech, MBA, MCA. ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు. 88850 70701, 97042 58499
AJB-392229

★ Inter / Degree One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603
AJN-75

## TO-LET



☞ గొల్లపూడి NH-9 దగ్గరలో వేణుగోపాలస్వామి గుడి ప్రక్కన న్యూ కన్‌స్ట్రక్షన్ 2BHK (2) 1BHK (1) అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర॥ సెల్: 89780 50431, 94400 86291
AJB-398502

☞ పోరంకి బందర్‌రోడ్ బాలాజీ సినిమా థియేటర్ వెనుక 2BHK "గోపానంద" అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం. 509 అద్దెకు కలదు. సెల్: 90143 19721, 94905 24650
AJB-375894

## TO-LET / COMMERCIAL

☞ హనుమాన్‌పేట, గాంధీనగర్, NE కార్నర్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు, షాపులకు & గవర్నర్‌పేట గ్రౌండ్‌ఫ్లోర్ ఫుల్లీ ఫర్నిష్డ్ ఈస్ట్‌ఫేస్ అద్దెకు సెల్: 98662 00491, 95151 14704
AJB-97

## HOUSE FOR SALE

☞ విజయవాడ, 1 టౌన్, బ్రాహ్మణవీధిలో, అయ్యప్ప అపార్ట్‌మెంట్స్ వద్ద, ముత్యాలమ్మగుడి దగ్గర 93 గజాల గ్రౌండ్, 1st, 2nd ఫ్లోర్‌లలో పోష్‌గా గల ఇల్లు అమ్మబడును. సెల్ : 92905 79009, 99660 22300
AJB-385925

## వాస్తు

☞ RK వాస్తు విద్వాన్, వాస్తులో మంచి అనుభవం మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : 89905 74488
AJB-392230

## LOANS

★ DHILLON HERE PURCHASE PVT.LTD.నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ చెక్ చేసిన / సిబిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600
AJH-278

**పాఠకులకు సూచన:**
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్



# 279 జీవోను రద్దు చేయాలి


నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు

వన్‌టౌన్ : టీడీపీ ప్రభుత్వం సొంత పార్టీ కాంట్రాక్టర్లకు టెండర్లు ఇచ్చేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులను తొలగించటానికి 279 జీవోను తీసుకొచ్చిందని విజయవాడ నగర పాలక సంస్థ కార్మికుల సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎం.డేవిడ్, జె.జేమ్స్ అన్నారు. శనివారం సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో 279 జీవోను రద్దుచేసి, జీవో 151 ప్రకారం కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని కార్పొరేషన్ కార్యాలయంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఎం.డేవిడ్, జె.జేమ్స్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘ జేఏసీ నాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు పరచకుండా, దొడ్డిదారిన పలు మున్సిపల్ కార్పొరేషన్లు పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో టెండర్లు పిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం 279 జీవోను రద్దు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు ఎస్.జ్యోతిబసు, జె.రమేష్‌బాబు, పి.తిరుపతమ్మ, పి.ప్రభుకుమార్, ఎం.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే ఉపేక్షించం

**జాయింట్ సీపీ రమణకుమార్**

**గుణదల:** మహిళలు స్వేచ్ఛాజీవితం సాగించాలనే ఆలోచనతోనే నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసినట్లు నగర జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణ కుమార్ తెలిపారు. ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్ ఇచ్చే కార్యక్రమం బెంజిసర్కిల్‌లోని వాసవ్య మహిళా మండలిలో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన యువతీ,యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేశాక ఇప్పటి వరకు 714మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. జూలై 25వతేదీ వరకు 606మంది ఈవ్‌టీజర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. జూలై 26నుంచి నేటి వరకు మరో 108 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. పట్టుబడ్డ ఈవ్‌టీజర్లకు వాసవ్య మహిళామండలిలో చెన్నుపాటి విద్య ఆధ్వర్యంలో మహిళా మండలి, మహిళా మిత్ర సభ్యులతో కౌన్సెలింగ్ ఇప్పించారు. స్త్రీ ఔన్నత్యం, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ గజరావు భూపాల్, ఏసీపీ నాయుడు, సత్యానందం,కీర్తి,చెన్నుపాటి విద్య తదితరులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ):** రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఈ నెల పదిన నిమ్మకూరులో పర్యటించనున్న నేపథ్యంలో గ్రామంలో చేపట్టిన రహదారుల విస్తరణ, పల్లె వనం, ఫైబర్ కనెక్టివిటీ, వాటర్‌ట్యాంక్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో దత్తత గ్రామాల అభివృద్ధిపై శుక్రవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు నూరుశాతం ఇళ్ళు, రేషన్‌కార్డుల పంపిణీ పూర్తికావాలన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్నారు. శ్మశానాల అభివృద్ధి ఆట స్థలాల మెరక పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బ్లేడ్ బ్యాచ్‌కు జగన్‌కు తేడాలేదు

**హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య**




(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
బెజవాడ బ్లేడ్ బ్యాచ్‌కు జగన్‌కు పెద్ద తేడా ఏమీ లేదని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్లరామయ్య విమర్శించారు. విజయవాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభలో సీఎంపై చేసిన వ్యాఖ్యలను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 11 కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్‌పై ఎందుకు నిఘా పెట్టకూడదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఉండగా, తాను రాజకీయాల్లో మనలేననే భయంతో జగన్ ఆందోళన చెందుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్‌కు స్పందించాలని బొట్టు పెట్టి పిలవాలా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడానికే జగన్ పూనుకున్నాడని, రాజకీయంగా జగన్ కంటే పవన్ నయమని వర్ల రామయ్య తెలిపారు. పవన్ ప్రజా సమస్యలపై పోరాడుతుండగా, జగన్ తన స్వార్థ ప్రయోజనాల కోసం పోరాడుతున్నారని విమర్శించారు. అసాంఘిక శక్తిలా మాట్లాడుతున్న జగన్ తన భాషను మార్చుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# బస్సు ఢీకొని మహిళ మృతి


రజనీ కుమారి

**బస్‌స్టేషన్ (వన్‌టౌన్) :** బస్‌స్టేషన్ ఆవరణలో బస్సు ఢీకొని సీతారామపురానికి చెందిన మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనా స్థలం వద్దకు వెళ్లి పరిశీలించి ప్రయాణికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన వివరాల ప్రకారం సీతారామపురం స్వాతి ప్రెస్ సమీపంలో బి.రాజేంద్రప్రసాద్ భార్య రజనీకుమారి (48) కుమారుడితో నివాసం ఉంటున్నారు. రాజేంద్రప్రసాద్ బీసెంట్ రోడ్డులో వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నాడు. రజనీకుమారి కృష్ణలంకలోని కాళికామాత గుడికి వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. పిఎన్‌బిఎస్ ఆవరణలో 27, 28 ప్లాట్ ఫారాల వద్ద ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొని తలపై ఎక్కింది. ఈ సంఘటనలో రజనీకుమారి అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రయాణికులు బస్‌స్టేషన్ అధికారులకు కృష్ణలంక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలం వద్దకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరిచారు.

## దారి కనుక్కోండి



### సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

### టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall







'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే.. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

# ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు. దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహీకున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

## సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



## మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

## రంగులు వేయండి



## నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

## చెప్పగలరా?

కూడులో ఉన్నా
కాని గూడులో
లేను

తుదిలో ఉన్నా
కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా
కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ..................
2. ధుమరం ▸ ..................
3. చాతిమం ▸ ..................

## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ..................
2. FODO ▸ ..................
3. RPEO ▸ ..................

## బొమ్మ గీయండి




## మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.


## ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

## జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

## చుక్కలు కలపండి





చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

## ధరల పట్టిక ఏర్పాటు చేయండి

### కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

**విజయవాడ:** జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ సజావుగా జరిగేందుకు చౌకధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని లబ్బీపేట, బాడవపేట రేషన్ షాపులను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకధరల దుకాణాలల్లో నిత్యావసర వస్తువుల ధరల పట్టిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. రేషన్ పంపిణీకి సంబధించి ధరలు,తూకం,నిర్వాహకుల పనితీరు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులకు 2269 చౌకధరల దుకాణాల నుంచి 16 లక్షల టన్నుల బియ్యం, మినపప్పు, కందిపప్పు, పచ్చిశనగపప్పు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం నగరంలోని బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్‌లోని మీ సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి పనితీరును వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు.

## 7న పిచ్చయ్య స్మారకోపన్యాసం




స్మారకోపన్యాసం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ:** చుక్కపల్లి పిచ్చయ్య 89వ జయంతి సందర్భంగా ఈ నెల 7వ తేదీన పిచ్చయ్య 5వ స్మారకోపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాపులర్ షూ మార్టు మేనేజింగ్ పార్టనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ సునీతా నరైన్ ఉపన్యాసకర్తగా హాజరుకానున్నట్లు తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ వి. రామచంద్రయ్య సభకు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. డాక్టర్ సునీతా నరైన్‌కు శ్రీ చుక్కపల్లి పిచ్చయ్య ఫౌండేషన్ అవార్డుతో పాటు రెండు లక్షల నగదు బహుమానాన్ని అందచేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సారథి సినిమాను బ్యాన్ చేయాలి

**గాంధీనగర్:** విజయవాడ నగరాన్ని రౌడీ నగరంగా చిత్రీకరిస్తూ నిర్మిస్తున్న సారథి అనే సినిమాను బ్యాన్ చేయాలని విజయవాడ ప్రాంత హక్కుల సంరక్షణ కమిటీ నాయకులు పరిశపోగు రాజేష్, తంగిరాల కృపాకర్ డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వాకె ప్రశాంతంగా వున్న నగరంలో ఇటువంటి సినిమాలు విద్వేషాలను రెచ్చగొడతాయన్నారు. కులాలు మతాలకు సంబంధించిన అంశాలు కూడా వున్నాయని, ఈ సినిమాను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

## పుష్కర నిధులు విడుదల చేయండి

### కన్నబాబును కోరిన మేయర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కార్పొరేషన్‌కు రావాల్సిన రూ.73.22 కోట్ల పుష్కర నిధులు వెంటనే విడుదల చేయాల్సిందిగా డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కె.కన్నబాబును మేయర్ కోనేరు శ్రీధర్ కోరారు. శుక్రవారం కన్నబాబును ఆయన కార్యాలయంలో కలిసిన మేయర్ పలు అంశాలపై ఆయనతో చర్చించారు. 2016 పుష్కరాల సందర్భంగా భవానీపురం కరకట్ట, కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఏరియా, పద్మావతి, విశ్వేశ్వర ఘాట్స్, దుర్గా ఘాట్ తదితర ప్రాంతాల్లో తొలగించిన ఇళ్లకు సంబంధించి రీ ఎంబర్సుమెంట్ ఆఫ్ బెనిఫిషరీ కంట్రిబ్యూషన్‌ను వెంటనే విడుదల చేయాలని మేయర్ కోరారు. అలాగే 010 పద్దు కింద వీఎంసీ సిబ్బంది జీతాలను ట్రెజరీ ద్వారా చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు 28వ డివిజన్ కార్పొరేటరు యేదుపాటి రామయ్య కూడా ఉన్నారు.

# ఉల్లి గల్లంతు

- రైతు బజార్లలో కానరాని వైనం
- మార్కెటింగ్ శాఖ నిర్ణయంతో అసలుకే ఎసరు
- తక్కువ ధరకు ఇవ్వాలన్న ఆదేశంతో కష్టాలు

(విజయవాడ)

రోజురోజుకు పెరుగుతున్న ధరలతో రైతు బజార్లలో ఉల్లి కనిపించని పరిస్థితి ఏర్పడింది. మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన రూ.18 ధరకు అమ్మలేక జిల్లా వ్యాప్తంగా రైతుబజార్లలో ఉల్లి దుకాణాలు మూతపడ్డాయి. నిన్నటి వరకు రూ.100 అమ్మిన టమోటాతో బెంబేలెత్తిన వినియోగదారులు ఆ ధర దిగి వచ్చి రూ.30 చేరుకుంది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో టమోట పంట అందుబాటులోకి రావడంతో 15 నుంచి 20 రోజుల్లోపే ఈ ధర దిగివచ్చింది. టమోట ధర తగ్గిందని ఊపిరి పీల్చుకున్న వినియోగదారులకు ఉల్లి ధర రూ.30కి చేరుకోవడంతో ఘాటుకు కన్నీరు తెప్పిస్తుంది. గత ఏడు రోజులుగా ఉల్లిధర రోజుకో రెండు రూపాయల చొప్పున పెరగడంతో రూ.10-రూ.12 ఉన్న ధర రూ.25- రూ.30 చేరుకుంది. రైతు బజార్లలో ఉల్లి అమ్మలేక వ్యాపారాలు పూర్తిగా నిల్ అయ్యాయి. వారం రోజుల క్రితం కేజి ఉల్లిపాయలు పది నుంచి రూ.12 ధర పలికాయి. ప్రస్తుతం బయట మార్కెట్లో రూ.28 నుంచి రూ.30 వరకు అమ్ముతున్నారు. బయట మార్కెట్ కంటే రైతు బజార్లలో తక్కువ ధరకు సరుకును అందించాల్సి ఉంది. వారం రోజులుగా రూ.12 నుంచి రూ.18 వరకు విక్రయించాల్సిందిగా ధరలను సవరిస్తూ మార్కెటింగ్ బోర్డు ధర నిర్ణయించింది. రైతు బజార్లలోని వ్యాపారులు హోల్ సేల్ వ్యాపారుల నుంచి ఉల్లిని కొనుగోలు చే యాల్సి ఉంటుంది. హోల్‌సేల్ వ్యాపారుల దగ్గర మార్కెటింగ్ శాఖ బోర్డు నిర్ణయించిన ధరకు దరిదాపుల్లో కూడా విక్రయించటం లేదు. అలాంటపుడు రైతు బజారు వ్యాపారులు అధిక ధరకు కొని.. నిర్ధేశించిన రూ.18 అమ్మితే లాభం రాకపోగా కేజీకి నాలుగు రూపాయల వరకు నష్టం వాటిల్లుతోంది. దీంతో ఉల్లిపాయల అమ్మకాలు రైతు బజార్లలో నిలిచిపోయాయి. పాత నిల్వలు ఉన్న షాపులలో బయట రూ.30 ఉన్నా అత్యాశకు పోకుండా గురువారం వరకు రూ.18కే విక్రయించారు.

స్వరాజ్యమైదానం, పటమట, కేదారేశ్వరపేట, భవానీపురం, సింగ్‌నగర్ రైతు బజార్లతో పాటు జిల్లాలోని రైతు బజార్లలోనూ ఉల్లిపాయలు లేవు. దీంతో వినియోగదారులు బయట మార్కెట్లో రూ.30 కొనుగోలు చేయక తప్పటం లేదు. నగరంలోని రైతుబజార్లకు ప్రతి రోజు 30 టన్నుల వరకు ఉల్లిపాయలు వస్తాయి. గత వారం రోజుల నుంచి పెరిగిన ధరల దృష్ట్యా 30 టన్నులు కాస్తా ఏడు టన్నులకు పడిపోయింది. అవి కూడా డ్యామేజీ, సన్నాలు వస్తున్నాయి. విజయవాడ గుంటూరు నగరాల సమీపంలో పండే ప్రాంతాల్లో ఈ ఏడాది దిగుబడి గతంకంటే తగ్గుతోందని రైతులు చెబుతున్నారు. ఉండవల్లి ఉల్లి పంట డిసెంబర్ నుంచి అందిస్తుందని ఈ పంట కూడా మూడు నెలల పాటే దిగుబడిని అందిస్తోంది. మిగిలిన 9 నెలలు ఇతర ప్రాంతాలపైనే ఆధారపడాల్సి ఉంది. కర్నూలు జిల్లా నుంచి వచ్చే పంట సెప్టెంబర్ నెలకు అందుబాటులోకి రానుంది. ఈ పంట అందుబాటులోకి వస్తే ఉల్లి ధర తిరిగి యధాతథంగా తక్కువ ధరకే పలుకుతోందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు.

### ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి దిగుమతి...

ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి ఉల్లిపాయలను మన మార్కెట్ దిగుమతి చేసుకుంటుంది. లాసూర్, నాసిక్, అహ్మద్‌నగర్ వైజాకూర్ ప్రాంతాల నుంచి ఉల్లిదిగుమతి అవుతోంది. ట్రాన్స్‌పోర్ట్ తో కలిపి కేజీ రూ.22 నుంచి రూ.25 వరకు (మూడు గ్రేడ్లుగా) హోల్‌సేల్ వ్యాపారులు కొనుగోలు చేయగా బయట మార్కెట్లో రూ.28 నుంచి రూ.30 వరకు అమ్ముతున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలోని ఉల్లిపండే ప్రాంతాల్లో సీజన్ పూర్తి కావటంతో దిగుబడి కొరత నెలకొంది. మొన్నటి వరకు అక్కడ ఆరు రూపాయల నుంచి తొమ్మిది రూపాయలకే అమ్మిన రైతులు చివరి పంటనైనా అధిక ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో ధర పెరిగిందనిహోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. రోజుకు గొల్లపూడి మార్కెట్ నుంచి 10 లోడ్లు (170 టన్నులు) ఉల్లిపాయలు వచ్చేవి. ప్రస్తుతం ఐదు లోడ్లతో వ్యాపారులు సరిపెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ధరను దాటి ఉల్లి మరో ఐదు రూపాయలపైగా రూ.35 -రూ.40 వరకు పెరిగే అవకాశం ఉండవచ్చునని అంచనా.

### ఈ అధిక ధర నెల మాత్రమే



ఇంత అర్ధాంతరంగా పెరిగిన ఉల్లి ధర నిలువదు. నేను ఈ రంగంలో 20 ఏళ్ల నుంచి ఉంటున్నా. ఇది మహారాష్ట్రలో మధ్యవర్తులు చేసే హడావుడి. ఒక్క నెలలో కర్నూలు పంట మనకి అందుబాటులోకి వస్తుంది. తెలుగు ప్రాంతాలకు ఉధృతంగా సరఫరా చేయగలిగిన దిగుబడి అందిస్తుంది. ఈ నెలలో రూ.35 వరకు పెరిగినా సెప్టెంబర్ మొదటి వారానికి రూ.10కే దిగి వస్తుంది. మరో మూడు నెలలకు ఉండవల్లి పంటకూడా చేతికొస్తుంది. దీంతో మనకు తక్కువ ధరకే ఉల్లి దొరుకుతుంది.

**-ఎ.రామిరెడ్డి (హోల్‌సేల్ వ్యాపారి, గొల్లపూడి)**

### రైతుబజార్లలో రూ.20కే అందిస్తాం



ప్రతియేటా ఈ సీజన్‌లో ఉల్లి ధర పెరగటం సహజం. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మార్కెట్లో ఉల్లిధర తక్కువనే చెప్పాలి. రూ.40 నుంచి రూ.60అమ్మిన సమయాలలో మార్కెటింగ్ శాఖ సబ్సిడి అందిస్తూ పౌరసరఫరాల శాఖ ద్వారా రైతుబజార్లలో తక్కువ ధరకే అందించాం. ప్రస్తుతం రూ.25 నుంచి రూ.30 వరకు బయట మార్కెట్లో ధర ఉంది. హోల్‌సేల్ వ్యాపారులతో మాట్లాడి రూ.20కే రైతుబజార్లలో అమ్మే విధంగా చర్యలు తీసుకుంటాం. ఈ విధానం శనివారం నుంచే అమలులోకి తీసుకోస్తాం. ఇంకా ధర పెరిగితే మార్కెటింగ్ కమిషనర్‌తో చర్చించి సబ్సిడి అందించే దిశగా ఆలోచిస్తాం.

**బి.రాజబాబు, ఎడిఎం**

# కృష్ణా పరిరక్షణ యాత్రకు అడ్డగింత

● మా ప్రయోజనాలు దెబ్బతీస్తే సహించం- రాజధాని రైతుల హెచ్చరిక.'జయహో అమరావతి' అన్న డాక్టర్ రాజేంద్రసింగ్

**తుళ్లూరు:** రాజధాని ప్రాంత రైతు - రైతుకూలీ హక్కుల పరిరక్షణ సమితి తలపెట్టిన కృష్ణానది పరిరక్షణ, పరిశీలన యాత్రను రాజధాని రైతులు అడ్డుకున్నారు. పెద పరిమి - నీరుకొండ మార్గంలో పరిశీలనకు వచ్చిన రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, జల సంరక్షకుడు రాజేంద్రసింగ్‌ను, ఆయన బృందాన్ని రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. రాజధాని వ్యతిరేకులతో కలిసి యాత్రకు వస్తే సహించబోమని తేల్చి చెప్పారు. రాజధానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు నష్టం కలిగించే ఇలాంటి యాత్రలను జరగనివ్వమని రాజధాని రైతు పరిరక్షణ సమితి సభ్యులు హెచ్చరించారు. ఒక సమయంలో సహనం కోల్పోయిన రైతులు దాడికి దిగబోయారు. వాహనాలకు తగిలించిన ఫ్లెక్సీలను చించేశారు. పోలీసులు కలుగజేసుకొని రైతులను శాంతిపజేయటంతో పరిస్థితి సద్దుమణిగింది. యాత్రకు వచ్చిన వారు చర్చకు రావాలని రైతులు పట్టుబట్టటంతో, తుళ్లూరు సాయిబాబా కల్యాణ మండపం అందుకు వేదికైంది. రాజధానికి స్వచ్ఛందంగా 98% మంది భూములు ఇచ్చినట్టు చర్చా వేదికలో రాజేంద్రసింగ్, ప్రొఫెసర్ విక్రమ్ సోనికి రైతులు వివరించారు. మిగిలిన 2% మంది భూములు ఇవ్వకపోగా గ్రీన్ ట్రిబ్యునల్, కోర్టులలో కేసులు వేసి రాజధానిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు తెలిపారు. అటువంటి వారి తరపున మీరు రావటంతో రైతులకు ఆగ్రహం కలిగించిందని రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, ఎంపీపీ పద్మలత, జెడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబులు,



మాట్లాడుతున్న జల సంరక్షకుడు రాజేంద్రసింగ్

రైతు పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. రాజేంద్రసింగ్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని రైతులకు తెలిపారు. సీఆర్‌డీఏ కమిషనర్‌కు, సీఎం చంద్రబాబుకు ఇదే విషయం చెప్పామన్నారు. నీటి సంరక్షణ, నదుల పరిరక్షణ కోసం జాతీయ స్థాయిలో 101 యాత్రలు చేశామని, ఉద్యోగం వదులుకొని భవిషత్ తరాల కోసం నదుల పరిరక్షణ, నీటి సంరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసినట్లు రాజేంద్రసింగ్ వివరించారు. ఈ సందర్భంగా 'జయహో అమరావతి' అని ఆయన నినదించారు. విక్రమ్ సోనీ మాట్లాడుతూ... భవిషత్ తరాలకు నీటి సమస్య తలెత్త కూడదనే యాత్రలు చేస్తున్నామన్నారు. కాగా, రాజధాని అమరావతికి ఎటువంటి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఆర్‌డీఏ అధికారి ప్రసాద్ బాబు... రాజేంద్రసింగ్, విక్రం సోనీలకు వివరించారు. చర్చ తర్వాత రాజేంద్ర సింగ్, విక్రంలను రైతులు శాలువా కప్పి సన్మానించారు. అమరావతి రైతు జ్ఞాపికను అందజేశారు.

## దుర్గానాగేశ్వరస్వామి ఆలయంలో అక్షరదీవెన

**పెదకళ్లేపల్లి (మోపిదేవి) :** పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం చిన్నారులకు అక్షర దీవెన, సరస్వతీ హోమం వైభవంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మదాయశాఖ హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా చేపట్టిన సామూహిక అక్షరాభ్యాసం, అక్షరదీవెన, సరస్వతీ హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈవో ఎం.శారదాకుమారి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి సరస్వతీ హోమాన్ని ప్రారం భించారు.

ప్రధాన అర్చకులు బుద్ధు కుమారస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, రుత్వికుల బృందం హోమం జరిపారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణ నడుమ పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తిగావించారు. అర్చక బృందం వేదమంత్రోచచ్ఛరణతో సంప్రదాయబద్దంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం గావించారు. మోపిదేవి శ్రీభాషిత పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనన్నారు.

అక్షరదీవెనలో భాగంగా పలకలు, బలపాలను ఈవో చిన్నారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు తోట చెన్నకేశవ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

## మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST  బి) WEYHTS
సి) TUSEWJ  డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK  బి) LQLKHE
సి) LELQHK  డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV  బి) GMVOZG
సి) GVOZMG  డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT  బి) IPTQP
సి) UQOTO  డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL  బి) HNCPLHU
సి) CNHUSPL  డి) ఏదీకాదు

**7 - 10**
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd  బి) adbcbd
సి) abcdbd  డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab  బి) aabbc
సి) adcab  డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc  బి) bbcccd
సి) bccdbc  డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి  బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి  డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి  బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి  డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


**23 - 25**
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

**26 - 30**
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C  బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A  డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C  బి) D భర్త C
సి)D కుమార్తె B  డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C  బి) C భార్య B
సి) B భర్త C  డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A  బి) D కుమార్తె B
సి) A తండ్రి D  డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B  బి) C అత్తగారు A
సి) C తండ్రి D  డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help  బి) Home
సి) Heart  డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy  బి)JANuary
సి) JAnuARy  డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపస వ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)




పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?




ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు  బి) అక్టోబరు
సి) జనవరి  డి) డిసెంబరు

**సమాధానాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 7) ఎ | 13) ఎ | 19) ఎ | 27) సి | 35) బి | |
| 2) సి | 8) సి | 14) బి | 20) సి | 28) ఎ | 36) సి | |
| 3) బి | 9) ఎ | 15) సి | 21) బి | 29) సి | 37) బి | |
| 4) సి | 10) బి | 16) బి | 22) బి | 30) ఎ | 38) డి | |
| 5) ఎ | 11) ఎ | 17) ఎ | 23) డి | 31) బి | 39) సి | |
| 6) సి | 12) బి | 18) సి | 24) సి | 32) బి | 40) ఎ | |
| | | | 25) బి | 33) సి | 41) బి | |
| | | | 26) ఎ | 34) ఎ | 42) డి | |

## ఉద్యోగాలు

### ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు :** 57
**విభాగాలవారీ ఖాళీలు:** అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
**వయసు:** ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
**అర్హత:** ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.500
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 21 నుంచి 24 వరకు
**వేదిక:** Office Chamber of the Director, IGIMS, Patna - 14
**వెబ్‌సైట్:** www.igims.org

### షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **‘గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్’** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **‘ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి’** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
**సీట్లు:** 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
**క్యాంపస్:** SCI' Maritime Training Institute, Powai, Mumbai
**కోర్సు ఫీజు:** రూ.4,50,000
**స్టయిపెండ్:** నెలకు రూ.15,000 ఇస్తారు
**అర్హత:** 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
**వయసు:** అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 9న
**ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు:** పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
**పరీక్ష కేంద్రాలు:** ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
**దరఖాస్తు ఫీజు:** రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 23
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 25
**చిరునామా:** Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
**వెబ్‌సైట్:** www.shipindia.com/careers

# గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

## జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ............
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ............
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ



**ఆర్. సురేష్**
సీనియర్ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $35.9^{\circ}C$
బి) $25^{\circ}C$
సి) $42.9^{\circ}C$ డి) $51^{\circ}C$



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $125^{\circ}F$ బి) $84 - 92^{\circ}F$
సి) $100 - 102.5^{\circ}F$ డి) $110 - 114^{\circ}F$
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) $99.5^{\circ} - 101{,}5^{\circ}F$ బి) $82^{\circ} - 85^{\circ}F$
సి) $74.3^{\circ} - 76.5^{\circ}F$ డి) $105^{\circ} - 107^{\circ}F$
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ........
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

**సమాధానాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 9) సి | 17) డి | 27) సి | 37) ఎ | 47) సి |
| 2) డి | 10) ఎ | 18) ఎ | 28) ఎ | 38) డి | 48) డి |
| 3) సి | 11) బి | 19) సి | 29) సి | 39) బి | 49) డి |
| 4) డి | 12) బి | 20) సి | 30) ఎ | 40) ఎ | 50) ఎ |
| 5) బి | 13) బి | 21) బి | 31) బి | 41) బి | 51) డి |
| 6) బి | 14) బి | 22) ఎ | 32) డి | 42) ఎ | 52) బి |
| 7) ఎ | 15) ఎ | 23) డి | 33) బి | 43) సి | 53) డి |
| 8) బి | 16) సి | 24) సి | 34) సి | 44) ఎ | 54) ఎ |
| | | 25) సి | 35) ఎ | 45) ఎ | 55) సి |
| | | 26) ఎ | 36) సి | 46) సి | |

## అడ్మిషన్స్

### ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
**ఆఫర్ చేస్తున్న కోర్సులు:** ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
**ప్రవేశం:** రాత పరీక్ష ద్వారా
**ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)**
**ప్రవేశం:** టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 11, 2017
**రాత పరీక్ష తేదీ:** ఆగస్టు 13, 2017
**వెబ్‌సైట్:** http://www.ouadmissions.com/

### సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
**వయసు:** 17-25 సంవత్సరాలు
**దరఖాస్తు:** సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 16, 2017
**చిరునామా:** సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
**పిన్:** 500028.

### బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
**సీట్ల సంఖ్య:** 30
**అర్హత:** 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
**వయసు:** 26 సంవత్సరాలు
**దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 21, 2017
**రాత పరీక్ష తేదీ:** సెప్టెంబర్ 3, 2017
**వెబ్‌సైట్:** http://www.barc.gov.in/

### జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
**సీట్ల సంఖ్య:** 20
**అర్హత:** 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.1,000
**ప్రవేశం:** రాత పరీక్ష ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 10, 2017
**వెబ్‌సైట్:** http://jntuh.ac.in/admissions
**చిరునామా:** డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

## స్కాలర్‌షిప్

### రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
**విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 30
**అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 10
**వెబ్‌సైట్:** www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

# జగన్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలి

● ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యువ నేత దేవినేని అవినాష్, కడియాల బుచ్చిబాబు తదితరులు

**ఉయ్యూరు :** ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదన్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను సుమోటోగా భావించి ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పోలీసులను డిమాండ్ చేశారు. ఉయ్యూరులో ఆయన నివాస గృహంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. నంద్యాల సభలో జగన్ ప్రతిపక్ష నాయకుడినన్న హోదా మరచి, మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని, వైసీపీకి డిపాజిట్టు కూడా దక్కదని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎంను విమర్శించే తీరు ఇదేనా?

● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**కృష్ణలంక :** ముఖ్యమంత్రి చంద్రబాబును, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహనరెడ్డి 'నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేద'ని వ్యాఖ్యానించడాన్ని చూస్తుంటే ఆయనలో ఇంకా 'ఫ్యాక్షన్'ఇజం పోయినట్లు కనిపించడంలేదని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. కృష్ణలంక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ భాస్కరరెడ్డి, ఎన్టీఆర్, వైఎస్ వంటి వారు ముఖ్యమంత్రులుగా, ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించినప్పటికీ హుందాగా వ్యవహరించారన్నారు. సమావేశంలో కార్పొరేటర్ జి.నర్సింహారావు, పార్టీ నేతలు వల్లూరు మధు, పలిశెట్టి అన్నారావు, వాకర్స్ అసోసియేషన్ నేతలు దమ్మాలపాటి రంగారావు, నిమ్మల దుర్గారావు పాల్గొన్నారు.

## రాజద్రోహం కేసు పెట్టాలి

రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనురాధ



**విజయవాడ :** జగన్మోహన్ రెడ్డిపై రాజద్రోహం కేసు పెట్టాలని రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ పి.అనురాధ డిమండ్ చేశారు. జగన్ వాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ కుటుంబ నేరచరిత్రకు ఎందరో అమాయకులు బలయ్యారని ఆరోపించారు. అధికార దాహం కోసం ఆమాయకులను బలి చేసేందుకు కూడా వెనుకాడని జగన్ ప్రజలకు సేవ ఏలా చేస్తారని ప్రశ్నించారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తక్షణమే రాష్ట్ర ప్రజలకు, ముఖ్య మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ గుర్తింపు రద్దు చేయాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి



**విజయవాడ :** నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను పరిగణంలోకి తీసుకొని ఆ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టి రామకృష్ణ వర ప్రసాద్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో జగన్ వాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జగన్ వ్యాఖ్యలు గర్హనీయం

● టీడీపీ రాష్ట్ర నేత శంకర్‌బాబు

**కంకిపాడు :** నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షనేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని టీడీపీ రాష్ట్ర నాయకుడు, దుర్గామల్లేశ్వర దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలగపూడి శంకర్ బాబు అన్నారు. కంకిపాడు పార్టీ కార్యాలయంలో, పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని కంత్రి మంత్రి అంటూ అప్రజాస్వామిక భాషలో విమర్శించడమే కాక నడిరోడ్డుపై కాల్చి వేయాలంటూ చేసిన వ్యాఖ్యలతో ఆయన నిజ స్వరూపం బయట పడిందన్నారు.

## జగన్ ది ఫ్యాక్షన్ సంస్కృతి

● పటమట స్టేషన్‌లో కేసు పెట్టిన అవినాష్

**పటమట :** జగన్‌ది ఫ్యాక్షన్ సంస్కృతి అని యువ నాయకుడు దేవినేని అవినాష్ అన్నారు. సీఎంపై ఆయనచేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఎన్టీఆర్‌సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబును చంపాలంటు చేసిన విమర్శలు సిగ్గుచేటన్నారు. మానసికరోగిగా మారి వ్యక్తిగత విమర్శలకు పోతే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఆయన వాఖ్యలపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకోవాలని పటమట ఇన్‌చార్జ్ సీఐ దామోదర్‌కు ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో కడియాల బుచ్చిబాబు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నేతలు ఆళ్ల చెల్లారావు, కలపాల అంబేద్కర్, రామాయణపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో ప్రసంగిస్తున్న వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేస్తున్న ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ చైర్మన్ దాసరి రామకృష్ణ, ప్రిన్సిపాల్ శివాజీబాబు

# నూతన ఆవిష్కరణలకు ఊతం

● విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్

● ముగిసిన ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ రెండు రోజుల కార్యశాల

**ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ :** నూతన ఆవిష్కరణ, డిజైన్, నిర్మాణాల్లో వచ్చే లోపాలను సవరించడానికి ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ ఉపకరిస్తుందని తిరువనంతపురం విక్రమ్ సారాభాయి స్పేస్ రీసెర్చి సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. నగరంలోని పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(ఐఎస్ఎస్ఈ) అమరావతి చాప్టర్, పీవీఎస్ఐటీల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ (పరిమిత మూలకణ విశ్లేషణ) ఆఫ్ స్ట్రక్చర్స్ (ఎఫ్ఈఏఎస్‌టి, ఫీస్ట్) సాఫ్ట్‌వేర్‌పై నిర్వహిస్తున్న కార్యశాల శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ సూత్రాల ఆధారంగా సీ ప్లస్, ప్లస్ ప్రోగ్రామింగ్‌లో పొందుపర్చినట్లు వివరించారు. పాత సాఫ్ట్‌వేర్‌లో లాభాలను కొనసాగిస్తూనే అత్యాధునిక ఆవిష్కరణగా ఫీస్ట్ సాఫ్ట్‌వేర్‌ను అభివర్ణించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అమరావతి చాప్టర్ అధ్యక్షుడు, ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమలకు కొత్తసాఫ్ట్‌వేర్ వరంగా మారనుందని చెప్పారు. షార్, వీఎస్ఎస్‌సీ శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, డాక్టర్ సుందరరాజన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సెల్వం సాఫ్ట్‌వేర్ ఉపయోగించే విధానాలను వివరించారు. విశ్లేషాత్మక పరిశోధనలకు ఇస్రో ఊతమిస్తోందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివాజీబాబు షార్, వీఎస్ఎస్‌సీలకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలను సత్కరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ కె.జయకుమార్, టి.జె.రాజ్‌తిలక్, ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ కార్యదర్శి సిహెచ్.పద్మనాభరాజు, ఏపీఎస్ఎస్‌డీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ సెల్వరాజ్, ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కంచుకంఠం మూగపోయి 13 ఏళ్లు

● కళావాచస్పతి జగ్గయ్య వర్ధంతి నేడు **జ్ఞాపకాలు**



**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** ఒకప్పుడు ఆయన ఆకాశవాణి లో చదివే వార్తలను వినేందుకు లక్షలాది మంది శ్రోతలు ఎదురు చూశారు. తరువాత సినిమా రంగంలోకి ప్రవేశించాక ఆయన తన కంచుకంఠం ద్వారా వినిపించిన డైలాగులు, అరుదైన నటన ప్రేక్షకులను ఎంతె అకట్టుకుంది. కళావాచస్పతిగా బిరుదు పొందిన జగ్గయ్య 2004 ఆగస్టు 5న కన్నుమూశారు. 1926 డిసెంబర్ 31న గుంటూరు జిల్లా తెనాలిలో జన్మించారు. తెనాలిలో పుట్టినా, పెద్దయ్యాక ఆయనకు విజయవాడతో ఎంతో అవినాభావ సంబంధం ఏర్పడింది. సినిమా నటుడుగా మద్రాసులో ఉన్నప్పటికీ విజయవాడకు చాలాసార్లు వచ్చేవారు. ఆయన 80 సినిమాల్లో నటించారు. 1954లో బంగారుపాప, 1955లో అర్ధాంగి, 1956లో ఏదీనిజం, 1957లో తోడికోడళ్లు, 1964లో డాక్టర్ చక్రవర్తి, 1965లో ఆంతస్తులు, 1981లో సీతాకోకచిలుక, 1983లో మేఘసందేశం సినిమాల్లో నటించారు.

ఆయన నటనకు జాతీయ అవార్డులు లభించాయి. దొంగరాముడు సినిమా ఫిల్మ్, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖంగా ప్రదర్శితమైంది. 1962లో ఆయన నటించిన మొదటి సినిమా పదండిముందుకు సోవియట్ రష్యాలో జరిగిన అంతర్జాతీయ సినిమా ఉత్సవంలో ప్రదర్శితమైంది. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించింది.

తన 11వ ఏటే ఒక హిందీ సినిమాలో నటించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఆయన జాతీయ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎంపీగా ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లతో కలిసి పలు సినిమాల్లో నటించారు. ఆయన దాదాపు వంద సినిమాలకు డబ్బింగ్ చెప్పారు. ఆ రోజుల్లో శివాజీ గణేషణ్ తమిళ డైలాగులను తెలుగులో డబ్బింగ్ చెప్పి చిరకాలం గుర్తుండిపోయారు. కళావాచస్పతి, కళాప్రపూర్ణ వంటి బిరుదులు ఎన్నో ఆయనను వరించాయి.



రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్‌కు అభినందనలు తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు

## మార్కెటింగ్ కమిషనర్‌కు అభినందనలు

● ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు

**గొల్లపూడి :** రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకుడు ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినట్లు ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్ గౌరవ సలహాదారు పి.సుధాకర్ తెలిపారు. గుంటూరులోని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ ఆయనను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అధ్యక్షుడు మల్లాది దాసు, ఉపాధ్యక్షురాలు జి.మంజుల, సంయుక్త కార్యదర్శి వి.భాస్కరరావు, సాధారణ కార్యదర్శులు గోవింద్, సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.ప్రసాద్, కె.సుమన్, ట్రెజరర్ కోటయ్య, జాయింట్ సెక్రటరీ ఝాన్సీరాణి, సౌజన్య ఉన్నారు.

## పన్ను రిటర్న్ దాఖలుకు నేటితో ముగిసిన గడువు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడానికి తుది గడువు శనివారంతో ముగుస్తోంది. కిందటి నెల 31వ తేదీ వరకు మాత్రమే పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడానికి మొదట గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. చివరి క్షణంలో అత్యధికులు ఈ-ఫైలింగ్‌కు లాగిన్ చేయడంతో సర్వర్లు మొరాయించాయి. దీంతో ఉన్నతాధికారులు ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ అధికారులు బ్యాంకుల నుంచి, ఇతరత్రా సోర్స్‌ల నుంచి వివరాలు తీసుకుని, రిటర్న్‌లు దాఖలు చేసిన వారి వివరాలకు మ్యాచింగ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 5, 8**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

**మిథునరాశి:(మే21-జూన్21):** పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

**మకరరాశి: (డిసెంబర్22-జనవరి21):** పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# సినిమా గైడ్

| | |
|---|---|
| అలంకార్ | జబ్‌హరిమెట్‌సెజలే |
| అన్నపూర్ణ | నిన్నుకోరి |
| అప్సర | గౌతమ్‌నంద |
| శ్రీదుర్గాకళామందిర్ | అర్జున్ |
| జయరామ్ | నక్షత్రం |
| కళ్యాణచక్రవర్తి | వైశాఖం |
| కపర్థి | ఫిదా |
| నవరంగ్ | జబ్‌హరిమెట్‌సెజలే |
| నీలిమ | నక్షత్రం |
| రాజ్ | దర్శకుడు/నక్షత్రం/ఫిదా |
| రామ్‌గోపాల్ | నక్షత్రం |
| రాజకుమారి | గౌతమ్‌నంద |
| రాఘవేంద్ర | నక్షత్రం |
| స్వర్ణప్యాలెస్ | వాసుకి |
| శకుంతల | నక్షత్రం |
| శైలజ | గౌతమ్‌నంద |
| శ్రీనివాసమహల్ | నక్షత్రం |
| స్వాతి | గౌతమ్‌నంద |
| సౌమ్య | దర్శకుడు |
| వెంకటేశ్వరప్యాలెస్ | ఏజంట్ భైరవ |
| వెంకటస్వర్ణప్యాలెస్ | ఇదేం దెయ్యం |
| యువరాజ్ | దర్శకుడు/నక్షత్రం/ఫిదా |

**పాయకాపురం**

| | |
|---|---|
| రవీంద్ర సినిమాస్ | నక్షత్రం/ఫిదా/గౌతమ్‌నంద |
| స్వర్ణలక్ష్మి | నక్షత్రం |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | ఇదేం దెయ్యం |

**పటమట**

| | |
|---|---|
| దుర్గామహల్ | నక్షత్రం |
| రామకృష్ణ | వశం |
| వినాయక్ | ఫిదా |
| విజయలక్ష్మి (కానూరు) | నక్షత్రం |

**పోరంకి**

| | |
|---|---|
| బాలాజీ సినీవిల్లా | నక్షత్రం |
| వెంకటకృష్ణ | గౌతమ్‌నంద |
| శ్రీనివాస | దర్శకుడు |

**కంకిపాడు**

| | |
|---|---|
| శ్రీవిజయలక్ష్మి | గౌతమ్‌నంద |
| శ్రీచంద్ర | ఫిదా |
| శ్రీరామచంద్ర | నక్షత్రం |

**గన్నవరం**

| | |
|---|---|
| శాంతి | నక్షత్రం |
| శ్రీవెంకటేశ్వర | దర్శకుడు |

**ఇబ్రహీంపట్నం**

| | |
|---|---|
| బాలాజీ | ఫిదా |
| శ్రీవెంకటేశ్వరడీలక్స్ | నక్షత్రం |
| శివకృష్ణ(కొండపల్లి) | నక్షత్రం |

**ఊర్వశి ఐనాక్స్:** నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్‌హరిమెట్‌సెజల్, గౌతమ్‌నంద
**మీరజ్ సినిమాస్:** నక్షత్రం, దర్శకుడు, జబ్‌హరిమెట్‌సెజల్
**వైస్క్రీన్స్:** నక్షత్రం, దర్శకుడు, గౌతమినంద, ఫిదా
**పీవీఆర్ సినిమాస్:** నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్‌హరిమెట్‌సెజల్
**క్యాపిటల్ సినిమాస్:** నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్‌హరిమెట్‌సెజల్, బాహుబలి -2, డంకిర్క్, దర్శకుడు, నిన్నుకోరి
**ఎల్ఈపీఎల్ఐనాక్స్:** నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్‌హరిమెట్‌సెజల్, గౌతమ్‌నంద

## బ్రాయిలర్ ధరలు

| అమరావతి (రూపాయల్లో) | | వెన్‌కాబ్ (రూపాయల్లో) | |
|---|---|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 77, 84, 94 | ఫారం ధర | 73 |
| చికెన్ విత్ స్కిన్ | 150 | రిటైల్ ధర | 87 |
| చికెన్ స్కిన్‌లెస్ | 160 | చికెన్ విత్ స్కిన్ | 122 |
| | | చికెన్ స్కిన్‌లెస్ | 144 |

## నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.11

## బులియన్

| | |
|---|---|
| బిస్కెట్ (100 గ్రా) | రూ.2,95,400 |
| బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా) | రూ.27,400 |
| వెండి (కిలో) | రూ.39,400 |
| వెండి (10 గ్రా) | రూ.394 |

# వైద్య రంగంలో శిక్షణ, ఉపాధి అవకాశాలు

**పటమట:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా), జాతీయ జీవనోపాధి సంస్థ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారికి వైద్య రంగంలోని ఆయా విభాగాల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు కార్పొరేషన్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అశోక్‌నగర్‌లోని రూట్స్ హెల్త్ పౌండేషన్ సహకారంతో వీటిని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ తరగతులను అశోక్‌నగర్, రామలింగేశ్వరనగర్, రాజరాజేశ్వరీపేట, ఎల్ఐసీ కాలనీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9849545117, 7794862970లలో సంప్రదించాలని సూచించారు.

# దేశ వ్యాప్తంగా మోటో హబ్‌లు

**● మోటోరోలా మొబిలిటీ ఇండియా ఎండీ సుధీస్ మాధూర్**

**లబ్బీపేట:** రిటైల్ వ్యాపారాన్ని బలోపేతం చేసేందుకు దేశ వ్యాప్తంగా మోటోరోలా స్టోర్స్, మోటోహబ్‌ను ప్రారంభిస్తున్నట్లు మోటోరోలా మొబిలిటీ ఇండియా మేనేజింగ్ డైరక్టర్ సుధీస్ మాధూర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి అగ్రశ్రేణి పట్టణాల్లో 50 మోటో హబ్స్ ప్రారంభించాలని మోటోరోల భావిస్తుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాత్రమే విక్రయించే డివైజ్‌లు, ఈ-కామర్స్ వేదికలపై విక్రయించే మోటో ఈ-4, మోటో-సి స్మార్ట్‌ఫోన్‌లు మోటో హబ్ స్టోర్స్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# సిటీ డైరీ

**కార్యక్రమాలు**
**విషయం:** ఆర్యవైశ్య మహాసభ, మహిళా ఏపీ విభాగం ఏర్పాటు
**సమయం:** ఉదయం 10గంటలకు
**వేదిక:** వాసవి కన్యకాపరమేశ్వరి భవన్, బ్రాహ్మణ వీధి, వన్‌టౌన్

**ఆవిష్కరణ**
**విషయం:** గిరిజన ఉత్పత్తులు విడుదల
**సమయం:** ఉదయం 10:30 గంటలకు
**వేదిక:** హోటల్ మురళీ ఫార్చ్యూన్

**ధర్నా**
**విషయం:** జగన్ వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా
**సమయం:** సాయంత్రం 11 గంటలకు
**వేదిక:** లెనిన్ సెంటర్

**హాస్య నాటికలు**
**విషయం:** సుమధుర హాస్య నాటికలు
**సమయం:** సాయంత్రం 5.30 గంటలకు
**వేదిక:** సిద్ధార్థ ఆడిటోరియం

**హరికథా గానం**
**విషయం:** భక్తమార్కండేయ హరికథా గానం
**సమయం:** సాయంత్రం 6.30 గంటలకు
**వేదిక:** సంగీత కళాశాల

# నిబద్ధత గల నేతలకు టీడీపీలో గుర్తింపు


గౌరంగబాబును అభినందిస్తున్న టీడీపీ నేతలు

**విజయవాడ, సెంట్రల్:** అధికారం ఉన్నా లేకున్నా విశ్వాసం, నిబద్ధతతో పనిచేసే నాయకులకు టీడీపీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని టీడీపీ అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు పేర్కొన్నారు. నక్కలరోడ్డులోని యలమంచిలి కార్యాలయంలో శుక్రవారం టీడీపీ లీగల్ సెల్ అర్బన్ అధ్యక్షుడు నెల్లిబండ్ల బాలస్వామి, సెంట్రల్ నియోజకవర్గం కార్యాలయ ఇన్‌చార్జి కళ్లే నాగేశ్వరరావులతో కలిసి ఆయన శ్రీ దుర్గా మల్లేశ్వర అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యలమంచిలి గౌరంగబాబును అభినందించారు. కార్యక్రమంలో 21వ డివిజన్ ఉపాధ్యక్షుడు రమణ, అధికార ప్రతినిధి కృష్ణ పాల్గొన్నారు.

**లారీ ఓనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో..**


గౌరంగబాబును సత్కరిస్తున్న రవాణా రంగ ప్రతినిధులు

**బెంజిసర్కిల్:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా నియమితులైన యలమంచిలి గౌరంగబాబును శుక్రవారం రవాణా రంగ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటీవ్ స్టోర్స్ లిమిటెడ్, ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బెంజిసర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో గౌరంగబాబును సన్మానించారు. కార్యక్రమంలో ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ సంఘం అధ్యక్షుడు కె.వి.రమేష్, ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి ఈశ్వరరావు, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటీవ్ స్టోర్స్ లిమిటెడ్ ఛైర్‌పర్సన్ ఎర్నేని రాజా, రవాణా రంగ ప్రతినిధులు, పీఎస్‌వీ ప్రతినిధులు, జితేంద్రనాద్, రమణారావు, సుంకర దుర్గాప్రసాద్, సూరపనేని సురేష్, ఎల్ఆర్‌కె ప్రసాద్, రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

# కేపీరావుకు ఒలింపిక్ సంఘంతో సంబంధం లేదు

**● ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ పట్టాభిరాం**

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** కేపీ రావు అనే వ్యక్తి ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారిగా చెప్పుకుంటున్నారని, ఆయనకు ఒలింపిక్ సంఘంతో సంబంధంలేదని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. స్థానిక దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ త్వరలో ఆయనపై జిల్లా యంత్రాంగానికి, పోలీసులకు, క్రీడా సంబంధిత నేతలకు ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. గోపీచంద్‌పై చేసిన వ్యాఖ్యల్ని ఖండించడంతో పాటు కచ్చితంగా గోపీ సేవలను అమరావతి నుంచి ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్ పున్నయ్య చౌదరి మాట్లాడుతూ గోపీచంద్ నుంచి పలువురు క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని, తక్కిన చాలా మందిని గౌరవించడంలేదని కేపీరావు అనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

# పట్టాభికి ఓపెన్ డిబేట్‌లో పాల్గొనే దమ్ముందా..

**●ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు**

**లబ్బీపేట స్పోర్ట్స్:** ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ పట్టాభిరామ్, ఇతరులతో ఎక్కడైన ఓపెన్ డెబిట్‌లో పాల్గొంటానని, వారికి ఆ దమ్ముందా అని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేన్ ట్రెజరర్ కె.పి.రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోచ్ గోపి చంద్‌ను కోచ్‌గా తనేమి దూషించలేదని క్రీడాకారులు వద్ద నుంచి ఆయన వసూలు చేస్తున్న ఫీజులు, ఇతర వసూళ్లపై నిజానిజాలు బయట పెట్టాలని కోరారు. గోపిచంద్, ఎల్.వి.సుబ్రహ్మణ్యం తరపున కొమ్మారెడ్డి పట్టాభి, పున్నయ్య చౌదరిలు విలేకరుల సమావేశం నిర్వహించడాన్ని ఖండిస్తున్నానన్నారు. డిబేట్ జరిగితే వాస్తవాలు బయటపడి చీటర్స్ ఎవరో తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడలకు చేస్తున్న కృషికి, ఆయన ప్రతిష్టకు భంగం కలగ కూడదనే ఆ వ్యక్తులు చేస్తున్న అరాచకాలకు, అన్యాయాలను చూస్తూ ఉన్నామని, ఇక సహించేది లేదన్నారు. వారి గురించి శనివారం పూర్తి వివరాలు చెబుతానని తెలిపారు.

# మానసిక, శారీరక అభివృద్ధి క్రీడలతోనే సాధ్యం

- కృష్ణలంకలో రూ.2 కోట్లతో క్రీడా వికాస కేంద్రం
- పూర్తయితే కృష్ణలంకకు మహర్దశ
- తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**కృష్ణలంక:** మనిషి మానసిక, శారీరక అభివృద్ధి క్రీడల వల్లే సాధ్యమని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. కృష్ణలంక 23వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పొట్టి శ్రీరాములు హైస్కూల్ ఆవరణలో క్రీడా వికాస కేంద్రం (మినీ స్టేడియం) ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.2 కోట్ల నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మినీ స్టేడియం పూర్తయితే కృష్ణలంకకు మహర్దశ పడుతుందని పేర్కొన్నారు. స్టేడియంలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలతో పాటు ఇంటర్నేషనల్ వాకింగ్ ట్రాక్, 400/200 మీటర్ల అథ్లటిక్ ట్రాక్, క్రికెట్, హాకీ, టేబుల్ టెన్నిస్, బాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, వాలీబాల్, లాంగ్ జంప్, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ ఆటలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(సాప్) అధ్వర్యంలో స్టేడియం పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించనున్నట్లు గద్దె తెలిపారు. స్టేడియం పూర్తయితే ఫంక్షన్లు, పెళ్లిళ్లకు కూడా అద్దెకిచ్చే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు, నాయకులు వల్లూరు మధు, పలిశెట్టి అన్నారావు, దమ్మాలపాటి రంగారావు, నరేంద్ర, ఇస్రం దానియేలు, కేశనం భావన్నారాయణ, కొడాలి సాయిబాబు, నందు, పవన్, వెన్నా శంకరరావు, మోటేపల్లి చిన్నా, వేములపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

# టీడీపీ ప్రభుత్వంతోనే నగర అభివృద్ధి

- వంగవీటి రాధ వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరామ్ గౌడ్

**విజయవాడ:** టీడీపీ ప్రభుత్వంతోనే నగరం అభివృద్ధి జరుగుతుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు లుక్కా సాయిరామ్‌గౌడ్ పేర్కొన్నారు. నంద్యాల వైసీపీ బహిరంగ సభలో నగర అభివృద్ధిపై వంగవీటి రాధ చేసిన వాఖ్యలను ఆయన ఖండించారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా హత్య టీడీపీ చేసిందని, తమ కుటుంబం నష్టపోయిందని చేసిన వాఖ్యలను ఖడించారు. రంగా హత్య విషాదపరిణామమని, ఆ హత్యకు టీడీపీకి సంబంధం లేదని కోర్టు తేల్చిన విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి కేంద్రం నుంచి నిధులు రాబట్టి చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కనకదుర్గ, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ టీడీపీ ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై సమస్యలపై స్పందించిన వారికే ప్రజల మద్దతు ఉంటుందని, పార్టీలు మారి విమర్శలు చేసినంత మాత్రాన అధికారం వస్తుందనుకోవడం అమాయకత్వమన్నారు. సమావేశంలో టీడీపీ కార్యాలయ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, అధికార ప్రతినిధి మసిముక్కు శ్రీనివాస్, గంధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరామ్ గౌడ్

## కొండపల్లిలో రైళ్లు ఆగేలా చూడాలి

- రైల్వే మంత్రి సురేష్ ప్రభుకు మంత్రి ఉమా లేఖ

**ఇబ్రహీంపట్నం:** కొండపల్లి రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభుకు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా శనివారం లేఖ రాశారు. కొండపల్లి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం మన్మాడ్, నాగర్‌సోల్, విశాఖపట్నం షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పలు రైళ్లు ఆగకపోవడంతో ఎంతో మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నందున రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతుల కల్పనకు కూడా చొరవ తీసుకోవాలని కోరారు.



దుర్గగుడిలో వరలక్ష్మీ వ్రత పూజల్లో పాల్గొన్న ఈవో సూర్యకుమారి, భక్తులు

# వరలక్ష్మీ వందనం

**వన్‌టౌన్:** శ్రావణ శుక్రవారం సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ వరలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చి వరలక్ష్మి అలంకారంలో వున్న కనకదుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ అధికారులు మహామండపంలో ఉత్సవ మూర్తికి వరలక్ష్మీ అలంకారం చేశారు. ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు సాంబ సుశీలా దేవి, వి.పాప, కె.సూర్యలత పాల్గొన్నారు.

### ఘనంగా మహా సరస్వతీ యాగం

మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో మహా సరస్వతీ యాగం ఘనంగా జరిగింది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ అధికారులు పుస్తకం, పెన్ను, శక్తికంకణం అందజేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది.

### శతకుండాత్మక మహాలక్ష్మీ సుదర్శన యాగం నేడు

లోక కళ్యాణార్థం, ప్రజలందరూ సుభీక్షంగా సుఖ, శాంతులతో వర్ధిల్లాలని, పాడిపంటలతో కళకళలాడాలని రాష్ట్రంలో పలు ఆధ్యాత్మిక సంస్థలు, దేవాలయాల్లో కళా ఆర్షవిజ్ఞాన ట్రస్ట్ నగర శాఖ, దుర్గగుడి సంయుక్త ఆధ్వర్యంలో శతకుండాత్మక మహాలక్ష్మీ సుదర్శన యాగంను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 7.30 గంటలకు కొండపై నటరాజ స్వామి ఆలయం వద్ద యాగశాలలో ఈ యాగం జరుగుతుందని, భక్తులు విచ్చేసి యాగాన్ని సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈవో కోరారు.



మెట్లపూజ చేస్తున్న మహిళలు

## సమాజ గమనాన్ని సూచించేది రచయితే

● యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



కొచ్చెర్ల కథా సంపుటిలను ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గోళ్ల నారాయణరావు తదితరులు

**విజయవాడ కల్చరల్:** సమాజ గమనాన్ని గ్రహించి, సమాజానికి కావాల్సిన సమాచారాన్ని అందించి, సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రతి రచయితపైన ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, పురావస్తు చిన్న యసూరి కళాపీఠం, లక్ష్మీకాంతమ్మ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో శుక్రవారం కొచ్చెర్లకోట సుబ్బారావు రచనల ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కామెడీ కథలు, మృగతృష్ణ, ఓంశాంతి ఓంశాంతి సంపుటాలను ఆయన ఆవిష్కరించారు. మితభాషిగా గుర్తింపు పొందిన కొచ్చెర్ల కోట సుబ్బారావు సమకాలిన సగటు జీవితాన్ని వడకట్టి మూడు సంపుటాల్లో 90 కథలుగా మనకం దించారన్నారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ రచయిత రాసిన ప్రతి కథ పాఠకుల అనుభవాలకు అద్దం పడుతోందన్నారు. సాహితివేత్త గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ సాహిత్యంలో, శృంగార, హాస్యరసాలకు ఎంతో ప్రాధాన్యమున్న సంగతిని గుర్తించి, రాజకీయాలు, సంసారంలో సరిగమలు, మూఢ విశ్వాసాలు తదితర అంశా లను వివరించారన్నారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, వెలమల సిమ్మన్న, టి.శోభనాద్రి, కోకా విమలకుమారి, వెన్నావల్లభరావులు పాల్గొన్నారు.

## అలరించిన 'అన్నమయ్య చరిత్ర' హరికథ



అన్నమయ్య చరిత్రను గానం చేస్తున్న కృష్ణకుమారి భాగవతార్

**విజయవాడ కల్చరల్:** ఎక్స్‌రే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఏడు రోజుల పాటు సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహంలో భాగంగా శుక్రవారం అన్నమయ్య చరిత్రను గానం చేశారు. జంధ్యాల కృష్ణకుమారి భాగవతార్ తన మధుర గాత్రంతో అన్నమయ్య కీర్తనలను కథకు మేళవించి అద్భుతంగా విశదీకరించారు. ఆధ్యాత్మిక, ధార్మిక, జాగృతిని కలిగించిన పరమ భాగవతోత్తముడు అన్నమయ్య అని చెప్తూ ప్రతి సన్నివేశాన్ని కళ్లకు కట్టారు. వీరి కథాగానానికి వాయులీనంపై పాణ్యం దక్షిణామూర్తి, మృదంగంపై అమ్ముల ప్రసాద్ సహకరించారు. కార్యక్రమంలో కొల్లూరి, చామర్తి వెంకటసుబ్బయ్య, బోడి ఆంజనేయరాజు పాల్గొన్నారు.

## చెస్ రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక





విజయం సాధించిన క్రీడాకారులతో అనిల్‌కుమార్, శ్రీహరి, ఖాసిం తదితరులు

**లబ్బీపేట స్పోర్ట్స్ :** గ్లోబల్ చెస్ అకాడమిలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 19 చాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్‌లో 50 మంది క్రీడాకారులు పాల్గొనగా అందు లో పది మంది జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో జె.అక్షిత్ కుమార్ మొదటి స్థానం, రాజేందర్ రెండవ స్థానం, బాలికల విభాగంలో కె.లక్ష్మిసాహితి మొదటి స్థానం, షేక్ జులేఖా రెండవ స్థానంలో నిలిచారు. హర్ష, నిఖిత్ కృష్ణలు మూడు, నాలుగు స్థానాలు, నిఖిల్ చౌదరి, జి.శరణ్య మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఈ నెల 7 నుంచి 9 వరకు విశాఖపట్నంలో జరిగే అండర్ 19 రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్‌లో పాల్గొంటారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానో త్సవంలో క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. డాక్టర్ పరుచూరి అనిల్‌కుమార్, ఏపీ చెస్ అసోసియేషన్ సెక్రటరీ డి.శ్రీహరి, ఎస్.కె.ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు

**లబ్బీపేట స్పోర్ట్స్ :** క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు శాప్ ఎండీ ఎన్.బంగార్రాజు తెలిపారు. శాప్ అమలుపరుస్తున్న వివిధ పథకాలలో భాగంగా రాష్ట్ర క్రీడావసతి గృహాల స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయి ఎంపికల్లో విజేతలుగా నిలిచిన బాలబాలికలు రాష్ట్రస్థాయి అకాడమీలలో ప్రత్యేక ప్రవేశం కోసం అర్హత పొందుతారన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు, దేహదారుఢ్య పరీక్షలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సంబంధిత రాష్ట్రస్థాయి అకాడమీలలో ప్రవేశం కల్పిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 15 - 18 మధ్య వుండాలన్నారు. బాలికల విభాగంలో జిమ్నాస్టిక్, జూడో, అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, క్రీడాంశాలలో పోటీలు ఆగస్టు 5, 6 తేదీలలో కాకినాడలో నిర్వహిస్తారన్నారు. అదే విధంగా బాలుర విభాగంలో ఆర్చరీ, రైఫిల్ షూటింగ్, బాక్సింగ్, జూడో పోటీలు ఆగస్టు 9,10 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయన్నారు. ఈ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే బాలబాలికలు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, పాఠశాల టీసీ, పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడా ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.





నటుడు వంకాయలను సత్కరిస్తున్న డి.విజయభాస్కర్, మురళీకృష్ణ, ఎం.సి.దాస్ తదితరులు,'అక్క అలుగుడు..చెల్లి సణుగుడు' నాటికలో ఓ సన్నివేశం

## నటుల్లో ఆణిముత్యం వంకాయల

**సుమధుర కళానికేతన్ హాస్య నాటిక పోటీల ప్రారంభోత్సవంలో వక్తలు**

**విజయవాడ కల్చరల్:** తెలుగు భాషా సాంస్కృతిక వైభవం విశ్వవ్యాప్తం కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని, ఆ దిశగా సాంస్కృతిక శాఖ కృషి చేస్తోందని ఏపీ క్రియేటివ్ అండ్ కల్చరల్ కార్పొరేషన్ సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో సుమధుర కళానికేతన్ హాస్య నాటిక పోటీలు ముమ్మినేని సిద్ధార్థ కళాపీఠం సౌజన్యంతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వంకాయల సత్యనారాయణ ఉత్తరాంధ్ర నటుల్లో ఆణిముత్యమన్నారు. ట్రాఫిక్ ఏసీపీ డి. శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కళలను పోషించి, ప్రదర్శించి కృష్ణానదీ తీరాన్ని పునీతం చేశారన్నారు. అందుకే కృష్ణా ప్రాంతం కళలకు కాణాచిగా మారిందన్నారు. కళారంగానికి దిశానిర్దేశం చేసే ప్రాంతం కృష్ణాతీరమన్నారు. సుమధుర సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్. మురళీకృష్ణ, అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు, నాగార్జున విద్యా సంస్థల అధినేత దేవినేని కిషోర్, గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ వేమూరి కుటుంబరావు, డాక్టర్ ఎం.సి.దాస్, పి.భాస్కర శర్మ, చివుకుల సుందర రామశర్మ, హెచ్.వి.ఆర్.ఎస్. ప్రసాద్ పాల్గొని ప్రముఖ రంగస్థల, సినీనటుడు వంకాయల సత్యనారాయణకు శనగల కబీర్‌దాస్ స్మారక పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. సిద్ధార్థ కళాపీఠం లక్ష రూపాయల చెక్కును సుమధురకు అందించింది.

### 'వామ్మో గుత్తొంకాయ్'...

కానూరుకు చెందిన బాలాజీ ఆర్ట్స్ బృందం ప్రదర్శించిన వామ్మో గుత్తొంకాయ్ నాటిక చక్కని హాస్యాన్ని పండించింది. వీర్ల వరప్రసాద్ రచనకు భాస్కర్ వెనిగళ్ల దర్శకత్వం వహించారు. గుత్తివంకాయతో పాశ్చాత్య వంటకం చేసే విధానం చెప్తూ కథ నడుస్తూ హాస్యాన్ని పంచింది.

### నవ్వేదాక 'తొక్క తీశారు'

గుంటూరుకు చెందిన గణేష్ ఆర్ట్స్ థియేటర్స్ బృందం ప్రదర్శించిన 'తొక్కతీశారు' నాటిక ఆద్యంతం నవ్వులు పూయించింది. వరికూటి శివప్రసాద్ రచనా దర్శకత్వంలో సాగిన ఈ నాటిక, ప్రభుత్వాలకు పన్ను ఎగ్గొట్టి కూడబెట్టిన డబ్బును విదేశాల్లో దాచుకునే వాళ్లే నిజమైన పిసినారులంటూ హాస్యాన్ని మేళవించి చక్కని వినోదాన్ని అందించారు. చివరిగా చిలకలూరిపేటకు చెందిన అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ బృందం 'అక్క అలుగుడు - చెల్లి సణుగుడు' నాటికను ప్రదర్శించి కడుపుబ్బా నవ్వించింది. అద్దేపల్లి భరత్‌కుమార్ రచనకు ఎస్.కె.షఫీ దర్శకత్వం వహించారు. 'తోచీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటికెళ్లింది' అనే సామెత చుట్టూ కథను నడిపించి హాస్యం జోడించి అలరించారు.

## అంకిత భావంతో పని చేసే వారికి గుర్తింపు

**ఉంగుటూరు:** వృత్తిపై అంకిత భావంతో పనిచేసే వారికి అన్ని రంగాల్లో గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ జి. ఇందిర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం టైపిస్టు సుబ్రమణ్యంకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుబ్రమణ్యం టైపిస్టుగా అంకిత భావంతో పనిచేసేవాడని ప్రశంసించారు. పదోన్నతపై గన్నవరం ఎంపీడీవో కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా వెళ్లడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్, ఈవోపీఆర్డీ నరసింహారావు, వైస్ ఎంపీపీ సింహాచలం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరాల పరిహారం ఇచ్చేదెప్పుడు?

● ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ఎదురుచూస్తున్న రైతులు

**హనుమాన్‌జంక్షన్:** గత ఏడాది రబీ సీజన్‌లో పలు తెగుళ్లతో అపరాల పంటనష్టపోయిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. ఇటు ఆరుతడులు అందకపోవడంతో పాటు పైరును తెగుళ్లు ఆశించి రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. రబీ సీజన్‌లో సాగునీరులేక ఆరుతడులతో అపరాలు సాగు చేపట్టిన రైతాంగం పెట్టుబడుల రూపంలో వేలాది రూపాయలు నష్టపోయారు. రైతులు, రైతుసంఘాలు ఆందోళన చేసిన మీదట అధికార ప్రతిపక్షపార్టీల నేతలు బాపులపాడు మండలంలో పర్యటించారు. పంటనష్టంపై ప్రభుత్వానికి నివేదించారు. పూతదశలో కొన్నిప్రాంతాల్లో, మొక్కదశలో మరికొన్ని ప్రాంతాల్లో పెసర, మినుము పైర్లు తెగుళ్ల బారిన పడ్డాయి. రైతుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం అపరాల రైతులకు కూడా ఇన్‌పుట్‌సబ్సిడీ పేరుతో హెక్టార్‌కు రూ.10 వేలు పరిహారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా, పురుగు మందులకు వెచ్చించినా పైరు దక్కలేదు. అప్పటికే రెండు, మూడుసార్లు విత్తనాలు చల్లినా ఆరుతడి, తెగుళ్ల బెడదతో అపరాలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో అత్యధికంగా బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లోనే రైతాంగం నష్టపోయారు. బాపులపాడు మండలంలో 3,375 హెక్టార్లలో, ఉంగుటూరు మండలంలో 4,540 హెక్టార్లలో అపరాల పైర్లు దెబ్బతిన్నాయి. ఒకటికి రెండు, మూడుసార్లు విత్తనాలు చల్లినా చేతికి చారెడు గింజలు రాకుండా పోవడంతో రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. సాగుచేసిన 40 రోజులకు పసుపు రంగు తెగులు సోకి అపరాల పైర్లు ఎండి పోయాయి. మొక్కలు పెరిగి పూతదశకు వస్తున్న తరుణంలో వైరస్ సోకడంతో రైతులు ఆందోళన చెందారు. మెట్ట కంటే మాగాణిలో అపరాలకు తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంది. బాపులపాడు మండ లంలో 752 రకం మినుము విత్తనాన్ని ఎక్కువగా చల్లారు. క్వింటాల్ రూ.10వేలు చొప్పున ఖరీదు చేసిమరీ విత్తనాలు చల్లారు. ఒక్కొక్క రైతు పెట్టిన పెట్టుబడిని తలుచుకుని ఆవేదన చెందారు. నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. అయినా ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ స్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు.


తలమాడు తెగులుతో దెబ్బతిన్న మినుము పంట (ఫైల్)

### ముందుగానే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్

పట్టిసీమ కాలువ ద్వారా తాగునీరు ముందుగానే విడుదల చేయడంతో రైతులు సాగుకు సన్నద్ధమైయ్యారు. ఇప్పటికే 60శాతం వరినాట్లు పూర్తి అయ్యాయి. గత ఏడాది ఖరీఫ్ రబీసీజన్‌లో పెట్టినపెట్టుబడులు చేతికి చిల్లిగవ్వరాకపోవడంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో మళ్లీ పెట్టుబడులు కోసం వెతుకులాట మొదలైంది. ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీని పెట్టుబడుల సమయంలో విడుదల చేస్తే కొంతవరకు అయినా రైతుకు ఊరటగా ఉంటుంది. ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేయాలని ఏపీ రైతుసంఘం, బాపులపాడు మండలశాఖ కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.


నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

## అనాథలకు అండ అవసరం

**నున్న (విజయవాడ రూరల్ ) :** అనాథలను, అభాగ్యులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నున్న గ్రామ సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ అన్నారు. అలాంటి వారికి అండగా నిలవాలని కోరారు. నున్నలోని పాతపాడురోడ్డులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాలను ఆయనతో పాటు శ్రీ బాలాజీ నిరుపేదల సేవా సంస్థ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎనిమిది కుటుంబాలకు రూ. 15 వేల విలువలగల నిత్యావసర వస్తువులను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌కుమార్ సేవా సంస్థ అధ్యక్షుడు సన్యాసీరాజు, ఎస్‌ఎస్‌ఎఫ్ కన్వీర్, ఫణికుమార్, కృష్ణా జిల్లా ధర్మప్రచారక, ఎ.జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.



తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్న శశికళ

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

**చిన్న ఆవుటపల్లి(గన్నవరం):** తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ అధ్యక్షురాలు వీరపనేని శశికళ అన్నారు. శుక్రవారం చిన్న ఆవుటపల్లి డాక్టర్స్ సి.శోభనాద్రి సిద్ధార్ధ నర్సింగ్ కళాశాలలో క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6నెలల కాలం తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వాలని చెప్పారు. పౌష్టికాహారంతో పిల్లలను పెంచాలన్నారు. పుష్టికరమైన ఆహారం మన ఇంటిలోనే తయారు చేసుకోవచ్చుననే చెప్పారు. తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ పై నర్సింగ్ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్, తల్లులకు అవగాహన నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల వారోత్సవాలపై పోస్టర్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మమత, క్లబ్ సభ్యురాలు మేరీ, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.


జగన్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

## జగన్ దిష్టిబొమ్మ దహనం

**గన్నవరం :** నంద్యాల బహిరంగ సభలో సీఎం చంద్రబాబును దూషించిన వైఎస్ జగన్ దిష్టిబొమ్మను శుక్రవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయం ఎదుట నాయకులు దగ్ధం చేశారు. జగన్ సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్య క్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పడమట సురేష్, కార్యదర్శి గొంది శివకోటేశ్వరరావు, పాలడుగు నాని, వైస్ ఎంపీపీ పరందామ య్య, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, మన్నే సుందరరావు, నల్లూరి వెంకటేశ్వరరావు, అబ్దుల్ కలాం, కంభంపాటి సుభాష్‌చం ద్రబోస్, చిమట శ్రీనివాసరావు గోపిశెట్టి వీరాస్వామి, భైరవరపు గాయత్రి, గొంది రాణి, ఢిల్లా జ్ఞానేంద్ర, బత్తుల ప్రసాద్, ఢిల్లీ పాములు శివరామకృష్ణ పాల్గొన్నారు.


దీక్షకు మద్దతు తెలుపుతున్న ఎంపీపీ కవిత

## వర్గీకరణ బిల్లుపై ఒత్తిడి తేవాలి

**గన్నవరం :** ఈ వర్షాకాల సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి మందవేణు బాబు డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన కొనసాగుతున్న దీక్షలు 8వ రోజుకు చేరాయి. ఎంపీపీ ప త్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీదుర్గ దీక్షలకు సంఘీభావం తెలి పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ న్వీనర్ తాడిగడప రవిబాబు, కో-కన్వీనర్ నల్లమోతు రమేష్, మండల అధ్యక్షుడు చోడవరపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నిడమర్తి చిన్నారావు, జిల్లా ఎంఈఎఫ్ నాయకులు దేవరపల్లి విక్టర్‌బాబు, సతీష్, వినోద్, ఉదయ్ భాస్కర్, ధర్మరాయి, వడ్లమూడి రమేష్, క్రాంతి కుమార్, సురేష్, రంగారావు, భాస్కరరావు, కోటేశ్వరరావు, అంబేద్కర్, మరీదు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల మేలుకే దుల్హాన్ పథకం

**ఎమ్మెల్యే వల్లభనేని వంశీ**

**గన్నవరం :** దుల్హాన్ పథకంతో ముస్లింలకు ప్రభుత్వం మేలు చేస్తుందని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తెలిపారు. ముస్తాబాద రైల్వే కాలనీకి చెందిన ఎస్‌కె నజీయా బేగంకు దుల్హాన్ పథకం ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ముస్లిం మైనారిటీలకు మేలు చేసే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. పేద మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం తోడ్పాటును ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్‌బాజీ, మండల టీడీపీ అధ్యక్షుడు పడమట సురేష్, సీనియర్ టీడీపీ నాయకుడు అబ్దుల్ కలాం, అల్లాపురం సర్పంచ్ అనగాని రవి, నల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

### గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ గ్రామోత్సవంలో

పట్టణంలో శుక్రవారం జరిగిన గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ గ్రామోత్సవంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్గొన్నారు. యాదవుల బజార్‌లో అలంకరించిన ప్రభ బండి వద్ద కొబ్బరికాయలు కొట్టారు. లక్ష్మీ తిరుపతమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మండల టీడీపీ అధ్యక్షుడు పడమట సురేష్, టీడీపీ నాయకులు చిమట శ్రీనివాసరావు, ఢిల్లీ నాగుపాములు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిపాడులో మీ ఇంటికి మీ భూమి

**ఉంగుటూరు:** మూడో విడత మీఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా పొట్టిపాడు, గారపాడు గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రవేశ పెట్టిన మీ ఇంటికి-మీభూమి పోర్టల్‌తో రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. సర్పంచ్‌లు, సర్వేయర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## పోలవరం కాలువలో పడి మహిళ మృతి

**సూరంపల్లి(గన్నవరం) :** మండల పరిధిలోని సూరంపల్లిలో శుక్ర వారం పోలవరం కాలువలో పడి మహిళ మృతి చెందిన సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఊకంటి లక్ష్మీకుమారి ప్రమాదవశాత్తు కాలువలో పడి కొట్టుకుపోయింది. సమీపంలో ముళ్ళ పొదలకు చిక్కుకుని ఆమె మృతదేహం ఉండటంతో గ్రామస్తులు గుర్తించి బంధు వులకు సమాచారం అందించారు. గన్నవరం పోలీసులు ప్రమాద ప్రదేశం పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## జగన్‌ను తక్షణం అరెస్టు చేయాలి

**హనుమాన్‌జంక్షన్:** రాష్ట్ర ముఖ్యమంత్రిని నడి రోడ్డు మీద కాల్చినా తప్పులేదంటూ విపరీత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నాయకుడు జగన్‌పై రాజద్రోహం కేసుపెట్టి తక్షణం అరెస్టు చేయాలని తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడి విలేఖర్లతో మాట్లాడుతూ అవినీతి కేసుల్లో నిందితుడైన జగన్ ధర్మం, న్యాయం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. వ్యాఖ్యలు చేయటం ఆయనకు వారసత్వంగా వస్తున్న ఫ్యాక్షన్ సంస్కృతికి అద్దంపడుతోందన్నారు.

# బిందు సేద్యంపై బయోమెట్రిక్

**హనుమాన్‌జంక్షన్ రూరల్:** బయోమెట్రిక్ ద్వారా బిందుసేద్యం ఏర్పాటుకు అర్జీలను ఉద్యానవనశాఖ అధికారులు స్వీకరించారు. బాపులపాడు మండలం రంగన్నగూడెంలో శుక్రవారం ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాసరావు నేతృత్వంలో అర్జీల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రప్రభుత్వం తోటలకు పరిమితి నీటితో సాగుచేయాలనే లక్ష్యంతో బిందు, తుంపర్లసేద్యం పూర్తిస్థాయి రాయితీపై రైతులకు అందించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి, తోట యజమానుల నుంచి బిందు, తుంపర్ల సేద్యం ఏర్పాటుకు అర్జీల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదు ఎకరాల్లోపు రైతులకు 90శాతం రాయితీ అందిస్తుండగా, 10శాతం మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంది. ఐదు ఎకరాలు పైబడిన రైతుకు 70శాతం రాయితీ అందగా, 30శాతం మాత్రమే రైతు చెల్లించాల్సి ఉంది. ఎస్సీ,ఎస్టీ ఐదు ఎకరాల్లోపు రైతులకు నూరు శాతం రాయితీతో బిందుసేద్యం,యాంత్రీకరణ చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. కాగా ఓసీ, బీసీ పది ఎకరా ల్లోపు రైతులకు 90శాతం రాయితీ అందిస్తున్నట్లు గతంలో సీఎం ప్రకటించారని అధికారులకు రైతులు వివరించారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాస్, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖ ఎపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణ, ఆర్.తులసీరావ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


బిందుసేద్యం ఏర్పాటుకు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

# సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాలు

**విజయవాడ రూరల్ :** శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. స్త్రీలు మంగళకరంగా భావించే మాసం శ్రావణ మాసం ప్రతి కుటుంబంలో వ్రతాలు జరిగాయి. మండల వ్యాప్తంగా గ్రామాల్లోని అన్ని హిందూ దేవాలయాల్లో పూజలు జరిగాయి. నున్నలో పోలారెడ్డి వంశీయులు గంగానమ్మ ప్రభ మహోత్సవం నిర్వహించారు.

సమరసత సేవా సంస్థ ఆధ్వర్యంలో నున్న శివారు బోడపాడులో సామూహిక హారతి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**హనుమాన్‌జంక్షన్‌లో**

**హనుమాన్‌జంక్షన్:** హనుమాన్ జంక్షన్‌లో శ్రావణ శుక్రవారం పూజలను ప్రజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో చేశారు. హనుమాన్‌జంక్షన్‌లోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తాళ్ళమూడిలోని కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.


నున్నలో పోలారెడ్డి ప్రభ ఊరేగింపు

**ఇంటింటా వరలక్ష్మీ పూజలు**

**హనుమాన్‌జంక్షన్ రూరల్:** ఇంటింటా వరలక్ష్మీ వ్రత వేడుకలు జరిగాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా బాపులపాడు మండలంలో ఏఇంట చూసినా పండుగ వాతావరణం నెలకొంది. ఆయురారోగ్య అష్ఠఐశ్వారాలతో తులతూగాలని ప్రతి ఇంటా వరలక్ష్మీ పూజలు, వ్రతాలు నిర్వ హించారు. స్థానిక నూజివీడు రోడ్డులో మూల్పూరి సాయిబాబు నివాసంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.


వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు


సైకిల్ షాపును ప్రారంభిస్తున్న ఎంపీపీ కోమలి

## చేతి వృత్తులవారిని ప్రోత్సహిస్తాం

**హనుమాన్‌జంక్షన్ రూరల్:** చేతి వృత్తుల వారికి చేయూత అందితే ఆర్థికంగా వారు స్థిరపడతారని ఎంపీపీ తుమ్మల కోమలి అన్నారు. శుక్రవారం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో సైకిల్‌షాపును ఆమె ప్రారంభించారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి తలారి విజయ్‌కుమార్‌కు రూ. లక్ష రుణం మంజూరు కాగా సైకిల్‌షాపును ఏర్పాటు చేసుకున్నారు.సైకిల్‌షాపును ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రజలవనరుల శాఖ ఎఫెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.50కోట్లతో సూరంపల్లి అభివృద్ధి

**సూరంపల్లి(గన్నవరం) :** సూరంపల్లి గ్రామాన్ని రూ.1.50కోట్లతో అభివృద్ధి చేసినట్లు సర్పం చ్ దేవరపల్లి కోటేశ్వరరావు చెప్పారు. పాలకవర్గం బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూరి అయిన సందర్భంగా పాలకవర్గ సమావేశం నిర్వహించి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 2500 మీటర్లు సీసీ రోడ్లను నిర్మించి నట్లు చెప్పారు. గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశామన్నారు. సీసీ రోడ్లతో పాటు పాఠశాలలకు తాగునీరు, ఎల్ఈ డీ లైట్లు, ఐఎస్ఎల్, రబ్బీషు రోడ్లు, బోర్లు, ఆర్వో ప్లాంటు నిర్మించి మౌలిక వసతులకు పెద్ద పీట వేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, టీడీపీ నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపినట్లు వివరించారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహకారంతో మరో 50 లక్షల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ తోట సాంబశివరావు, వార్డు సభ్యులు రామెళ్ల సత్యన్నారాయణ, ఈలప్రోలు శ్రీనివాస్, పామర్తి మాధవ, నున్న వెంకటరమణ, గుడ్డేటి చిన్ని, జాజుల కోటేశ్వరమ్మ, ఎంపిటీసీ జలసూత్రం వెంకటదుర్గ, కార్యదర్శి నామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ దేవరపల్లి


పూడిక పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ అరుణ

## ముమ్మరంగా డ్రెయిన్‌లో పూడికతీత

**హనుమాన్‌జంక్షన్:** మండల కేంద్రమైన బాపులపాడులో డ్రెయిన్ల పూడికతీత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఎంతోకాలంగా పూడికపట్టిన డ్రెయిన్‌లకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సర్పంచ్ కాకాని అరుణ, ఉపసర్పంచ్ కాకాని బాబులు ప్రత్యేక శ్రద్ధతో గత 20రోజులుగా పూడికతీత పనులను చేయిస్తున్నారు. బాపులపాడు పంచాయతీ సిబ్బందితో పాటు ఇతర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన కార్మికులతో యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం శేరినరసన్నపాలెం వెళ్లే ప్రధాన డ్రెయిన్‌లను ప్రొక్లెయిన్ సాయంతో క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు సర్పంచ్ కాకానిఅరుణ, గ్రామటీడీపీ అధ్యక్షుడు కొల్లివెంకట్రావు, దుట్టారాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా విక్రేత అరెస్టు

**హనుమాన్‌జంక్షన్:** పెరికీడులో గుట్కా విక్రయిస్తున్న వ్యక్తిని ఏఎస్సై వి.సత్యనారాయణ శుక్రవారం అరెస్టు చేశారు. పెరికీడుకు చెందిన బి.సురేష్ గుట్కా విక్రయిస్తున్నట్లు సమా చారం అందటంతో ఏఎస్సై సత్యనారాయణ దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.700 విలువైన గుట్కా ఫ్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నారు.


మహిళకు పొజిషన్ సర్టిఫికెట్ అందిస్తున్న తహసీల్దార్

## వేలేరులో మీ ఇంటికి మీభూమి

**హనుమాన్ జంక్షన్ రూరల్:** వేలేరులో మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం తహసీల్దార్ గోపాలకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అర్జీలు చేసుకున్న వారికి పట్టాదార్ పాస్ పుస్తకాలు, నివేశనాస్థలాల పొజిషన్ సర్టిఫికెట్లు తహసీల్దార్ అందించారు. రెవెన్యూ సమస్యలు ఉంటే ఈ సదస్సులో ఫిర్యాదు చేయవచ్చని అధికారులు, స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేములపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బాణావతుకుమారి, ఉపసర్పంచ్ అవిర్నేని భవానీశంకర్, దోనవల్లి రామ్మోహన్‌రావు, దోనవల్లి పాపారావు, పంచాయతీ కార్యదర్శి శ్యామలరావు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు

**గుణదల:** రోడ్డు నిర్మాణానికి ఎంపీ కోటా నిధుల నుంచి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కెవిపీ రామచంద్రరావు రూ. 10లక్షలు మంజూరు చేసినట్లు ఎనికేపాడు గ్రామస్తుడు గద్దె నాగభూషణం తెలిపారు. ఎనికేపాడులోని కె.వి.ఆర్ కాలనీ సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కె.వి.పి.రామచంద్రరావును కోరగా ఆయన సానుకూలంగా స్పందించి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ 10లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తాను గతంలో పాఠశాల అధ్యాపకునిగా పనిచేసిన సమయంలో తన వద్ద చదువుకున్నాడని నాగభూషణం చెప్పారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

ఆంధ్రజ్యోతి
పెనమలూరు
4
విజయవాడ ● శనివారం 5 ఆగస్టు 2017
• పెనమలూరు • కంకిపాడు • ఉయ్యూరు

## తాడిగడపలో విద్యుత్ కోత నేడు

**తాడిగడప (పెనమలూరు) :** తాడిగడప గ్రామంలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామపరిధిలోని పద్మజానగర్, విద్యానగర్ కాలనీ, శ్రీనివాసనగర్ కట్ట, కార్మికనగర్, బందరుకాల్వ రెండు వైపుల, కట్టలపైన బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## బడికి వెళ్లిన బాలుడి అదృశ్యం

**యనమలకుదురు (పెనమలూరు) :** యనమలకుదురులో ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న తన కుమారుడు అదృశ్యమైనట్లు తండ్రి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యనమలకుదురు ఇందిరానగర్‌కు చెందిన మహ్మద్ జానీ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం స్నేహితులతో కలిసి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. స్నేహితులను ఆరా తీయగా మధ్యాహ్నం వంట్లో బాగోలేదని ఇంటికి వెళుతున్నానని చెప్పినట్లు తెలిపారు. ఆచూకీ కోసం పలుచోట్ల వెతికినా కనిపించక పోవడంతో అతని తండ్రి బాషా పోలీసులను ఆశ్రయించాడు. కేసు విచారిస్తున్నారు.

## కానూరులో పాడిగేదె మాయం

**కానూరు (పెనమలూరు) :** రైతు ఇంటి పశువుల చావిడిలో కట్టివేసిన పాడిగేదెను రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తి మాయం చేసిన సంఘటన కానూరులో గురువారం రాత్రి జరిగింది. కానూరుకు చెందిన జి.శ్రీనివాసరావు పశువులను మేపుకొంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన ఇంటి చావిడిలో కట్టివేసిన రూ.80 వేల విలువ కలిగిన చూడిగేదె శుక్రవారం ఉదయం లేచి చూసే సరికి మాయం కావడంతో రైతు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేశారు.

## మహిళపై నలుగురి దాడి

**గోసాల (పెనమలూరు) :** కుటుంబ కలహాల కారణంగా మహిళపై నలుగురు దాడి చేసిన ఘటన గోసాలలో జరిగింది. గోసాల ఈదులడొంకకు చెందిన శీలం దుర్గ, శీలం దుర్గారావు మధ్య కుటుంబ కలహాలున్నాయి. దాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి దుర్గ ఇంటికి దుర్గారావు, భవాని శివమ్మ, నాగమణి వచ్చి ఘర్షణ పడి దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదుపై నలుగురిపై కేసు నమోదు చేశారు.

## కుట్టుమెషీన్లు అందజేత

**పోరంకి (పెనమలూరు) :** శ్రావణ శుక్రవారం సందర్భంగా కానూరుకు చెందిన నలుగురు మహిళలకు మంచినేని వెంకటరత్నం చారిటీస్ కుట్టుమెషీన్లు అందజేసింది. ఈ సందర్భంగా చారిటీస్ ఛైర్మన్ మంచినేని పరమేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే ఆ కుటుంబానికి కష్టాలే వుండవన్నారు. కార్యక్రమంలో బొర్రా కృష్ణ, బొగ్గవరపు శ్రీనివాసరావు, తోటకూర సుబ్బారావు, చంటి, శేఖర్ పాల్గొన్నారు.

## కానూరులో విద్యుత్ కోతలు నేడు

**కానూరు (పెనమలూరు రూరల్) :** కానూరు పరిధిలోని ఆటోనగర్ బస్‌టెర్మినల్ రోడ్డు, యుసీటి టీ స్టాల్ సెంటర్, జేఆర్డీ ఫీడర్ 1 పరిధిలోని కోగంటి స్టీల్స్, కొత్త ఆటోనగర్ ప్రాంతాల్లో శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ నిమిత్తం సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుండెల్లో దాగివున్న ప్రేమను ఏం చేస్తారు

**బొప్పన భవకుమార్**

**గుణదల:** టీడీపీ నాయకలు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయగలరేమో గాని ఆయనపట్ల ప్రజల గుండెల్లో దాగివున్న ప్రేమను ఏంచేస్తారని తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ బొప్పన భవకుమార్ ప్రశ్నించారు. పటమట ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు జగన్ దిష్టిబొమ్మ శుక్రవారం దహనం చేసిన విషయమై భవకుమార్ స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ప్రచారంలో వైసీపీపై టీడీపీ ఎటువంటి అవాక్కుచవాక్కులు పేలకుండానే ప్రచారం చేస్తుందా అని అన్నారు. టీడీపీ నాయకలు ఇలాంటి చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చందన సురేష్, దామోదర్, ప ల్లెం రవి, శివశంకర్, పాల ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.



లాకుల వంతెన వద్ద కనకదుర్గమ్మ ఆలయం ఎదుట క్యూలో నిరీక్షిస్తున్న భక్తులు



కంకిపాడులో పూజల్లో పాల్గొన్న మహిళలు

# వరలక్ష్మీ నమోస్తుతే

● శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు

**యనమలకుదురు (పెనమలూరు రూరల్) :** యనమలకుదురు లాకుల వంతెన వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేకువజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ని దర్శించుకున్నారు. భక్తులు అత్యధికంగా పాల్గొనడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయలం ఎదుట క్యూలో నిరీక్షించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకుడు ఎస్.కోటేశ్వరశర్మ, ఈవో ఎల్.సత్యవతి, దాత గాలి సత్యనారాయణ భవానీ భక్త బృందం పాల్గొన్నారు.

### కొబ్బరి చెక్కల పాట రూ.42 వేలు

కనకదుర్గమ్మకు భక్తులు మొక్కుల నిమిత్తం ఏడాది నుంచి సమర్పించిన కొబ్బరి చెక్కలను వేలపాటం నిర్వహించగా భవానీ భక్తబృందం వారు రూ.42 వేలకు దక్కించుకున్నట్లు ఈవో సత్యవతి తెలిపారు.

### కంకిపాడు మండలంలో శ్రావణ శోభ

**కంకిపాడు :** శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండలంలో శ్రావణ శోభ నెలకొంది. గృహాల్లో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని గ్రామాల్లో మహిళలు విశేష పూజలు నిర్వహించారు.



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లత

## 150 మందికి వైద్యపరీక్షలు

**ఉయ్యూరు :** యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు, లతా డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో 14వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వార్డు కౌన్సిలర్ ఎన్.లక్ష్మి శిబిరాన్ని ప్రారంభించగా మధుమేహ వ్యాధి లక్షణాలు, వ్యాధికి కారణాలను డాక్టర్ లత, కమల్‌రాజేష్ తెలియజేసి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యసూత్రాలు వివరించారు. ట్రస్టు సభ్యులు సతీష్, దుర్గారావు, సులేమాన్ సేవలందించారు. యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను స్థానికులు కొనియాడారు.



## ఉయ్యూరు రైతుబజార్‌లో కూరగాయల ధరలు

| | | |
|---|---|---|
| టమాటా | కిలో | రూ.33 |
| వంకాయలు | | రూ.32/24 |
| బెండకాయలు | | రూ. 18 |
| మిర్చి | | రూ.25 |
| కాకరకాయలు | | రూ.16 |
| బీరకాయలు | | రూ.8 |
| క్యాబేజి | | రూ.14 |
| క్యారెట్ | | రూ.49 |
| దొండకాయలు | | రూ.14 |
| బంగాళదుంపలు | | రూ.14 |
| ఉల్లిపాయలు | | రూ.19 |
| గోరుచిక్కుడు | | రూ.20 |
| దోసకాయలు | | రూ.17 |
| సొరకాయలు | | రూ.9/7 |
| పొట్లకాయ | | రూ.12/10 |
| అరటికాయ | ఒకటి | రూ. 8/7 |
| చామదుంపలు | కిలో | రూ.26 |
| ములగకాయ | ఒకటి | రూ.5/4 |
| ఆకుకూరలు | కట్ట | రూ.2 |
| వంకాయలు | కిలో | రూ. 25 |
| బీట్‌రూట్ | | రూ.25 |
| కీరదోస | | రూ.21 |
| బీన్స్ | | రూ.48 |
| క్యాప్సికమ్ | | రూ.47 |
| చిరుగడ దుంప | | రూ.22 |
| కొత్తిమీర కట్ట | | రూ.10 |
| పుదీనా | | రూ.3/7 |
| ముల్లంగి | | రూ.7 |
| బజ్జీమిర్చి | | రూ. 18 |
| నిమ్మకాయలు | డజను | రూ.12/10 |
| కోడిగుడ్డు | ఒకటి | రూ.3-25 |

# రేషన్ డీలర్ల దరఖాస్తుల ఆహ్వానం

**పెనమలూరు :** మండలంలో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాల డీలర్ల నియామాకం కోసం దరఖాస్తు చేసుకోదలచిన వారు ఈనెల పదో తేదీ లోపు చేసుకోవాలని తహసీల్దార్ వి.మురళీకృష్ణ శుక్రవారం పేర్కొన్నారు. దరఖాస్తుదారుడు 1, ఆగస్టు 2017 నాటికి 18 ఏళ్లు పైబడి, 40 ఏళ్ల లోపు వయస్సు కలిగి, పదో తరగతి పాసై వుండాలన్నారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులను అనుసరించి చౌకధరల దుకాణాల ఎంపికను పారదర్శకంగా నిర్వహించడానికి రాత పరీక్ష నిర్వహించి ఎక్కువ మార్కులు పొందిన ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) నిర్వహించి, నియామకం చేస్తారని పేర్కొన్నారు. రాత పరీక్షలో 80 మార్కులకు కనీసం 20 వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు అర్హులని తెలిపారు. దరఖాస్తుదారుడు 20వ తేదీ నిర్వహించే రాత పరీక్షకు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో 21వ తేదీన సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

## గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కట్టెల పొయ్యిపై వంట




**పటమట:** వంట గ్యాస్ సబ్సిడీని పూర్తిగా రద్దు చేసే వరకు నెలకు రూ. 4 చొప్పున ధరలను పెం చాలని కేంద్ర ప్రభు త్వం తీసుకున్న నిర్ణ యాన్ని వెనక్కి తీసు కోవాలని ఐద్వా తూర్పు నగర కార్య దర్శి టి. లక్ష్మి డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుదలను నిరసిస్తు శుక్రవారం రామలింగేశ్వర నగర్‌లోని పడవుల రేవు సెంటర్ వద్ద రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్యుడి నెత్తిమీద గ్యాసు బండ వేసి మరింత భారాన్ని పెంచిందన్నారు. ఇప్పటికైనా నిర్ణయాన్ని ఉపసంహరించుకోక పోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# అర్హులకు పక్కా గృహాల నిర్మాణం



సమావేశంలో మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్

**కంకిపాడు :** అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ వసతి కల్పించేందుకు పక్కా కార్యాచరణ రూపొందిస్తున్నా యని గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం 'గృహ నిర్మాణంపై అవగాహన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికార సర్వేలో కంకిపాడులో సుమారు 800 మందికి పక్కా గృహాలు లేవని నమోదు అయిందన్నారు. వారిలో అనర్హులు, చనిపోయిన వారు, గ్రామం విడిచి వెళ్లిన వారి పేర్లను తొలగించినట్లు తెలిపారు. మిగిలిన వారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్ ద్వారా గృహ నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి గ్రామంలో సుమారు 400 ఇళ్లకు అనుమతి లభించిందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సదస్సులో ఇన్‌చార్జ్ ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ, సర్పంచ్ వజ్రకుమారి, కార్యదర్శి ఐ.సుధాకర్ బాబు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు
# సద్వినియోగ పర్చుకోండి

**● గొడవర్రు సర్పంచ్ భానుప్రసాద్**

**గొడవర్రు (కంకిపాడు) :** 'మీఇంటికి-మీభూమి 'పేరుతో గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పరుచుకోవాలని గొడవర్రు సర్పంచ్ కోనేరు భానుప్రసాద్ అన్నారు. మండలంలోని గొడవర్రు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం 'మీ ఇంటికి-మీభూమి' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. సదస్సుల్లో స్వీకరించిన అర్జీలపై నిర్ధారిత కాలవ్యవధిలో చర్యలు చేపడతామని తాహసీల్దార్ ఎల్లారావు అన్నారు. సదస్సులో గ్రామ రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ భాను ప్రసాద్, తాహసీల్దార్ ఎల్లారావు



రాఖీ బంధన్ మహోత్సవంలో మాట్లాడుతున్న బ్రహ్మకుమారి భారతి

## ప్రేమానురాగాలకు ప్రతీక
# రక్షాబంధన్

**● బ్రహ్మకుమారి భారతి**

**ఉయ్యూరు :** ప్రేమానురాగాలకు రక్షాబంధనం ప్రతీక అని బ్రహ్మకుమారి భారతి అన్నారు. స్థానిక బ్రహ్మకుమారి ఈశ్వరీయవిశ్వవిద్యాలయ కేంద్రంలో శుక్రవారం రక్షాబంధన్ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోదర, సోదరీమణుల ప్రేమ, వాత్సల్యం, అనురాగాలకు రక్షాబంధన్ చిహ్నమన్నారు. ధనలక్ష్మి, మాధవి, పావని, మౌనిక రక్షాబంధన్‌పై మాట్లాడారు.

## తాగునీటి పైపులైన్లు ఏర్పాటు

**కానూరు (పెనమలూరు రూరల్) :** కానూరులో ధ్వంసమైన పాత తాగునీటి పైపులైన్లను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులైన్లను శుక్రవారం ఏర్పాటు చేశారు. కృష్ణానగర్, మైత్రినగర్ పరిసర ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేశారు. పంచాయితీ కార్యదర్శి అప్పలనరసమ్మ పనులను పర్యవేక్షించారు.



తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయిస్తున్న కార్యదర్శి అప్పలనరసమ్మ

# చట్టాలపై అవగాహన తప్పనిసరి

**● ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఎం.పి.సన్నిధిరావు**

**కుందేరు (కంకిపాడు) :** వృద్ధులు, చిన్నారులు, మహిళల సంరక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఎం.పి.సన్నిధిరావు అన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో కుందేరులో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వృద్ధులపట్ల నిర్లక్ష్యంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చిన్నారులు, మహిళల సంరక్షణకు కూడా న్యాయశాఖ చట్టాలు రూపొందించిందని చెప్పారు. చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరముందని చెప్పారు.

అదేవిధంగా ఇటీవల మాదక ద్రవ్యాలు వినియోగంపై అధిక ప్రచారం జరుగుతోందని, అటువంటి వాటికి చిన్నారులు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మారెడ్డి ఉదయ్‌కుమార్, న్యాయవాదులు పి.రాము, కె.శివయ్య, న్యాయసేవా సహాయకుడు చిట్టూరి సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ అయూబ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శనివారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న శనివారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

# వరాలివ్వుమా.. వరలక్ష్మి

- ఘనంగా వరలక్ష్మీ వ్రతం
- మహాలక్ష్మికి భక్తజనం జేజేలు
- అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు
- వాసవీ మాతకు అభిషేకం



చిట్టినగర్‌లోని పద్మావతి దేవి



వరలక్ష్మిగా మహాలక్ష్మి



విజయదుర్గాదేవికి నోట్లతో అలంకారం

**చిట్టినగర్ :** వరాలివ్వుమా.. వరలక్ష్మి అంటూ శ్రావణ శుక్రవారం రోజు అమ్మవారిని మహిళలు విశేషంగా కొలిచారు. ఆలయాల క్యూమార్గాలు ఆధ్యాత్మిక తరంగాలయ్యాయి. అష్టైశ్వర్య ప్రదాయిని అంటూ వరలక్ష్మిని స్తుతించారు. శ్రావణ శుక్రవారం.. వరలక్ష్మీ వ్రతం కావడంతో తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు తరలివెళ్లారు. చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతిని అర్చకుడు రత్నమాచార్యులు గాజులతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. మహాలక్ష్మిని అర్చకులు అమరలింగేశ్వర ప్రసాదశర్మ, సుబ్రహ్మణ్యశర్మ వరలక్ష్మి అలంకారంలో పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పోతిన బేసికంఠేశ్వరుడు, బోగవల్లి శ్రీధర్, పిళ్లా శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కొత్తపేట గంగానమ్మ

### కొత్తపేట గంగానమ్మ ఆలయంలో

కొత్తపేట గంగానమ్మ ఆలయంలో గంగానమ్మ, మంగళగౌరి , శాంభవిని వరలక్ష్మీ దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు వాండ్రాసి సాధురావు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



మహిళల కుంకుమార్చన

### విజయదుర్గ ఆలయంలో..

పాలఫ్యాక్టరీ చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ సమీపంలోని విజయదుర్గ రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గను శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

### గట్టెనక..

**కబేళా :** గట్టు వెనుక ప్రాంతంలో పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఊర్మిళానగర్ పోలేరమ్మ తల్లి ఆలయానికి తెల్లవారు జాము నుంచి భక్తులు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో కుంకుమార్చనలు చేశారు.



## వాసవి కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక అభిషేకం

**వన్‌టౌన్ :** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కన్యకాపరమేశ్వరి అన్నసత్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరికి శుక్రవారం ప్రత్యేక అభిషేకం, పుష్పార్చన, లలితా సహస్రనామ పారాయణం, అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉదయం 8 గంటలకు అమ్మవారికి 27 ద్రవ్యాలతో అభిషేకం, ఉదయం 9 గంటలకు అమ్మవారు వరలక్ష్మిగా దర్శనమిచ్చారు. సాయంత్రం 5 గంటలకు 1,108 కలువ పూలతో పుష్పార్చన కార్యక్రమం జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పునీతులయ్యారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్నసత్రం కమిటీ అధ్యక్షుడు బయన హరేశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ నందిపాటి నారాయణరావు, వి.ప్రసాద్, ఎం.వెంకట సుబ్బారావు, డి.శంకరరావు, కె.యజ్ఞనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

## అర్హులకు పింఛన్లు

**విద్యాధరపురం :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు వివిధ రకాల పింఛన్లు మంజూరు చేస్తోందని 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా అన్నారు. శుక్రవారం భవానీపురంలో అర్హులకు మంజూరైన వివిధ రకాల పింఛన్లను కార్పొరేటర్ షేక్ హబీబుల్లా రంగూన్ సాహెబ్ వీధిలోని కమ్యూనిటీ హాల్లో పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ హామీల్లో భాగంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి విడతలవారీగా పింఛన్లు మంజూరవుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ వహీద్, పార్టీ నేత జీఎస్‌ఆర్, బిల్ కలెక్టర్ సుధ తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లు అందజేస్తున్న కార్పొరేటర్ హబీబుల్లా



పనులు పరిశీలిస్తున్న అధికారులు

## శరవేగంగా డ్రెయిన్ పనులు

**కబేళా :** కాల్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 29 డివిజన్‌లోని పిలిఢెల్ఫియా చర్చి రోడ్డులో జరుగుతున్న డ్రెయిన్ పనులను డి.ఇ. రవి శుక్రవారం పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ జూలై నుంచి డ్రెయిన్ పనులు ప్రారంభించారన్నారు. రెండు వైపులా డ్రెయిన్ పొడవు 275 మీటర్లు, అడుగు వెడల్పున నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇవి దాదాపుగా పూర్తవుతున్నాయని చెప్పారు. మొత్తం రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.34 లక్షలు మంజూరయ్యాయన్నారు. వర్షాల కారణంగా పనులకు కొంత ఇబ్బంది కలిగిందని తెలిపారు. తారు రోడ్డు నిర్మాణం కూడా త్వరలో చేపడతామన్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు తారు రోడ్డు, డ్రెయిన్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎ.ఇ. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**చిట్టినగర్ :** వంట గ్యాస్ సిలిండర్ ధరను ప్రతి నెలా రూ. 4 చొప్పున పెంచేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పశ్చిమ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయవాగు నుంచి నెహ్రూబొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, సీపీఎం నగర నేత బోయి సత్యబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తి వేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. దానిలో భాగంగా ధర పెంపు నిర్ణయం తీసుకుందన్నారు. ఒక్క సారి పెంచితే వ్యతిరేకత వస్తుందనే భయంతో విడతలవారీగా భారాలను మోపేందుకు చూస్తోందన్నారు. గ్యాస్ ధరలను పెంచి మహిళలను కట్టెల పొయ్యికే పరిమితం చేస్తోందన్నారు. కార్యక్రమంలో నేతలు ఎల్.మోహన్, హరిప్రసాద్, సూరిబాబు, చిన్న గురవప్ప పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలకు మోక్షమెప్పుడో..!


పాలఫ్యాక్టరీ సమీపంలో వీఎం రంగా స్కూల్ వద్ద ధ్వంసమైన కాలువ

**చిట్టినగర్ :** పాతబస్తీలోని పలు డివిజన్లలో సైడ్‌డ్రెయిన్లకు మోక్షం కలగడంలేదు. ఇవి శిథిలావస్థకు చేరుకోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. గతేడాది పుష్కరాల సమయంలో పాతబస్తీలో సైడ్‌డ్రెయిన్లను మరమ్మతులు చేస్తారనుకుంటే అధికారులు పైపై మెరుగులు దిద్దారు. ప్రధాన రహదారులపై కనిపించిన చోట మాత్రమే తూతూ మంత్రంగా రోడ్లను నిర్మించి కాల్వలను వదిలేశారు. మురుగు కంపుతోపాటు, సాయంత్రమైతే దోమల విజృంభణతో స్థానికులు నరకయాతన పడుతున్నారు.

### 30వ డివిజన్‌లో...

30వ డివిజన్‌లో పలుచోట్ల పూర్తిగా సైడ్ డ్రెయిన్లు లేకపోవడంతో స్థానికులు నానా అవస్థ పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా, చిన్నపాటి వ్యర్థాలు అడ్డుపడినా కాల్వలు సక్రమంగా లేక పోవడంతో అవి పొంగుతున్నాయి. ముఖ్యంగా కేటీరోడ్డు కె.ఎల్.రావు ఆర్చి ఎదురుగా, జారుడు బండ ప్రాంతంలో, నాగమ్మ సత్రం వద్ద రోడ్డుపైకి మురుగు చేరుతోంది.

### 31వ డివిజన్‌లో...

31వ డివిజన్‌లోని కేటీరోడ్డు మరుపిళ్ల చిట్టి పార్కు, కుమ్మరి వీధుల్లో, ఎనిమిదో లైన్ శివారులో కాల్వలు రోడ్ల ఎత్తుకంటే తక్కువగా ఉన్నాయి. దీంతో మురుగు పొంగి రోడ్లపైకి చేరుతోంది. మురుగు ముప్పు ఎదురవుతోంది.

### 35వ డివిజన్‌లో..

కొత్తపేట బెజ్జాలమేడ వీధిలో కొన్నేళ్లుగా సైడ్‌డ్రెయిన్లు సక్రమంగా లేవు. దీనికితోడు యూజీడీ పైపులైన్ల ఏర్పాటుకు రోడ్డు తవ్వారు. దీంతో వాహనచోదకులు, పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు.

### 36వ డివిజన్‌లో..

వించిపేట, పంజాసెంటర్, మహంతీపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు పోయేందుకు నైజాంగేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రధాన డ్రెయిన్ పూర్తిగా ధ్వంసమైంది. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మాణం చేయడంతో చాలా వరకు ధ్వంసమైంది.

ప్రస్తుతం అదే ప్రాంతంలో రైల్వే ట్రాక్ కింద నుంచి ఇటీవలే సుమారు రూ.12కోట్ల వ్యయంతో నైజాంగేటు ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్‌కు సంబంధించి నిర్మాణం చేశారు. దానికి అనుసంధానంగా ఉన్న సైడ్ డ్రెయిన్లు నిర్మించకపోవడంతో పరిస్థితి యథావిధిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాతబస్తీ ప్రాంతంలో కాల్వలకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.


కేటీ రోడ్డులో జారుడుబండ వద్ద..


హాస్టల్ వీధిలో..


మరుపిళ్ల చిట్టి పార్కు సమీపంలో..


ఎస్‌ఏఎస్ కళాశాల ఎదురుగా


షాహీ మసీదు ఎదురుగా


చిట్టినగర్ జంక్షన్‌లో

## పిటిషన్లను పరిశీలించి పరిష్కరించండి : కమిషనర్ నివాస్

**చిట్టినగర్ :** పిటిషన్లను పరిశీలించి పరిష్కరించాలని వీఎంసీ కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్కిల్-1 కార్యాలయంలో శుక్రవారం పిటిషన్ అదాలత్ జరిగింది. నియోజకవర్గానికి చెందిన సుమారు 20మంది వివిధ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. జక్కంపూడి హౌసింగ్ కాలనీలో మూడో అంతస్తులో ఫ్లాట్ కేటాయించారని తనకు ఓ దివ్యాంగ కుమారుడు ఉన్నారని అతన్ని తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించాలని కమిషనర్‌ను కోరారు. స్పందించిన ఆయన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. పలువురు వితంతు, వికలాంగ పించన్లకు దరఖాస్తు చేసుకోగా వాటిని ఆన్‌లైన్ చేసి త్వరితగతిన వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. 29, 37 డివిజన్లలో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు సంధ్యారాణి, ఆదిలక్ష్మి వినతి పత్రాల అందజేశారు. పలువురు కాంట్రాక్టర్లు తమకు రావాల్సిన బిల్లులు విడుదల చేయాలని కమిషనర్‌ను కోరారు. ఆ కార్యక్రమంలో సిటీ ప్లానర్ లక్ష్మణరావు, ఈఈ కోటేశ్వరావు, హెల్త్ ఆఫీసర్ రాజు, ఏసీ అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్లిక్.. పోస్ట్

Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

## మెరక చేశారు



మరుపిళ్ల చిట్టి పార్కులో ఎర్రమట్టితో మెరక (ఇన్‌సెట్‌లో) మెరక చేయకముందు

**చిట్టినగర్ :** మరుపిళ్ల చిట్టి పార్కులో పల్లంగా ఉన్న ప్రాంతంలో వీఎంసీ అధికారులు ఎర్రమట్టి వేసి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఎర్రమట్టితో మెరక చేయించి మొక్కలు నాటడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## రోడ్డుపై భవన శిథిలాలు, మట్టికుప్ప


జోజినగర్ కమ్యూనిటీ హాల్ రోడ్డులో మట్టికుప్ప

**కబేళా :** అంతర్గత రోడ్డులో మట్టి కుప్పను అడ్డుగా వేయడంతో స్థానికులు నానా అవస్థ పడుతున్నారు. జోజినగర్ కమ్యూనిటీ హాల్ రోడ్డులో భవన శిథిలాలు, మట్టి కుప్పను రోడ్డుపై అడ్డుగా వేశారు. నెల గడుస్తున్నా రోడ్డుపై అడ్డుగా ఉన్న మట్టి కుప్పను తీయకుండా అలాగే ఉంచారు. డ్రెయిన్‌పై మట్టికుప్పను వేశారు. దీంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. చిన్నపాటి రోడ్డు కావడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. రాత్రి పూట మట్టికుప్ప, రాళ్లు కనపడక వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 29 డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌ను వివరణ కోరగా దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపామన్నారు. అయినా స్పందించలేదని, చెత్త తీసే అవకాశం కనిపించడం లేదన్నారు.

## కంప్యూటర్‌పై శిక్షణతో జీవనోపాధి

**అజిత్‌సింగ్‌నగర్ :** దేశంలో టెక్నాలజీ దూసుకుపోతున్న తరుణంలో కంప్యూటర్ శిక్షణ యువత జీవనోపాధి మెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని మునిసిపల్ కమిషనర్ జె. నివాస్ అన్నారు. 53వ డివిజన్ రామకృష్ణాపురంలో గొట్టుముక్కల వెంకటరామరాజు కమ్యూనిటీ భవనంలో జాతీయ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నగరపాలకసంస్థ నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణలో కొత్త బ్యాచ్ శిక్షణ తరగతులను డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావుతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పాటు 53వ డివిజన్ టీడీపీ నేతలు గరిమెళ్ల చిన్నాచౌదరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శనివారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.

## ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



# కంప్యూటర్‌పై శిక్షణతో జీవనోపాధి

● నగరపాలక సంస్థ కమిషనర్ నివాస్

**అజిత్‌సింగ్‌నగర్ :** దేశంలో టెక్నాలజీ దూసుకుపోతున్న తరుణంలో కంప్యూటర్ శిక్షణ.. యువత జీవనోపాధి మెరుగునకు ఎంతగానో దోహదపడుతుందని మునిసిపల్ కమిషనర్ జె. నివాస్ అన్నారు. 53వ డివిజన్ రామకృష్ణాపురంలో గొట్టుముక్కల వెంకటరామరాజు కమ్యూనిటీ భవనంలో జాతీయ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నగరపాలకసంస్థ నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణలో కొత్త బ్యాచ్ శిక్షణ తరగతులను డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావుతో కలసి శుక్రవారం ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ రమణారావు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం, కార్పొరేషన్ తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పాటు 53వ డివిజన్ టీడీపీ నేతలు గరిమెళ్ల చిన్నాచౌదరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### టీడీఆర్ బాండ్ల పంపిణీ

దేవినగర్‌లో రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా స్థలాలు అందజేసిన 9 మందికి కమిషనర్ నివాస్ శుక్రవారం టీడీఆర్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రమణారావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న కమిషనర్ నివాస్, డిప్యూటీ మేయర్ రమణారావు

## మధురానగర్‌లో కృష్ణాష్టమికి ఏర్పాట్లు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, నిర్వాహక కమిటీ చైర్మన్ ఎస్‌పి శ్రీనివాసయాదవ్ తదితరులు

**మధురానగర్ :** కృష్ణాష్టమి వేడుకల ఏర్పాట్లు మధురానగర్‌లో చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 15న కృష్ణాష్టమి సందర్భంగా వేడుకల ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహక కమిటీ తరపున కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, కమిటీ చైర్మన్ ఎస్‌పి శ్రీనివాసయాదవ్ తెలిపారు. మెయిన్ రోడ్డులో వేడుకలు నిర్వహించే వేదిక వద్ద శుక్రవారం వారు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు గోపూజతో మొదలయ్యే వేడుకల్లో శ్రీకృష్ణపూజ, తులసి పూజ, పదిన్నరకు మహిళకు ముగ్గుల పోటీలు, 12 గంటలకు అన్నసమారాధన, 5 గంటలకు ఉట్టి కొట్టుడు, 6గంటలకు గంగిరెద్దులాట, చెక్కభజన, కోలాటం, సంగీత కచేరి, నాగినీ, కోయ డ్యాన్స్, కూచిపూడి నృత్యం, భరత నాట్యం, కోటకొమ్మలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 8 గంటలకు స్వామి వారి లడ్డు ప్రసాదం వేలం నిర్వహిస్తామన్నారు. ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ఇస్తామన్నారు. ఈ ఏడాదితో 10 సంత్సరాలు పూర్తికావడంతో కృష్ణాష్టమి అంటే మధురానగర్‌లోనే అనే విధంగా గుర్తుకు వచ్చేలా భారీగా వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సత్కారం..



అర్బన్ తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన తాడి శకుంతలను అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో అర్బన్ టీడీపీ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ కోగంటి రామారావు, సెంట్రల్ కార్యాలయ ఇన్‌చార్జ్ కళ్లే నాగేశ్వరరావు సత్కరించారు. కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గండూరి మహేష్, సెంట్రల్ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

-అజిత్‌సింగ్‌నగర్

## తప్పుడు ప్రచారం చేస్తే సహించం

**పాయకాపురం :** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, జగన్‌ను రౌడీ, గూండాతో పోలిస్తే సహించబోమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గం నేతలు హెచ్చరించారు. పాయకాపురంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఆ పార్టీ నగర అధికార ప్రతినిధి బీహెచ్‌ఎస్‌వీ జానారెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో తమనేత జగన్ మాటలను టీడీపీ నేతలు వక్రీకరిస్తున్నారన్నారు. ఈ సాకుతో రాష్ట్రంలో జగన్ దిష్టిబొమ్మలను దహనం చేయడం అన్యాయమన్నారు. సమావేశంలో పార్టీ అర్బన్ బీసీ సెల్ అధ్యక్షుడు బోను రాజేష్, ఎ.ఉదయ్‌శంకర్, బల్లం కిశోర్, టెక్యం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌పై చర్యలు తీసుకోవాలి

### ఎస్‌ఎన్‌పురం స్టేషన్‌లో టీడీపీ నేతల ఫిర్యాదు

**సత్యనారాయణపురం/అజిత్‌సింగ్‌నగర్ :** నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తూ ముఖ్యమంత్రినే కాల్చి చంపేయాలంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి వ్యాఖ్యానించడం అతని అహంకారానికి నిదర్శనమని 47వ డివిజన్ కార్పొరేటర్ గండూరి మహేష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని దూషించిన జగన్‌పై చర్యలు తీసుకోవాలని సత్యనారాయణపురం పోలీసులకు శుక్రవారం టీడీపీ 47వ డివిజన్ నేతలు ఫిర్యాదు చేశారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లిన నాయకులు అనంతర సీఐ ఎం సత్యనారాయణకు ఫిర్యాదును అందజేశారు. మహేష్ మాట్లాడుతూ జగన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణపురం శివాలయం చైర్మన్ నాళం సుధాకర్, పార్టీ డివిజన్ కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలని ప్రతిపక్ష నేత జగన్ వ్యాఖ్యానించడంపై సెంట్రల్ టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయం వద్ద జగన్ గజదొంగ అంటూ ఫ్లెక్సీతో నిరసన కార్యక్రమం చేపట్టి పైపులరోడ్డు సెంటర్‌లో తగలబెట్టారు.



సీఐ సత్యనారాయణకు ఫిర్యాదు ఇస్తున్న కార్పొరేటర్ గండూరి మహేష్

ఈ కార్యక్రమంలో అర్బన్ తెలుగుమహిళా అధ్యక్షురాలు తాడి శకుంతల, నేతలు నందెపు జగదీష్, గొట్టుముక్కల రఘురామరాజు, గంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అర్బన్ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యాన శ్రావణ శుక్రవారం పూజలు చేసిన మహిళలకు గులాబీలు అందించి, జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేయాలని కోరారు.

### జగన్‌కు మతిభ్రమించింది

**విజయవాడ, సెంట్రల్ :** అధికారం దక్కదని నిర్ధారణకు వచ్చిన వై.ఎస్. జగన్ మతి భ్రమించి పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని, ప్రజల్ని రెచ్చగొట్టి రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని తెలుగు యువత అర్బన్ అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీను అన్నారు. గురువారం నంద్యాల సభలో వైఎస్ జగన్.. సీఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యల్ని తెలుగు యువత తీవ్రంగా ఖండిస్తోందన్నారు. శుక్రవారం మాచవరంలోని అర్బన్ తెలుగు యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కాట్రగడ్డ శ్రీను మాట్లాడుతూ జగన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు బెజవాడ నజీర్, యువ నేతలు జలసూత్రం శ్రీనివాస్, షేక్ నాగూర్, వెల్లంకి టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ హోంలో స్నేహితుల దినోత్సవం

**విజయవాడ, సెంట్రల్ :** విద్యార్థి దశ నుంచే సేవానిరతిని కలిగి ఉండటం భవిష్యత్తులో సేవాభావం పెంపొందడానికి దోహదపడుతుందని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మండవ అనురాధ అన్నారు. ఆగస్టు ఆరో తేదీ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని నలంద కళాశాల విద్యార్థులు, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు శుక్రవారం నవులూరులోని షరోన్ చిల్డ్రన్స్ హోంకి వెళ్లి అక్కడ ఉన్న పిల్లలతో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. వారితో ఆటలాడి, పాటలు పాడి వారి మనస్సుల్లో ఆనందాన్ని నింపారు. వారికి మిఠాయిలు పంచారు. స్టేషనరీ అందించారు. స్నేహితుల దినోత్సవ జ్ఞాపికగా వారికి అవసరమైన కుట్టుమెషిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. వెంకటేశ్వరరావు, 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



నవులూరులోని చిల్డ్రన్స్ హోంలో చిన్నారుల మధ్య స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న నలంద డిగ్రీ విద్యార్థులు

## 7నుంచి సంతోషిమాత జయంతి ఉత్సవాలు

పాయకాపురం : రాధానగర్‌లోని శ్రీ సంతోషిమాత ఆలయంలో ఈ నెల ఏడో తేదీ నుంచి సంతోషిమాత జయంతి ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు చిన్ని చిట్టిబాబు తెలిపారు. ఆలయ ఆవరణలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆరోజు ఉదయం ఐదు గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం జరుగుతాయని చెప్పారు. ఎనిమిదో తేదీ అమ్మవారి అలంకరణలు, రథోత్సవం, తొమ్మిదో తేదీ మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు సీహెచ్ లక్ష్మీ, మార్కండేయులు, సి.నాగేశ్వరరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వరాలివ్వుమా.. వరలక్ష్మి


చిట్టినగర్‌లోని పద్మావతి దేవి


వరలక్ష్మిగా మహాలక్ష్మి

చిట్టినగర్ : వరాలివ్వుమా.. వరలక్ష్మి అంటూ శ్రావణ శుక్రవారం రోజు అమ్మవారిని మహిళలు విశేషంగా కొలిచారు. ఆలయాల ప్రాంగణాలు ఆధ్యాత్మిక తరంగాలయ్యాయి. అష్టైశ్వర్య ప్రదాయిని అంటూ వరలక్ష్మిని స్తుతించారు. శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం కావడంతో తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు తరలివెళ్లారు. చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతిని అర్చకుడు రత్నమాచార్యులు గాజులతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. మహాలక్ష్మిని అర్చకులు అమరలింగేశ్వర ప్రసాదశర్మ, సుబ్రహ్మణ్యశర్మ వరలక్ష్మి అలంకారంలో పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పోతిన బేసికంఠేశ్వరుడు, బోగవల్లి శ్రీధర్, పిళ్లా శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● కొత్తపేట గంగానమ్మ ఆలయంలో గంగానమ్మ, మంగళగౌరి, శాంభవిని వరలక్ష్మీ దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు వాండ్రాసి సాదురావు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

● పాలఫ్యాక్టరీ చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ సమీపంలోని విజయదుర్గ రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విజయదుర్గను శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

### వరలక్ష్మీ వ్రతంతో సకల శుభాలు

విజయవాడ, సెంట్రల్ : శ్రావణ మాసం రెండో శుక్రవారం మహిళా లోకానికి పెద్ద పండుగని, ఆ రోజు వరలక్ష్మీ దేవిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని సుధాస్వామి అన్నారు. శ్రావణమాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీ షిర్డీనాగసాయి బాబా మందిరంలో నాగమానసాదేవిని వరలక్ష్మీ రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి చీరలు, రవికలు, పండ్లు, బెల్లంనేతితో తయారు చేసిన నైవేద్యాలతో యథాశక్తిగా పూజించారు. తోరాల పూజ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి మాట్లాడుతూ అమ్మవారిని భక్తితో పూజిస్తే సకల శుభాలతోపాటు ధన, వస్తువులు సమకూరుతాయని పేర్కొన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాన్ని శుభ్రం చేసి, ముగ్గులు వేసి, తోరణాలతో అలంకరించారు.

● పాయకాపురం : పాయకాపురం పరిధిలోని పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని కుంకుమ పూజలు జరిగాయి. శ్రావణ మాసంలో అత్యంత ప్రాముఖ్యమైన రోజు శుక్రవారం కావడంతో భక్తులు ఆలయాలకు పోటెత్తారు. తెల్లవారుజామునుంచే ప్రకాష్‌నగర్‌లోని కనకదుర్గ ఆలయం, రామాలయం, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, సుందరయ్యనగర్ రామాలయాలు, ఉడా కాలనీ ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.


కనకదుర్గ ఆలయంలో కుంకుమ పూజ


లెనిన్‌సెంటర్‌లో నాగమానసాదేవికి ప్రత్యేక పూజలు

## మురుగునీరు తాగేదెలా..?

● సీహెచ్ బాబూరావు


సింగ్‌నగర్‌లో ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

అజిత్‌సింగ్‌నగర్ : సింగ్‌నగర్‌లోని పలుప్రాంతాల్లో 20 రోజులుగా మురుగునీరు సరఫరా అవుతోందని, దుర్వాసన వస్తున్న నీటిని తాగేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యుడు సీహెచ్.బాబూరావు ఆందోళన వ్యక్తం చేశారు. సింగ్‌నగర్ 1 నుంచి 30 బ్లాకుల్లో శుక్రవారం సీపీఎం బృందం పర్యటించింది. స్థానికులు కుళాయిల నుంచి కొన్ని రోజులుగా మురుగునీరు సరఫరా అవుతుందని నేతల దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన బాబూరావు నీటి సరఫరా విభాగ అధికారులతో మాట్లాడారు. ప్రజలకు రక్షిత నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత వీఎంసీపై ఉందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రిజర్వాయర్ వద్ద ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డి. విష్ణువర్ధన్, కరోతి దుర్గారావు, పి.హరి స్థానిక నేతలు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డుకు తరలించకుండా చెత్తకు నిప్పు


వాంబేకాలనీలో చెత్తకు నిప్పుపెట్టడంతో వ్యాపిస్తున్న పొగ

పాయకాపురం : వాంబేకాలనీ రైల్వేట్రాక్ రోడ్డులో చెత్తకు నిప్పుపెడుతున్న పారిశుధ్య విభాగం సిబ్బంది స్థానికులను ఇబ్బందుల పాల్జేస్తున్నారు. ఈ ప్రాంతం మొత్తం పొగ వ్యాపించింది. పక్కనే చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఉన్నా అక్కడకు తరలించకుండా ఎక్కడి చెత్తకు అక్కడే నిప్పుపెట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను పారిశుధ్య సిబ్బంది పట్టించుకోవడం లేదని తరచూ నిప్పు పెట్టి వదిలేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలనీలో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## టీడీపీ అర్బన్ మహిళా విభాగ కార్యదర్శిగా మాధవీకృష్ణ



టీడీపీ అర్బన్ మహిళా విభాగానికి తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆ పార్టీ యువనేత దేవినేని అవినాష్‌కు ధన్యవాదాలు చెబుతున్న మాధవీకృష్ణ, అర్బన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బచ్చు మురళి

-మధురానగర్

## అర్హులకు పింఛన్లు

విద్యాధరపురం : రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు వివిధ రకాల పింఛన్లు మంజూరు చేస్తోందని 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా అన్నారు. శుక్రవారం భవానీపురంలో అర్హులకు మంజూరైన వివిధ రకాల పింఛన్లను కార్పొరేటర్ షేక్ హబీబుల్లా రంగూన్ సాహెబ్ వీధిలోని కమ్యూనిటీ హాల్లో పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ హామీల్లో భాగంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి విడతలవారీగా పింఛన్లు మంజూరవుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ వహిద్, పార్టీ నేత జీఎస్ఆర్, బిల్ కలెక్టర్ సుధ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ తొలగింపు



పాయకాపురం : డాక్టర్స్‌కాలనీలో రోడ్డుపై నిర్మించిన ఓ రేకులషెడ్డును టౌన్‌ప్లానింగ్ విభాగం సిబ్బంది శుక్రవారం తొలగించారు. స్థానికంగా జరుగుతున్న ఓ అపార్టుమెంట్ నిర్మాణానికి సంబంధించి సామగ్రి భద్రపరచుకునేందుకు దీన్ని నిర్మించారు. రోడ్డును ఆక్రమించి కట్టడంతో స్థానికుల ఫిర్యాదుపై తొలగించారు.



## ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ శనివారం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నంద్యాల ఎన్నికలపై జరిగే సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



## ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శనివారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఆటోనగర్ టెక్నీషియన్స్ సంఘం అధ్యక్షుడికి వినతిపత్రం అందజేస్తున్న అమరావతి కార్ మెకానిక్స్ సంఘం సభ్యులు

## సంఘం అభివృద్ధికి సహకరించండి

### అమరావతి కార్ మెకానిక్ సంఘ సభ్యులు

**భారతీనగర్ (ఆటోనగర్):** ఆటో మొబైల్ రంగంలో వివిధ సంఘాలకు మాతృసంస్థ ఆటోనగర్ టెక్నిషియన్స్ సంఘానికి రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికైన రాజనాల వెంకట రమణరావు (బాబ్జీ)కు అమరావతి కార్ మెకానిక్ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. తమ సంఘాన్ని ఏటీఏ అనుబంధ సంస్థ గుర్తించి, తమ సంఘం అభివృద్ధికి తోడ్పాటుకు సహకరించాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో గౌరవ సభ్యులు ఎస్‌కె.వల్లి, సంఘం అధ్యక్షులు టి.ఎస్. దివాకర్, కార్యదర్శి, ఎ.వెంకట లక్ష్మణరావు, కోశాధికారి, ఎస్.సత్యనారాయణ, ఎ.రామకృష్ణ, ఎస్‌కె.బాబు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ

## కట్టెల పొయ్యిపై వంట




కట్టెల పొయ్యిపై వంటచేస్తూ నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

**పటమట:** వంట గ్యాస్ సబ్సిడీని పూర్తిగా రద్దు చేసే వరకు నెలకు రూ. 4 చొప్పున ధరలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఐద్వా తూర్పు నగర కార్యదర్శి టి. లక్ష్మి డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుదలను నిరసిస్తు శుక్రవారం రామలింగేశ్వర నగర్‌లోని పడవుల రేవు సెంటర్ వద్ద రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సామాన్యుడి నెత్తిమీద గ్యాసు బండ వేసి మరింత భారాన్ని పెంచిందన్నారు. ఇప్పటికైనా నిర్ణయాన్ని ఉపసంహరించుకోక పోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు లక్ష్మీ కుమారి, ఆశ, దుర్గ, డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, కృష్ణ, సాయి, సీఐటీయు నాయకులు జి.కె. ప్రసాద్, నాగబాబు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే...

**పటమట:**

పటమటలోని అయ్యప్ప నగర్, మెగాటౌన్‌షిప్, రామధూత నగర్, ఎలక్ట్రిసిటీ కాలనీ, యనమలకుదురు లాకుల రోడ్డులో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలను ఏర్పాటు చేసే నిమిత్తం సరఫరానునిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

### మేయరు కోనేరు శ్రీధర్

**పటమట:** పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని మేయరు కోనేరు శ్రీధర్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం 9వ డివిజన్‌లోని రామబ్రహ్మం వీధి, ఆర్‌ఆర్ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. రహదారుల పక్కన చెత్త, వ్యర్థాలు గుట్టలకొద్దీ నిల్వ ఉండటాన్ని గమనించి అధికారులను మందలించారు. నగర పాలక సంస్థ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై శ్రద్ధ పెడుతోందన్నారు. ప్రజారోగ్య సిబ్బంది అందుకు సహకరించాలని సూచించారు. రహదారులపై బిల్డింగ్ మెటీరియల్, మట్టిగుట్టలు ఉంచిన ఆయా నివాసాల యజమానులకు జరిమానాలు విధించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. అలా చేయనట్లయితే శాఖా



చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశిస్తున్న మేయరు కోనేరు శ్రీధర్

పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోనేరు బాబ్జి, పాలెం దుర్గారావు, చలసాని కృష్ణ ప్రసాద్, ఈఈ ఐజాక్ ప్రభాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పుల్లారావు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలు కూలకుండా చర్యలు



కృష్ణవేణి రోడ్డులో వాలిపోయిన స్తంభాలు కూలిపోకుండా ఏర్పాటు చేసిన సపోర్ట్ పోల్స్

**పటమట:**

ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రామలింగేశ్వరనగర్ పడవుల రేవు వంతెన వైపు వెళ్లే మార్గంలో ఎడమ వైపు రహదారి పక్కన దర్శిపేట జంక్షన్ వరకు ఉన్న విద్యుత్ స్తంభాలు కూలిపోకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మార్గంలో పక్కకు వాలిపోయి ప్రమాదకరంగా ఉన్న

**ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్**

అన్ని స్తంభాలకు సపోర్ట్ పోల్స్ (ఇనుప స్తంభాలను) ఏర్పాటు చేశారు.

ఈ మార్గంలో ఉన్న డ్రెయినేజీ సైడు కాలువను స్ట్రాం వాటర్ పథకం క్రింద నిర్మించడానికి పూడిక తీసి వదిలేశారు. దీంతో రహదారి కోతకు గురైంది. రహదారి అంచులలో ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు వాలిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ముందు జాగ్రత్తగా చర్యలను తీసుకున్నారు.

# అనధికార పార్కింగ్‌పై ప్రత్యేక డ్రైవ్

**కృష్ణలంక :** కృష్ణలంక గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డులో అనధికార పార్కింగ్‌పై ట్రాఫిక్-2, కృష్ణలంక పోలీసులు సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల అనధికార పార్కింగ్‌లతో కృష్ణలంకలోని సర్వీసురోడ్డు రోజురోజుకు కుచించుకుపోతోంది. ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఈ రోడ్డుపై రాత్రి, పగలు తేడాలేకుండా పెద్ద సంఖ్యలో కార్లు, లారీలతో పాటు పలు భారీ వాహనాలను అనధికారికంగా పార్కింగ్ చేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు రోడ్డుపైనే బండ్లు పెట్టి వ్యాపారాలు చేస్తుండటంతో ఫీడర్‌రోడ్డు ఇరుకుగా మారుతోంది. వీటిపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ట్రాఫిక్ సీఐ మురళీ రామకృష్ణ, కృష్ణలంక సీఐ చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అనధికారికంగా పార్కింగ్ చేసిన పలు వాహనాల యజమానులకు జరిమానాలు విధించారు. రోజుల తరబడి రోడ్డుపైనే వుంచిన మరమ్మ



ఫీడర్‌రోడ్డులో అనధికార పార్కింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేస్తున్న కృష్ణలంక పోలీసులు

త్తులకు గురైన పలు వాహనాలను సీజ్ చేశారు. ఫీడర్‌రోడ్డులో ఎటువంటి అనధికార పార్కింగ్‌లకు పాల్పడినా, రోడ్డుమీద రాకపోకలకు అడ్డంగా ఎటువంటి వ్యాపారాలు నిర్వహించినా కఠినంగా వ్యవహరిస్తామని వారు హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సైలు జి.నరసింహారావు, పి.విజయకుమార్, కృష్ణలంక ఎస్సైలు శ్రీనివాసరావు, రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డ్రైవ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

**పటమట:** ఆటోనగర్‌లో ట్రాఫిక్ నియంత్రణకు నిర్వహిస్తున్న ట్రాఫిక్ డ్రైవ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని ఆటోనగర్ ఏటీవో అధ్యక్షుడు రాజనాల రమణారావు శుక్రవారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు లేఖను సమర్పించారు. ఉద్దేశ పూర్వకంగా కొంతమందిపై మాత్రమే కేసులు నమోదు చేస్తున్నారనిపేర్కొన్నారు. లారీలకు కేసులు రాస్తే వర్క్‌షాపుల నిర్వహణ, కార్మికుల మనుగడ దెబ్బతింటుందని తెలిపారు. ట్రాఫిక్ డ్రైవ్ పేరుతో కొందరిపై దాడులు చేయవద్దని ఆ లేఖలో పేర్కొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**పటమట:** నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి రూ 1,80,740 మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సహాయ నిధిని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.

## గుండెల్లో దాగివున్న ప్రేమను ఏం చేస్తారు

### బొప్పన భవకుమార్

**గుణదల:** టీడీపీ నాయకలు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయగలరేమో గాని ఆయనపట్ల ప్రజల గుండెల్లో దాగివున్న ప్రేమను ఏంచేస్తారని తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ బొప్పన భవకుమార్ ప్రశ్నించారు. పటమట ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు జగన్ దిష్టిబొమ్మ శుక్రవారం దహనం చేసిన విషయమై భవకుమార్ స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ప్రచారంలో వైసీపీపై టీడీపీ ఎటువంటి అవాక్కుచవాక్కులు పేలకుండానే ప్రచారం చేస్తుందా అని అన్నారు. టీడీపీ నాయకలు ఇలాంటి చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చందన సురేష్, దామోదర్, పల్లెం రవి, శివశంకర్, పాల ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం సందర్భంగా....

# త్రిశక్తి పీఠంలో పోటెత్తిన భక్తులు

## వరలక్ష్మి, సంతానలక్ష్మి, శారదాదేవి అలంకారాల్లో అమ్మవారు



వరలక్ష్మి, సంతానలక్ష్మి, శారదాదేవిగా త్రిశక్తి పీఠంలోని అమ్మవార్లు

**కృష్ణలంక:** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా త్రిశక్తి పీఠం (కాళీమాత ఆలయం)లోని అమ్మవార్లు శుక్రవారం వేర్వేరు అలంకారాలలో దర్శనమిచ్చారు. కాళీమాతను వరలక్ష్మీ దేవిగా, మహాలక్ష్మి దేవిని సంతానలక్ష్మిగా, సరస్వతీ దేవిని శారదా దేవిగా ఆలయ నిర్వాహకులు అలంకారం చేశారు. ఉదయం 5 గంటల నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నోములు నోచుకొనే మహిళలు పెద్దయెత్తున ఆలయానికి తరలివచ్చి తమ ఇష్టదైవాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు పులిహోర, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి వల్లూరు బసవయ్య చౌదరి, ఆలయ సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పూజ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు శైలజ

## పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలు

**మొగల్రాజపురం:** మతం ఏదైనా ఆయా పండుగలు వారి వారి సంస్కృతికి ప్రతిబింబాలని మొగల్రాజపురం శ్రీ చైతన్య ఏజీఎం మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలంటే ఇరుగుపొరుగుతో స్నేహ సంబంధాలు పెంచేవన్నారు. గణపతి పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో చిన్నారుల పాటలు, నృత్యాలు, పండగలకు సంబంధించిన క్విజ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఆర్‌ఐ రామారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థాయి మరిచి మాట్లాడుతున్నారు..

### టీడీపీ అర్బన్ కార్యనిర్వాహక కార్యదర్శి వేముల దుర్గారావు

**కృష్ణలంక:** నగరానికి పట్టిన శని వామపక్ష పార్టీలని, సీపీఎం నాయకుడు దోనేపూడి కాశీనాథ్ స్థాయి మరిచి మంత్రి లోకేష్ గురించి పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్నారంటూ అర్బన్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వేముల దుర్గారావు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. 'మంత్రి లోకేష్ బహిరంగ చర్చకు రావాలంటూ' కాశీనాథ్ అర్థరహిత వ్యాఖ్యలు చేయడం అనైతికతకు నిదర్శనమన్నారు. మీ చర్చలకు పట్టాభిరామ్ సరిపోతారని, మంత్రి లోకేష్ చర్చలకు సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరీని పిలిస్తే బాగుంటుందని దుర్గారావు గుర్తుచేశారు. నగరంలో జరిగిన అభివృద్ధి మీకేమీ కనిపించడంలేదా అని ఆయన నిలదీశారు.

# ఖాళీ స్థలాలు మెరక చేయించండి

### నగర కమిషనర్ నివాస్





రహదారులను శుభ్రపరిచే యంత్రాన్ని పరిశీలిస్తున్న నగర కమిషనర్ జె.నివాస్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ

**భారతీనగర్ (క్రీస్తురాజుపురం):** ఖాళీ స్థలాలు మెరక చేయించమంటూ నగర కమిషనర్ నివాస్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ జె.నివాస్ 2, 3 వ డివిజన్‌లో వెటర్నరీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, దళితవాడరోడ్డు, లయోలా కాలేజీ రోడ్డులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ కాలనీలో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను కాలనీ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందిగా వుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మెరక చేయించమంటూ ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేయాలని ప్రజారోగ్యం అధికారులకు ఆదేశించారు. అనంతరం వెటర్నరీ కాలనీలో పర్యటించారు. కాలనీలో చెత్త, వ్యర్థాలు తొలగించాలని అధికారులకు తెలిపారు. అనన్య ఎన్వీరో ఇంజనీర్సు వారి ఆధ్వర్యంలో రోడ్లు శుభ్రపరిచేందుకు అందుబాటులోని తీసుకువచ్చిన మినీ స్వైపింగ్ మిషన్ పనితీరుపై మహానాడురోడ్డు సమీపంలో డెమోను పరిశీలించారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (వాలంటీ ఆర్గనైజేషన్)లక్ష రూపాయల విలువైన ఐరన్ ట్రీగార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా దళితవాడ రోడ్డులో కమిషనర్, కార్పొరేటర్, ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటి గార్డ్లు ఏర్పాటు చేశారు. అనంతరం కృష్ణవేణి ఘాట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ డివిజన్‌లోచెత్త సేకరణ సిబ్బంది విధులలో లేకపోవడంతో సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు అందించాలని ప్రజారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.గోపి నాయక్, ఏఈ ప్రభాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, ప్రదీప్‌కుమార్, రవి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.